


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 22 అక్టోబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 1

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం శుద్ధ పాడ్యమి సా.5.52 వరకు, స్వాతి రా.12.41 వరకు, వర్జ్యం తె.4.27 నుంచి 5.20 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.20 వరకు

## ఆపరేషన్ సిందూర్‌కు
# రాముడే స్ఫూర్తి



- రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి
- స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపు
- మావోయిస్టులు కనీస సౌకర్యాలు లేని దుస్థితిని తీసుకువచ్చారు
- దేశంలో మావోల ప్రభావం 3 జిల్లాలకే పరిమితమైంది
- సమూలంగా తుడిచి వేసేందుకు దీక్ష బూనాం
- ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ లేఖ

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం.

6లో

## పోలీసు శాఖ దేశానికే
# ఆదర్శం

- ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేము
- మిగతా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- 'అమరులు వారు' పుస్తకాన్ని ఆవిష్కరణ




2లో

శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు.

## శబరిమల బంగారం కేసు వెనుక భారీ కుట్ర

- పలు అనుమానాలు వ్యక్తం చేసిన హైకోర్టు ధర్మాసనం
- కేసులో తాత్కాలిక నివేదికను సమర్పించిన సిట్

శబరిమల అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువులో వ్యత్యాసం కేసులో ఏదైనా కుట్ర జరిగిందా అనే దర్యాప్తు చేయాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తులే ఉన్నాయని అనుమానం వ్యక్తం చేసింది.




6లో

## 'తేమ' పేరిట కోత
# విధిస్తే సహించం

- పత్తి కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ
- మద్దతు ధర పెంపుపై పార్లమెంటులో రాహుల్‌తో కలిసి పోరాటం
- గోల్ తండాలో సీసీఐ సెంటర్ ప్రారంభోత్సవంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి



2లో

భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తేమ శాతం పేరుతోగానీ, తరుగు పేరిట గానీ రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టి మద్దతు ధరలో కోత విధిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులను, మిల్లు యజమానులను హెచ్చరించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం గోల్ తండా గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయితో కలిసి మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నేచురల్ ఫార్మింగ్‌కు ప్రభుత్వం
# అత్యంత ప్రాధాన్యత

- ఇప్పటికే క్లస్టర్ల గుర్తింపు, శిక్షణ పూర్తి
- సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఆరంభం
- నేడు ఖమ్మం, 24న నల్గొండ జిల్లాలో ప్రారంభం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

మంగళవారం సెక్రటేరియట్‌లో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు జాతీయ ఆహార భద్రతా పథకం కింద నాణ్యమైన పప్పుదినుసుల వంగడాలను, పొద్దుతిరుగుడు, కుసుమ వంగడాలను సబ్సిడీ మీద రైతులకు అందచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర వాటాలతో అమలు అయ్యే పథకాలన్నింటినీ ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ, గరిష్ట స్థాయిలో రైతుల ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలు చర్యలు చేపట్టాయని గౌరవ వ్యవసాయశాఖ మంత్రివర్యులు తెలియజేశారు.



2లో

## ధైర్యంగా ఉండండి
# అండగా నిలుస్తాం



3లో

- రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి
- కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను పరామర్శించిన డీజీపీ
- పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు అందజేత
- పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్, ఐ.జీ, సీ.పీ

## అంతా ఇంతే!




మన కారు జూబ్లీహిల్స్ గట్టెక్కడం కష్టంగా ఉందా సార్!

## ఇకపై బీహారీలను మోసం
# చేయలేరు



6లో

- పారిశ్రామికాభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న కేంద్రమంత్రి
- అమిత్ షాపై విమర్శలు గుప్పించిన తేజస్వీ యాదవ్

బిహార్లో పారిశ్రామిక అభివృద్ధి గురించి ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఘాటుగా స్పందించారు. బిహార్లో పారిశ్రామికాభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.

## విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి




2లో

- మాది ఫ్రెండ్లీ గవర్నమెంట్
- సోషల్ వెల్ఫేర్ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్
- గ్రూప్ 2 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పని చేస్తున్నారని, సీఎం అవలంబిస్తున్న ఫ్రెండ్లీ గవర్నమెంట్ పరిపాలనకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ అన్నారు.

## హుస్నాబాద్‌కు నర్సింగ్ కాలేజీ?

- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- నూతనంగా నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి
- టూరిజం కోసం మహాసముద్రం గండి పనులు కొనసాగుతున్నాయి
- మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

## రెడ్ జోన్‌లో ఢిల్లీ



6లో

### దీపావళి దెబ్బతో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం వణికిస్తోంది. ప్రస్తుతం అక్కడ కాలుష్యం రెడ్ జోన్‌ను తాకింది. దీపావళి తర్వాత వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం 7 గంటలకు గాలి నాణ్యత సూచీ-347 పాయింట్లకు చేరింది. ప్రస్తుతం వెరీ పూర్ కేటగిరిలో గాలి నాణ్యత ఉంది.



"సరైన ప్రశ్నలు అడగండి, ప్రకృతి దాని రహస్యాలకు తలుపులు తెరుస్తుంది."
-సి. వి. రామన్



"భారతదేశంలో సైన్స్ అభివృద్ధి చెందాలంటే, మనం ఊహ మరియు దూరదృష్టితో ప్రణాళిక వేసుకోవాలి."
-హెూమి జె. భాభా



"కల అనేది మీరు నిద్రపోతున్నప్పుడు చూసేది కాదు, అది మిమ్మల్ని నిద్రపోనివ్వనిది."
-ఎ. పి. జె. అబ్దుల్ కలాం

# పోలీసుశాఖ దేశానికే ఆదర్శం

- ఏమిచ్చినా మీరుణం తీర్చుకోలేము
- మిగతా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- 'అమరులు వారు' పుస్తకాన్ని ఆవిష్కరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. "ఏటా ఈరోజు పోలీసు అమరవీరులను స్మరించుకుంటున్నాం. పోలీసు అంటే సమాజానికి నమ్మకం, భరోసా. మనకోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు ఎందరో ఉన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నా" అని సీఎం తెలిపారు.

ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేము : తెలంగాణ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారధ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణమని అన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే అని చెప్పారు. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందని అన్నారు. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, వి ఐ పి రక్షణ ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారని వెల్లడించారు. ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తుచేశారు. అందుకే మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను



చేపట్టిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నామన్నారు.

పోలీసులకు అండగా నిలవాలి : మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్




ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించాం. ఇందులో 50 శాతం సీట్లు పోలీస్ సిబ్బంది పిల్లలకు, మిగతా 50 శాతంసాధారణ పౌరుల పిల్లలకు కేటాయించాం. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం. పోలీస్ శాఖ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుంది. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పోలీసులు అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను ఫణంగా పెట్టాల్సి వచ్చినా పోలీసులు వెనకడుగు వేయట్లేదని కొనియాడారు. తాము కూడా పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చామని చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగాలకు సైతం సిద్ధపడుతున్న అమరుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. విద్య, ఆర్థిక పరమైన విషయాల్లో ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. "పలు విభాగాల్లో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. రాష్ట్రంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటున్నారు. ఇటీవలే డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ప్రత్యేకంగా ఈగల్ టీమ్ పేరుతో బృందం ఏర్పాటు చేశాం. రోజూ సైబర్, డిజిటల్, మార్ఫింగ్, డ్రగ్స్ పేరుతో కొత్త తరమా నేరాలు పుట్టుకొస్తున్నాయి. టెక్నాలజీ రూపంలో వచ్చే నేరాలను టెక్నాలజీతోనే మన పోలీసులు సమాధానం చెబుతున్నారు. సైబర్ నేరాలకు కూడా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల నియంత్రణలో దేశంలో తెలంగాణ టాప్ పొజీషన్‌లో ఉందని సీఎం చెప్పుకొచ్చారు. ఇటీవల అనేకమంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మిగతా మావోయిస్టులను కూడా సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలని ఈ సదర్భంగా మావోయిస్టులను విజ్ఞప్తి చేశారు. పోలీసుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రాజకీయ ఒత్తిడి లేకుండా పనిచేయాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు.

## పోలీసు సంక్షేమ నిధికి రూ. 8 లక్షల విరాళం

### ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీ విజేతగా పోలీస్ క్రికెట్ టీమ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీ ని పోలీస్ క్రికెట్ టీం గెలుపొందింది. ధామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 9 , 10 తేదీల్లో ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్ లో టాలి వుడ్ టీం పై పోలీస్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. విన్నర్ టీమ్ కు లభించిన ఐదు లక్షలు, రన్నర్ టీమ్ కు లభించిన 3 లక్షల రూపాయల నగదు బహుమతిని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పోలీసు సంక్షేమ నిధికి అందచేస్తూ ఈ చెక్కును రాష్ట్ర ప్రభుత్వ హెూమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శ సీవీ ఆనంద్ కు నేడు సచివాలయంలో నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ క్రికెట్ టీమ్ సభ్యులతో పాటు, బీసీసీఐ, ప్రణవ గ్రూప్ ప్రతినిధులు పాల్గొనున్నారు.

## హుస్నాబాద్‌కు నర్సింగ్ కాలేజీ తేవడానికి చర్యలు తీసుకుంటా

- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- నూతనంగా నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాన్ని పరిశీలించిన మంత్రి
- టూరిజం కోసం మహాసముద్రం గండి పనులు కొనసాగుతున్నాయి
- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న 250 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన మంత్రి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ.. "సుమారు ?82 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునాతన సదుపాయాలతో కూడిన 250 పడకల హాస్పటల్ నిర్మాణం జరుగుతోంది. హుస్నాబాద్‌ను ఆరోగ్యరంగంలో నెంబర్ వన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఎనిమిది మంది వైద్యులు పనిచేస్తున్నారని, కొత్త భవనం పూర్తి కాగానే 38 మంది డాక్టర్లు విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. హుస్నాబాద్‌లో నర్సింగ్ కాలేజీ స్థాపనకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, "మహాసముద్రం గండి పనులు టూరిజం అభివృద్ధి కోసం వేగంగా కొనసాగుతున్నాయి. గౌరవెల్లి కాలువల పనులకు భూసేకరణ జరుగుతోంది. రైతులు అందరూ సహకరించాలని కోరుతున్నాను" అని తెలిపారు. ఇక మహిళా సంఘాల అభ్యున్నతికి పొన్నం సత్తయ్య ట్రస్టు ద్వారా 13 రకాల వస్తువులతో కూడిన స్టీల్ పాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. "ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, ప్రాజెక్టులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్.. అన్ని రంగాల్లో హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు.

# 'తేమ' పేరిట కోత విధిస్తే సహించం

- పత్తి కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ
- మద్దతు ధర పెంపుపై పార్లమెంటులో రాహుల్‌తో కలిసి పోరాటం
- గోల్ తండాలో సీసీఐ సెంటర్ ప్రారంభోత్సవంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తేమ శాతం పేరుతోగానీ, తరుగు పేరిట గానీ రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టి మద్దతు ధరలో కోత విధిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులను, మిల్లు యజమానులను హెచ్చరించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం గోల్ తండా గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో పాలేరు నియోజకవర్గంలో ప్రారంభమైన మొట్టమొదటి సీసీఐ కేంద్రం ఇదేనని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

మద్దతు ధర పెంపుపై పార్లమెంటులో పోరాటం

ప్రస్తుత సీజన్‌లో అతి భారీ వర్షాల కారణంగా దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టపోయారని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రకటించిన ప్రస్తుత మద్దతు ధర రైతులకు ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదని ఉద్ఘాటించారు. అందుకే, పత్తి ధరను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ విషయంపై రాబోయే పార్లమెంటు సెషన్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ, పత్తికి మద్దతు ధర పెంపుపై తప్పకుండా చర్చను లేవదీసి, రైతులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

అన్యాయం జరిగితే కఠిన చర్యలే

రైతులు తమ పత్తిని ఎలాంటి ఆందోళన లేకుండా అమ్ముకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు. ప్రతి సీసీఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను, ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. రైతులకు అన్యాయం చేయాలని



చూసే వారిపై ఈ కమిటీ తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని, రైతుల పొలాల వద్దకే వెళ్లి తేమ శాతాన్ని పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటి వద్దే ఆన్ లైన్‌లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఆ మూడు కుటుంబ

# పార్టీలకు బుద్ధి చెప్పాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి , కాంగ్రెస్ , మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు.

"జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయి అని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది. మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు.



# విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

- మాది ఫ్రెండ్లీ గవర్నమెంట్
- సోషల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- గ్రూప్ 2 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పని చేస్తున్నారని, సీఎం అవలంబిస్తున్న ఫ్రెండ్లీ గవర్నమెంట్ పరిపాలనకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ అన్నారు. గ్రూప్ 2 పోటీ పరీక్షల్లో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులుగా నియమితులైన అభ్యర్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని ఎస్సీ డెవలప్మెంట్ అభివృద్ధి శాఖ మంత్రి కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టాక వేలాది మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడని తదనుగుణంగా అధికారులు పనిచేయాలని గ్రామీణ ప్రాంతాలలో చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమ కోసం క్రమశిక్షణతో పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో వ్యయప్రయాసాల కోర్చి శ్రమిస్తే మీరు ఈ స్థాయికి వచ్చారని, మంచి పాలన అందించి ప్రభుత్వానికి, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి చదువుని ఇచ్చి మంచి భవిష్యత్తును ఇవ్వాలని మంత్రి కోరారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంత్రి లక్ష్మణ్ కుమార్ చొరవ తో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం (బిఏఎస్) పథకానికి సంబంధించిన 25 శాతం నిధులను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఇప్పించారని అభినందించారు. హాస్టల్ విద్యార్థులకు 40% చార్జీలను 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని, సహకరించిన మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూఓ అధికారులకు అభినందనలు తెలిపారు. ఎస్సీడిడి సెక్రెటరీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ ఏఎస్డబ్ల్యూ ఓ అధికారులుగా నియమితులైన వారందరూ వృత్తి రీత్యా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని, హాస్టల్ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని, ఇంతటితో ఆగకుండా గ్రూపు 1 అధికారులుగా రాణించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎస్సిడిడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్ తదితరులు హాజరయ్యారు. ఎస్ సి డి డి కమిషనర్ కార్యాలయ అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ కార్యక్రమానికి స్వాగతం పలుకగా, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి వందన సమర్పణ చేశారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ లుగా నియమితులైన వారికి ఈ సందర్భంగా మంత్రి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా నియమితులైన గ్రూప్ 2 అధికారులు మంత్రికి గారికి శాలువా కప్పి ధన్యవాదాలు తెలిపి మంత్రి ఆశీస్సులను తీసుకున్నారు.

# నేచురల్ ఫార్మింగ్‌కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

- ఇప్పటికే క్లస్టర్ల గుర్తింపు , శిక్షణ పూర్తి
- సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఆరంభం
- నేడు ఖమ్మం, 24న నల్గొండ జిల్లాలో ప్రారంభం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ః మంగళవారం సెక్రటేరియట్ లో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు జాతీయ ఆహార భద్రతా పథకం కింద నాణ్యమైన పప్పుదినుసుల వంగడాలను, పొద్దుతిరుగుడు, కుసుమ వంగడాలను సబ్సిడీ మీద రైతులకు అందచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర రాష్ట్ర వాటాలతో అమలు అయ్యే పథకాలన్నింటినీ ఒక్కొక్కటిగా పునరుద్ధరిస్తూ, గరిష్ట స్థాయిలో రైతుల ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ మరియు ఉద్యాన శాఖలు చర్యలు చేపట్టాయని గౌరవ వ్యవసాయశాఖ మంత్రివర్యులు తెలియజేశారు.

గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో రాష్ట్ర రైతాంగం గత పదేళ్లలో దాదాపు 3000 కోట్ల మేర నష్టపోయిందని, కేంద్ర ప్రభుత్వాలు కూడా రాష్ట్రానికి కేటాయించిన అట్టి నిధులను తిరిగి అవే రాష్ట్రాలకు తరువాత కేటాయిస్తే కనీసం రాష్ట్రాల ప్రాథమిక హక్కులను, అట్టి రాష్ట్రాల రైతలు ప్రయోజనాలను కాపాడే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించినట్లు ఉండేదని, కానీ అలా చేయకపోవడంతో అప్పటి ప్రభుత్వ రాజకీయ దురుద్దేశాలకు రైతులు నష్టపోయాయరని గుర్తుచేశారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాత్రం కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో వాడుకోవాలని, దానికి తగ్గ రాష్ట్రవాటా నిధులు విడుదల చేసి మన రాష్ట్ర రైతులకు ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి తుమ్మల తెలిపారు. రైతుల ప్రయోజనాలే ప్రజా ప్రభుత్వానికి పరమావధి అని తెలిపారు. దానికి తగ్గట్లు ఆర్థిక వెసులుబాటు రాగానే ఒక్కొక్క పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో వరితో పాటు పప్పుదినుసులు, నూనె గింజల సాగును కూడా పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ పథకంలో భాగంగా ఈ యాసంగిలో 2.68 కోట్ల సబ్సిడీతో 49,397 ఎకరాలకు సరిపడా 5825 క్వింటాళ్ల శనగ విత్తనాలు 14 జిల్లాలలో పంపిణీకి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. గతవారం పంపిణీ చేసిన వేరుశనగతో పాటు, పొద్దుతిరుగుడు (83.78 క్వింటాళ్ల %అశ్రీష్ఘుఅ'వఛ్ట్ర-ంబఅష్ట్ర%-1) హైబ్రిడ్ విత్తనాలను 74 క్వింటాల్ల కుసుమ విత్తనాలకు 45.41 లక్షల మొత్తాన్ని వినియోగించి సరఫరా చేయుటకు నిశ్చయించడమైనదని మంత్రి తెలిపారు.

2025-26 లో 48.54 కోట్లతో జాతీయ ఆహార భద్రత పథకాన్ని అమలు చేస్తున్నామని, విత్తనాలతో పాటు ప్రదర్శన క్షేత్రాలు, విత్తనోత్పత్తి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు గౌరవ మంత్రి తెలియజేశారు. రైతువేదికల వద్ద రైతులని సమీకరించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలు, మరియు రైతులకు లబ్ది కలిగించే పూర్తి సమాచారాన్ని పక్కాగా అందించాల్సిన బాధ్యత డీఏఓ లు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన శాస్త్రవేతలను, వ్యవసాయ నిపుణలను ఆహ్వానించి రైతులకు వ్యవసాయ ఉత్తపతులకు మరియు మార్కెటింగ్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు సమాచారం రైతులకు అందివ్వాలి అన్నారు. తదుపరి రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక లలో రైతులను పూర్తి స్థాయి లో హాజరయ్యే విదంగా తగిన చర్యలు తీసుకోవాలని అడికారులను ఆదేశించారు .

పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంః

నిన్న మంగళవారం నుంచి పత్తి కొనుగోలు ప్రారంభం అయినట్టు మంత్రి తుమ్మల తెలియజేశారు. మొత్తం 317 జిన్నింగ్ మిల్లులను సీసీఐ వారు నోటిఫై చేశారని అన్నారు. సీసీఐ వారు తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 21,07,272 మంది రైతులు రిజిస్టర్ చేసుకున్నారని, దీంతో వారు అనుకూలమైన సమయం చూసుకొని వారి పంటను అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా మంత్రిగారి విజప్తి మేరకు రైతులు తమ ఫోన్ నెంబర్ ను అప్ డేట్ చేసుకునే వెసులుబాటును తెలంగాణ రాష్ట్రం లో సీసీఐ కల్పించింది. దీంతో రైతుల మొబైల్ నెంబర్ అప్ డేట్ చేసేందుకు వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ యాప్ లాగిన్ లో ప్రత్యేక ఆప్షన్ ను అందుబాటులోకి తెచ్చిందని, తమ పరిధిలోని ఏ.ఈ.ఓ సంప్రదించి మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవచ్చని, దీని ద్వారా మరసటి రోజు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు



అని మంత్రిగారు తెలిపారు.

రైతుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-5779 ను ఏర్పాటు చేసినట్టు, దీని ద్వారా తమ సందేహాలు లేదా ఫిర్యాదులను నివృత్తి చేసుకోవచ్చని మంత్రిగారు తెలిపారు. 24 గంటలలో వారి ఫిర్యాదులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ హెల్ప్ లైన్ నెంబర్లు ఉ: 07.00 గంటల నుండి రాత్రి 09.00 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు.

ప్రతి ఉమ్మడి జిల్లాకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఏఈఓ, సెక్రటరీ, సీసీఐ ప్రతినిధి, పోలీస్ అధికారి, రైతు ప్రతినిధితో కూడిన ఒక ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్టు, ఈ బృందాలు జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా పర్యవేక్షిస్తాయని మంత్రి గారు అన్నారు.

మొక్కజొన్న కొనుగోలు ప్రారంభంః

మద్ధతు ధర ప్రకటించి మొక్కజొన్న పంటను కేంద్రం కొనకుండా వదిలేసిందని మంత్రిగారు కేంద్ర ప్రభుత్వన్ని విమర్శించారు. కాని రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న పంటను ఇప్పటికే కొనుగోలు చేస్తుందని మంత్రిగారు పేర్కొన్నారు. రాష్ట్రంలో 6,24,000 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగయినట్టు, ఎకరానికి 18.50 క్వింటాళ్ల చొప్పున మొత్తం 11,55,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నట్టు అంచనా వేయడం జరిగిందన్నారు.ఈ మొక్కజొన్న కొనుగోళ్ల కోసం 204 సెంటర్లు ప్రతిపాదించగా, ఇందులో 100 సెంటర్లు ప్రారంభమయినట్టు, ఇందులో 30 సెంటర్ల ద్వారా 220 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేసినట్టు మంత్రి వివరించారు. మిగతా సెంటర్లను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రిగారు అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

# 150కిపైగా నామినేషన్లు




హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల గడువు ముగిసింది. మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్రులు, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. 3 గంటల తర్వాత నుంచి గేటు లోపల ఉన్నవారికే నామినేషన్ వేసేందుకు అనుతిస్తున్నారు. దాఖలైన నామినేషన్లను రేపటి నుంచి ఆర్వో సాయిరాం పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువు ఉంది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించనున్నారు.



"ఏదైనా కళను అభ్యసించడం, ఎంత బాగా లేదా చెడుగా ఉన్నా, మీ ఆత్మను అభివృద్ధి చేయడానికి ఒక మార్గం. అలాగే చేయండి."
- కర్ట్ వొన్నెగట్



"సృష్టించాలనే కోరిక మానవ ఆత్మ యొక్క లోతైన కోరికలలో ఒకటి."
- డైటర్ ఎఫ్. ఉచ్ట్‌డార్ఫ్



"సృజనాత్మకతకు చెత్త శత్రువు స్వీయ సందేహం."
- సిల్వియా ప్లాత్



# పండుగ రద్దీని సమర్థవంతంగా నియంత్రించిన ద.మ. రైల్వే

● పండుగల సందర్భంగా 1,010 ప్రత్యేక రైళ్లు ● జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దక్షిణ మధ్య రైల్వే పండుగల సందర్భంగా అదనపు రద్దీని నియంత్రించడానికి ప్రయాణికుల రైలు ప్రయాణం సజావుగా మరియు ఇబ్బంది లేకుండా సాగడానికి తగు చర్యలు తీసుకుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. జోన్ నడిపే ప్రత్యేక రైళ్లు అదనపు పండుగ రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి చేసిన ఏర్పాట్లపై వివరించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ దసరా, దీపావళి మరియు ఛత్ పూజ పండుగల సందర్భంగా ప్రయాణీకులకు సౌకర్యంగా ఉండేలా భారతీయ రైల్వేలు 12,000కు పైగా ప్రత్యేక రైళ్లను నడపాలని యోచిస్తోంది, వీటిలో 973 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్య రైల్వేకు చెందినవని తెలిపారు. జనరల్ మేనేజర్ గడచిన ఒక నెల కాలంలో అంటే 2025 సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 20 వరకు జోన్ వివిధ గమ్యస్థానాల మధ్య 1,010 రెగ్యులర్ %c% ఫెస్టివల్ స్పెషల్ రైళ్లను నడిపించిన మీడియాకు హైలైట్ చేశారు. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో 684 ప్రత్యేక రైళ్లు నడపగా, దానికంటే ఇది 47శాతం ఎక్కువ అని ఆయన పేర్కొన్నారు. ఈ కాలంలో 4.80 కోట్ల మంది ప్రయాణికులు దక్షిణ మధ్య రైల్వే వ్యాప్తంగా రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్, పాసింజర్ మరియు స్పెషల్ రైళ్లలో (వచ్చే రైళ్లు%c%వెళ్లే రైళ్లు) ప్రయాణించారని ఆయన పేర్కొన్నారు. వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణీకులకు ప్రయాణ వసతిని కల్పించడానికి వివిధ రెగ్యులర్ రైళ్లకు 237 అదనపు కోచ్‌లను జోడించినట్లు ఆయన మీడియాకు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ముఖ్యమైన టెర్మినల్స్‌పై భారాన్ని తగ్గించడానికి లింగంపల్లి , హైటెక్ సిటీ, చర్లపల్లి, మల్కాజ్‌గిరి వంటి కొన్ని స్టేషన్లలో రైళ్లకు అదనపు స్టాపేజ్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

జోన్ వ్యాప్తంగా ప్రధాన స్టేషన్లలో చేపట్టిన సమగ్ర రద్దీ నియంత్రణ మరియు సౌకర్యాల చర్యల గురించి జనరల్ మేనేజర్ వివరించారు. సికింద్రాబాద్, చర్లపల్లి, హైదరాబాద్, లింగంపల్లి, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, రాయచూర్, గుంతకల్లు , గుంటూరు, నల్గొండ, కాచిగూడ, నిజామాబాద్, నాందేడ్, ఔరంగాబాద్, అకోలా, పూర్ణ వంటి అన్ని డివిజన్లలోని ప్రధాన స్టేషన్లలో ప్లాట్‌ఫామ్‌పైకి రద్దీ నియంత్రిత చర్యలో భాగంగా 26 హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ హోల్డింగ్ ప్రాంతాలలో తగినంత సీటింగ్, లైటింగ్, తాగునీరు మరియు టాయిలెట్ సౌకర్యాలు ఏర్పాటు చేయబడ్డాయని ఆయన చెప్పారు. శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, స్టేషన్, జోనల్ మరియు రైల్వే బోర్డ్ స్థాయిలో పర్యవేక్షణతో అన్ని ప్రధాన స్టేషన్లలో సి.సి.టి.వి నిఘా జరుగుతోందని తెలిపారు. సికింద్రాబాద్, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి మరియు గుంటూరు వంటి ఎనిమిది స్టేషన్లలో అదనపు బుకింగ్ కౌంటర్లను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. డివిజనల్ అధికారుల దగ్గరి పర్యవేక్షణలో ఆర్.పి.ఎఫ్ సిబ్బంది, టికెట్ చెకింగ్ సిబ్బంది, ప్రభుత్వ రైల్వే పోలీసులు, నిర్వహణ సిబ్బంది మొదలైన వివిధ విభాగాలకు సంబంధించిన అదనపు సిబ్బందిని కూడా నియమించారు. రద్దీ రోజులలో స్టేషన్లలో 24 గంటల పర్యవేక్షణ కోసం ఆపరేటింగ్, కమర్షియల్, ఆర్.పి.ఎఫ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ మరియు ఎస్%c%టి వంటి విభాగాల నుండి అధికారులు మరియు సూపర్‌వైజర్లతో కూడిన సంయుక్త బృందాలను ఏర్పాటు చేసినట్లు జనరల్ మేనేజర్ హైలైట్ చేశారు . అంతేకాకుండా, అన్ని డివిజన్లు మరియు జోనల్ ప్రధాన కార్యాలయాలలో వార్ రూమ్‌లు/రైల్ మదద్ సౌకర్యాన్ని బలోపేతం చేశారు. అదనపు అవసరాలను తీర్చడానికి స్టేషన్లలోని క్యాటరింగ్ స్టాళ్లను అప్రమత్తం చేశారు. ఐ.ఆర్.సి.టి.సి సమన్వయంతో ఆన్-బోర్డ్ క్యాటరింగ్ సేవలను ఏర్పాటు చేయడమైనది. అధిక ఛార్జీలు, అనధికార విక్రేతలు మొదలైన కేసులను నివారించడానికి తనిఖీలు నిర్వహించడమైనది ఆయన తెలిపారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తరువాత, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు, రద్దీ నియంత్రణ చర్యలు, ప్రయాణీకుల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు మొదలైన వాటిని ఆయన సమీక్షించారు. జనరల్ మేనేజర్ ప్రయాణికుల సౌకర్యాలు, వెయిటింగ్ హాళ్లలో శుభ్రత, మరుగుదొడ్లు, నీటి ఏర్పాట్లు మొదలైన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్ మరియు ఇతర అధికారులు ఉన్నారు.

ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా

# మెగా జాబ్ మేళా

● మెగా జాబ్ మేళాలో పాల్గొన నున్న 200కు పైచిలుకు కంపెనీలు ● నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి ● ప్రభుత్వం అద్వర్యంలోనే మేఘా జాబ్ మేళా ● నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలి ● మెగా జాబ్ మేళాలో అధిక సంఖ్యలో నిరుద్యోగులు తరలి వచ్చేలా పార్టీ యంత్రాంగం దృష్టి సారించాలి ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా ఈ నెల 25 న హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగ నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని ప్రభుత్వ పరంగా ఇప్పటికే 70 నుండి 75 వేల ఉద్యోగ నియామకాలు పూర్తి చేయడంతో పాటు తాజాగా గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగ నియామకాల పత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేశామన్నారు. అంతే గాకుండా లైసెన్స్ డ్ సర్వేవర్ లను నియమించ బోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 25 న హుజుర్నగర్ లో నిర్వహించ తలబెట్టిన మేఘా జాబ్ మేళా జరపతలబెట్టిన విజ్ఞాన్ పాఠశాల, స్వర్ణవేదిక ఫంక్షన్ హాల్ లలో ఏర్పాట్లను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, జిల్లా ఎస్ పి నరసింహ తదితరులు మంత్రి వెంట పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నానాటికి పెరుగుతున్న నిరుద్యోగ సమస్య దేశానికి ఒక సవాల్ గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎదురైన అతిపెద్ద సమస్య నిరుద్యోగ సమస్య మాత్రమే నని దీని పరిష్కారనికై తాను ప్రత్యేకంగా చొరవ తీసుకుని పరిశ్రమల శాఖాకు అనుబంధంగా ఏర్పాటైన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణా తో పాటు సింగరేణి కాలరీస్ యజమాన్యంతో సంప్రదించి భారీ స్థాయిలో మేఘా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఈ మేఘా జాబ్ మేళాలో పాల్గొనేందుకు 205 పై చిలుకు కంపెనీలు రిజిస్ట్రేషన్ చేసుకోగా 9,500 పై చిలుకు నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొనేందుకు తమ తమ పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. అటు కంపెనీల సంఖ్య ఇటు జాబ్ మేళాకు హాజరయ్యే వారి సంఖ్య ఇంకా పెరగవచ్చని ఆయన తెలిపారు. విశాఖ అస్బెస్టాస్ వంటి పేరెన్నికగన్న పరిశ్రమలతో తానే స్వయంగా మాట్లాడి అహ్వానించడంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని పరిశ్రమలు జాబ్ మేళాకు హాజరయి వారి వారి కంపెనీలలో ఖాళీలను పట్టి నియమకాలు జరిపేందుకు అంగీకరించాయన్నారు. పట్టణ ప్రాంతాల వారితో పోల్చి చూసినట్లయితే గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగానే లభిస్తున్నాయన్నది గమనించిన మీదటనే ఈ మేఘా జాబ్ మేళా ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. 200 కు పై చిలుకు పరిశ్రమలు ఈ జాబ్ మేళాలో పాల్గొన బోతున్నందున గ్రామీణ ప్రాంతాలలో అవకాశాలు లేక ఉపాధి కోసం నిరీక్షిస్తున్న యువతీ,యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం ఒక యజ్ఞంలా పని చేయాలని ఆయన కాంగ్రెస్ క్యాడర్ కు,లీడర్ కు పిలుపునిచ్చారు. అదే సమయంలో నిరుద్యోగులకు ఊపాధి అవకాశాలు కల్పించేందుకు గాను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేఘా జాబ్ మేళాలో పాల్గొనేందుకు గ్రామీణ యువత పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ తమ అర్హతలకు తగిన ఉద్యోగ అవకాశాలకై పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

# బీహార్ ఎన్నికలు కీలకం

● బీజేపీ, ఆరెస్సెస్ శక్తులతో ప్రమాదం ● ట్రంప్‌కు మోడీ దాసోహం ● సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మతోన్మాద బీజేపీ, ఆరెస్సెస్ విధానాలతో దేశానికి పెనుప్రమాదం పొంచి ఉందని, దేశ ప్రయోజనాల్ని విస్మరించి..అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కనుసన్నల్లో ప్రధాని మోదీ నడుస్తున్నారని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ధ్వజమెత్తారు. బీహార్ ఎన్నికల ఫలితాలు కీలకం కానున్నాయని, అవి దేశంపై తీవ్ర ప్రభావం చూపున్నాయని..ఆ దిశగా అక్కడి బీజేపీ కూటమి ఓటమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. బీజేపీ, దాని కూటమి శక్తుల ఓటమికిగాను ఇండియా ఐక్య సంఘటన కృషి చేస్తోందన్నారు. విజయవాడ దాసరిభవన్‌లో మంగళవారం సిపిఐ ఏపీ రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్యను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈశ్వరయ్యకు జాతీయ, రాష్ట్ర సమితి సభ్యులు, నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ జాతీయ కార్యదర్శులు రామకృష్ణ పాండా, కె.రామకృష్ణ, నూతన కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావుతో కలిసి రాజా విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్యకు రాజా శుభాకాంక్షలు తెలిపారు. కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య యువజన, విద్యార్థి విభాగాల్లోను, పార్టీలోను ప్రజా ఉద్యమాల ద్వారా చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. అలాగే ఇటీవల చండీగర్‌లో జరిగిన జాతీయ మహాసభలో జాతీయ కార్యదర్శిగా రాష్ట్రం నుంచి ఎన్నికైన రామకృష్ణకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. డి రాజా మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వలేదనీ, అది బీజేపీకి ఒక రాజకీయ పరాజయమని పునరుద్ఘాటించారు. చంద్రబాబు, నితీశ్‌కుమార్ మద్దతుతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ కలిసి దేశాన్ని ఫాసిస్టు దేశంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి ప్రతికూల పార్టీ అయిన బీజేపీకి చంద్రబాబు ఎంతకాలం మద్దతు ఇవ్వబోతున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు ఎందుకు..మోదీ, అమిత్‌షాకు తలవంచుతున్నారని నిలదీశారు. వాస్తవంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన ఒక్క హామీన్నైనా కేంద్రం అమలు చేసిందా? అని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, సరైన ఆర్థిక మద్దతు ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం..అన్ని సెక్యులర్, డెమోక్రటిక్ పార్టీలతో కలిసి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా బలమైన ఐక్య పోరాటానికి సీపీఐ సన్నద్ధమవుతోందన్నారు. దీనికి దేశ వ్యాప్తంగా ఉన్న వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర, లౌకిక పార్టీలు కలిసి రావాలని, ఇది దేశానికి చారిత్రాత్మక అవసరమని నొక్కిచెప్పారు. దేశం ఒక సెక్యులర్..డెమోక్రటిక్‌గా కొనసాగాలంటే సంక్షేమ దేశంగా విలసిల్లాలంటే అన్ని ప్రజాస్వామ్య, లౌకిక వాద పార్టీలు బలమైన పోరాటం చేయాలిసిన అవసరముందన్నారు.

రాజకీయ అంశాలపై, పార్టీ రాష్ట్రస్థాయి ప్రచారాలు, దేశవ్యాప్తంగా ప్రచారాలు నిర్వహించనుందన్నారు. ఈనెల 25న ఢిల్లీలో జరగనున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సమావేశంలో జాతీయ స్థాయిలో ఉద్యమ కార్యాచరణపైన చర్చిస్తామని తెలిపారు. ఇప్పటివరకు దళితులపై దాడులు, అన్యాయాలు పెరిగిపోతున్నాయని వివరించారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, వంటి రాష్ట్రాల్లో దళితులు, ఆదివాసీలు, మహిళలపై అన్యాయం పెరుగుతోందన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల క్యాంపస్‌లలోను అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ కీలకమైన సమయంలో భారత్‌ను, జాతిని ఒక ప్రజాస్వామ్య, లౌకిక దేశంగా కాపాడేందుకు అన్ని పార్టీలు, ప్రజాతంత్ర శక్తులు ముందుకు రావాలిసిన అవసరముందని పిలుపునిచ్చారు. దేశంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ..బీజేపీ, సామ్రాజ్యవాద శక్తి వ్యతిరేకంగా అన్ని స్థాయిల్లో బహుళ ఉద్యమం, ప్రచారం నిర్మాణంలో తమ పార్టీ ముందంజలో ఉందన్నారు.

# రెండెకరాల్లోపు విస్తీర్ణానికి రూ.1000

● రాష్ట్రంలో భూముల సర్వేకు ఫీజుల ఖరారు ● లైసెన్స్‌డ్ సర్వేయర్ల ఫీజులు నిర్ధారణ ● మూడు వాయిదాల్లో చెల్లింపులు ● ఆదాయంలో 5 శాతం ప్రభుత్వానికి ● సర్వే ఫీజుల వివరాలు వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్ను జత చేయడం తప్పనిసరి చేస్తున్న ప్రభుత్వం, భూముల సర్వేకు ఫీజులను నిర్ణయించింది. లైసెన్స్ సర్వేయర్లకు భూ యజమానులు చెల్లించే ఫీజులో ప్రభుత్వం 5 శాతం మినహాయించుకుని 95 శాతాన్ని చెల్లించనుంది. రెండెకరాల్లోపు విస్తీర్ణానికి సర్వే, పటం అందజేయడానికి రూ.వెయ్యి ఫీజు వసూలు చేయనున్నారు. త్వరలో నోటిఫికేషన్ తేదీ ప్రకటన : ప్రస్తుతం మండల సర్వేయర్ ద్వారా ఒక రైతుకు చెందిన నాలుగు సర్వే నంబర్లలోపు భూ విస్తీర్ణాన్ని సర్వే చేయడానికి ఆన్లైన్ ద్వారా రూ.275 ఫీజును ప్రభుత్వం వసూలు చేస్తోంది. అయితే సబ్ డివిజన్ సర్వే మాత్రం క్షేత్రస్థాయిలో చేయడం లేదు. విశ్వసనీయ సమాచారం కోసం మండలాల్లో భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరుగురు లైసెన్స్ సర్వేయర్లను ప్రభుత్వం కేటాయించనుంది. వీరికి ఆదివారం లైసెన్స్ పత్రాలు అందజేసిన ప్రభుత్వం, త్వరలో నోటిఫికేషన్ తేదీని ప్రకటించనుంది. అప్పటి నుంచి భూభారతి చట్టం ప్రకారం సాగు భూముల రిజిస్ట్రేషన్లు-మ్యుటేషన్ల సందర్భంగా సర్వే పటం జోడించడం అమల్లోకి రానుంది. భూ సర్వేకు సంబంధించి ప్రత్యేకంగా ఒక యాప్/ వెబ్సైట్ను రూపొందిస్తుండగా, అందులో భూ యజమాని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత చలానా చెల్లించి దరఖాస్తు చేయగానే, లైసెన్స్ సర్వేయర్కు వివరాలు చేరుతాయి. సర్వేకు వసూలు చేసే మొత్తాన్ని లైసెన్స్ సర్వేయర్ల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం మూడు దఫాలుగా పంపిస్తుంది. ఆ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెబ్సైట్లో వివరాలు నమోదు చేసిన వెంటనే ఖాతాలో 30 శాతం ఫీజు జమవుతుంది. రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే మరో 30 శాతం ఫీజు అకౌంట్లో జమవుతుంది. అధికారుల పరిశీలన పూర్తి కాగానే మరో 35 శాతం జమ చేయనున్నారు. ఫీజులు ఇలా ఉన్నాయి : ఫీజుల విషయానికొస్తే 2 ఎకరాల వరకు రూ.1000, 2-5 ఎకరాల వరకు రూ.2 వేలు, 5-10 ఎకరాల వరకు రూ.5 వేలు, విస్తీర్ణం 10 ఎకరాలు మించితే రూ.5 వేలకు అదనంగా ప్రతి ఎకరాకు రూ.500 చొప్పున ఫీజు వసూలు చేయనున్నారు. రంగంలోకి లైసెన్స్ సర్వేయర్లు : రాష్ట్రంలో భూముల సర్వేలో సమస్యలకు అడ్డుకట్ట పడనుంది. ఆ శాఖకు కొత్త శక్తినిస్తూ ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్లను రంగంలోకి తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత కింద 3465 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించింది. ఈ మేరకు ఇటీవల హైదరాబాద్లోని శిల్పకళా వేదికలో ఆయా సర్వేయర్లకు సీఎం రేవంత్రెడ్డి లైసెన్సు అందజేశారు. ప్రతి మండలానికి నలుగురు నుంచి ఆరుగురు వరకు లైసెన్స్ సర్వేయర్లను నియమించాలనేది ప్రభుత్వ లక్ష్యం. రెండో విడతలో మరో మూడు వేల మంది శిక్షణ పూర్తి చేసుకోనున్నారు. ప్రస్తుతం భూమి కొలతలు, భూ దస్త్రాల నిర్వహణశాఖలో 612 మండలాలకు సుమారు 330 మంది సర్వేయర్లే ఉన్నారు. కొన్ని చోట్ల ఒక్కొక్కరికీ మూడు మండలాల అదనపు బాధ్యతలు అప్పగించారు. భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్కు భూ సర్వే పటం జోడించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. పటాల రూపకల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సర్వేయర్ల అవసముంది. దీనిని దృష్టిలో ఉంచుకుని లైసెన్స్ సర్వేయర్ల వ్యవస్థను ప్రభుత్వం తీసుకొస్తుంది.

# మరో మూడు రోజులు గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం




హైదరాబాద్ : తెలంగాణలో రానున్న మూడు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఎల్లుండి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఉపరితల చక్రవాక అవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు వెల్లడించింది. రానున్న 24 గంటల్లో వాయుగుండంగా : ఈ అల్పపీడనం మరింత బలపడి ఈరోజు ఉదయం 08.30 గంటలకు తీవ్ర అల్పపీడనంగా మారి అదే ప్రాంతంలో కొనసాగుతోందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాక ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కి.మీ ఎత్తు వరకు ఉందని పేర్కొంది. ఈ తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో పశ్చిమ వాయువ్యదిశలో కదిలి మరింత బలపడి వాయుగుండంగా మారుతుందని తెలిపింది. ఆపై నైరుతి బంగాళాఖాతం సమీపంలోని, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరం సమీపానికి రేపు మధ్యాహ్నం చేరుకునే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఓ ఉపరితల చక్రవాక ఆవర్తనం ఏర్పడిందని చెప్పింది. ఇది సముద్రమట్టం నుంచి 5.8 కి.మీ ఎత్తువరకు ఉందని పేర్కొంది. చల్లబడ్డ భాగ్యనగరం : కాగా హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. సికింద్రాబాద్, తార్నాక, మల్లాపూర్, పంజాగుట్ట, దిల్సుఖ్నగర్, ఎల్బీనగర్, హయత్ నగర్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. భారీవర్షానికి తార్నాక నుంచి ఉప్పల్కు వెళ్లే దారిపై నీరు ప్రవహించింది. హబ్సిగూడ సిగ్నల్ వద్ద కొంత సమయం ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న ఉద్యోగులు, వాహనదారులు తడిచి ముద్దయ్యారు. చాలామంది మెట్రో పిల్లర్ల వద్ద తలదాచుకున్నారు. తడిచిన కూరగాయలు : జగిత్యాల జిల్లా మెట్పల్లిలో ఒక్కసారిగా 20 నిమిషాల పాటు కురిసిన భారీ వర్షానికి ప్రజలు అతలాకుతలమయ్యారు. ఉదయం నుంచి పెద్ద ఎత్తున ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఈ వర్షంతో ఉపశమనం దొరికినట్లు అయింది. ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో కూరగాయల మార్కెట్లోని రైతుల కూరగాయలు వర్షానికి తడిచిపోయాయి. దీంతో నీటిలో ఉన్న కూరగాయలను ఎత్తుతూ రైతులు, విక్రయదారులు అవస్థలు పడ్డారు. కొందరు వ్యవసాయదారులు మొక్కజొన్నలను అమ్మకానికి తెచ్చారు. ముందుగానే ఆకాశంలో మబ్బులను చూసి మక్కలు తడవకుండా పాలిథిన్ కవర్లను కప్పి వాటికి రక్షణ కల్పించారు.

# సర్కారుపై ప్రజలకే కాదు..

● కాంగ్రెస్ పెద్దలకూ నమ్మకం లేదు ● రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపణ ● అందుకే ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారు ● రేవంత్ దోపిడీకి బీజేపీ అండదండలని విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర సర్కారుపై ప్రజలకే కాదు..కాంగ్రెస్ పెద్దలకూ నమ్మకం లేకుండా పోయిందని తెలంగాణ రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందనేది స్వయంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేనే ఒప్పుకున్నారన్నారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణలో రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. ప్రజలను, చివరకు వాళ్ల పార్టీ అగ్ర నాయకులను కూడా మభ్యపెట్టే ప్రయత్నాల్లో రేవంత్ రెడ్డి బిజీగా ఉన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసినట్టే.. పార్టీ అగ్ర నాయకులను మోసం చేద్దామని చూశారు. కానీ అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అందుకే.. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం లేకుండా పోయిందని పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే కు కూడా అర్థమైపోయింది. అందుకే రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వదిలేసింది. ఇక జీవితంలో మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఏ కోశానా కనిపించడం లేదని ఢిల్లీకి కూడా తెలిసిపోయింది. అందుకే ఇక్కడ మీనాక్షి నటరాజన్ తో రేవంత్ రెడ్డికి సమాంతరంగా మరో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నట్టుగా అర్థమవుతోంది. గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి.. ఈ వర్గం.. ఆ వర్గం అని లేకుండా..అన్ని వర్గాలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాలు.. మాట్లాడుతున్న చిల్లర మాటలతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారు. రేవంత్ రెడ్డి పేరు వినబడితేనే ఛీ.. అనే పరిస్థితి వచ్చింది. రెండేళ్లలోనే ప్రజల నుండి ఇంత వ్యతిరేకత రావడంతో ఇక్కడ తమ పార్టీ పని అయిపోయిందని స్వయంగా ఖర్గేకే అవగతమైంది. ఇప్పుడు మిగతామూడేళ్లు కూడా ప్రభుత్వం ఉంటుందో ఊడిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ లోని మంత్రులు, ఎమ్మెల్యేల తిరుగుబాటుతో కాంగ్రెస్ సర్కారు పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కులా మారింది. అందుకే ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి.. అక్రమ సంపాదన మీద కాంగ్రెస్ నాయకులు ఫోకస్ పెట్టారు. కిందిస్థాయి నాయకుల నుండి ముఖ్యమంత్రి వరకు అందినకాడికి దోచుకుంటున్నారు. మళ్లీ అవకాశం రాదని.. ఇప్పుడే భారీగా సంపాదించుకోవాలని.. తెలంగాణను తెగనమ్ముతున్నారు. అందుకే కావొచ్చు రేవంత్ రెడ్డి పూర్తిగా బీజేపీకి దగ్గరై, మోడీ ఆదేశాల ప్రకారం, మోడీ విధానాలను అమలు చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. అలాగే.. రేవంత్ సర్కారు ఎన్ని స్కాములు చేసినా, ఆయన కేబినెట్‌లోని మంత్రులు, వారి అనుచరులు ఎన్ని స్కాము లు చేసినా.. కేంద్ర విచారణ సంస్థలు పట్టించుకోవడంలేదు. అని వై సతీష్ రెడ్డి అన్నారు.

# పెన్షనర్ల మనోవేదనను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి

టిఎస్‌జీఆర్ఈఏ నేతలు దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలన్నింటినీ తమ సర్కారు ఏర్పడగానే నెరవేరుస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని నెరవేర్చక పోవడం అత్యంత విచారకరమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టిఎస్‌జీఆర్ఈఏ) బడీ చౌడీ రాష్ట్ర అధ్యక్షుడు గుంటకండ్ల దామోదర్ రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చిల్వేరు చంద్రశేఖర్ లు మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల అతిముఖ్యమైన సమస్యలలో ఒకటైన నగదు రహిత వైద్య సహాయం అమలు చేస్తామని జూన్ 5, 2025న జరిగిన రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్గ సమావేశంలో ప్రకటించి నాలుగు నెలలు గడుస్తున్నా నేటి వరకు అమలు పర్చకుండా పలు కమిటీల పేరుతో కాలయాపన చేయడం వల్ల పెన్షనర్లు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. కొందరు పెన్షనర్లు ఆసుపత్రుల ఖర్చులు భరించలేక , అటు వైద్యం చేయించుకోలేక మధ్యలోనే మరణిస్తున్నారన్నారు. అదే విధంగా 2024 నుండి పదవీ విరమణ పొందిన పెన్షనర్లకు నెల పెన్షన్ తప్ప పెద్ద మొత్తంలో రావలసిన రిటైర్‌మెంట్ బెనిఫిట్ సొమ్ము రాక పోవడంతో వారు తీవ్ర మనోవేదనకు గురై అనారోగ్యం పాలు కావడమే కాకుండా ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారన్నారు. కొందరు పెన్షనర్లు కోర్టులను ఆశ్రయించినప్పటికీ సకాలంలో బకాయిలు చెల్లించడం లేదన్నారు. ప్రతి నెలా రూ.700 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం చెబుతున్నా అవి ఉద్యోగులు, పెన్షనర్లకు ఏమాత్రం సరిపోవడం లేదని ప్రభుత్వం గుర్తించాలని దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్ లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, పిఆర్సీ అమలు వంటి అనేక సమస్యలతో పెన్షనర్లు సతమతమవుతున్నారన్నారు. కొంత మంది వారికి రావలసిన బకాయిలు రాకుండానే మరణిస్తున్నారని, అయితే మరణించిన వారికి రావాలసిన డీఆర్ చెల్లించే పద్ధతిని ప్రభుత్వ ఉత్తర్వులలో సూచించనందున వారి వారసులు బకాయిలు పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పెన్షనర్ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి జీవిత చరమాంకంలో ఆందోళన బాట పట్టకుండా తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్‌లు విజ్ఞప్తి చేశారు.

# ధైర్యంగా ఉండండి...అండగా నిలుస్తాం

● కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను పరామర్శించిన డీజీపీ ● పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు అందజేత ● రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి, పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్, ఐ.జీ, సీ.పీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వం, పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి బాధిత కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. నిజామాబాద్ నగరంలో ఇటీవల రియాజ్ అనే నేరస్థుడిని అరెస్టు చేసి తీసుకువస్తున్న క్రమంలో హత్యకు గురైన సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులను డీ.జీ.పీ శివధర్ రెడ్డి మంగళవారం మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు తాను వచ్చానని వారికి వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ హత్యకు గురైన సంఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపర్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు 300 గజాల ఇంటి స్థలం, పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించిందని డీ.జీ.పీ గుర్తు చేశారు. అందరితో కలిసిమెలిసి ఉండే సిన్సియర్ పోలీసు ప్రమోద్ కుమార్ ను కోల్పోవడం బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా, తమ శాఖ తరపున అవసరమైన అన్ని సదుపాయాలు, సహాయ సౌకర్యాలు అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల 9 కుటుంబాలకు డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 1989 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి మండలం గన్నారం శివారులో 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు అందించడం జరుగుతోందని డీ.జీ.పీ వెల్లడించారు. మిగతా 9 కుటుంబాలు కూడా ముందుకు వస్తే, వారికి సైతం అదే ప్రాంతంలో నివేశన స్థలాలు అందించడం జరుగుతుందని సూచించారు. ఈ మేరకు సంసిద్ధత తెలిపిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పోలీసు శాఖ తరపున డీ.జీ.పీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమవుతూ ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎంతో కాలం నుండి పెండింగ్ లో ఉంటూ వస్తున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గాజులరామారంలో 200 గజాల చొప్పున ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. 2008లో ఆంధ్రా - ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకున్న దుస్సంఘటనలో 33 మంది పోలీసులు అమరులయ్యారని డీ.జీ.పీ గుర్తు చేశారు. ఆ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నివేశన స్థలాలను అందించి, పోలీసు అమరుల త్యాగాలను స్మృతి పథంలో నిలిచిపోయేలా తోడ్పాటును అందించిందని అన్నారు.

ఆసిఫ్‌కు హోంగార్డు ఉద్యోగం ఇవ్వాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాగా, అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న కరుడుగట్టిన నేరస్తుడు రియాజ్ ను పట్టుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారంగాపూర్ యువకుడు సయ్యద్ ఆసిఫ్ కు వీలైతే పోలీసు శాఖలో హోంగార్డు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రతిపాదించారు. దీనిపై డీ.జీ.పీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాష్ట్ర పోలీసు శాఖలో హోంగార్డు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించనుందని, ఆ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు సుభాష్ నగర్ లోని పోలీస్ విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న డీ.జీ.పీ శివధర్ రెడ్డిని ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలుకగా, డీ.జీ.పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-2, ఎస్ఎల్‌పి జోన్:GHMC
కొటేషన్ నోటీసు
కొటేషన్ నోటీసు నెం.31/EE/CIR-20/SLPZ/GHMC/2025-26, తేది: 21-10-2025
శేరిలింగంపల్లి సర్కిల్-20, శేరిలింగంపల్లి జోన్, GHMC కోసం 2,700 కిలోల కిలోల ఆపరేటింగ్ బరువు, 60mm డ్రమ్ ఆఫ్‌సెట్ మరియు 24.4 HP ఇంజిన్‌తో కూడిన JCB వైబ్రేటరీ మినీ టాండమ్ రోలర్ మోడల్ VMT300 కోసం ఈ క్రింది వస్తువుల కోసం సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి, వీటిని 22.10.2025.10.30 ఉదయం నుండి 29.10.2025 సాయంత్రం 05.00 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో చేరుకోవాలి. శేరిలింగంపల్లి సర్కిల్-20. శేరిలింగంపల్లి జోన్. GHMC. బిడ్ తెరచు తేదీ: 30.10.2025 ఉదయం 11.30 గంటలకు జరుగుతుంది. క్రమ సంఖ్య: 1. **వివరణ:**GHMC లోని శేరిలింగంపల్లి సర్కిల్-20, శేరిలింగంపల్లి జోన్ కోసం 2,700 కిలోల KG ఆపరేటింగ్ బరువు, 60mm డ్రమ్ ఆఫ్‌సెట్ మరియు 24.4 HP ఇంజిన్‌తో నడిచే JCB వైబ్రేటరీ మినీ టాండమ్ రోలర్ మోడల్ VMT300. **క్వాంటిటీ:** 1.00. UOM: యూనిట్.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC
DIPR.RO.No.9522-PP/CL/Advt/1/2025-26 , Dt: 21-10-2025

# ఇండియా-యూరోప్ మధ్య కొత్త వాణిజ్య పంథా!



- వ్యూహాత్మక అజెండాకు యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం
- ప్రపంచ వ్యవస్థను పటిష్టం కోసం భారత్ ను విశ్వసనీయ భాగస్వామిగాడుర్తించిన ఈయు
- ఈ ఏడాది చివరి నాటికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలను ముగించాలని లక్ష్యం
- దీంతో భారతీయ ఉత్పత్తులు సుంకాలు లేకుండా 27 దేశాల మార్కెట్లలోకి ప్రవేశం
- రక్షణ, ఉగ్రవాద వ్యతిరేకత మరియు అంతర్జాతీయ సమస్యల పై ప్రభావం

తేజస్వి
హైదరాబాద్

యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ ఇటీవలే భారతదేశంతో కొత్త వ్యూహా త్మక అజెండాకు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. ఈ నిర్ణయాన్ని దీపావళి పండుగ స్ఫూర్తితో కూడుకున్నదిగా ఈయు రాయబారి అభివర్ణించారు. ఈయు లో అంతర్భాగంగా ఉన్న మొత్తం 27 సభ్య దేశాలు ఏకతాటిపైకి వచ్చి ఈ అజెండాకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడం, భారత్–ఈయు సంబంధాలలో కొత్త శకానికి నాంది పలికినట్లు అయింది. పెరుగుతున్న భౌగోళిక–రాజకీయ అనిశ్చితి, ఆర్థిక సవాళ్ల మధ్య, ప్రజాస్వామ్య విలువలు మరియు అంతర్జాతీయ నిబంధనలపై ఆధారపడిన ప్రపంచ వ్యవస్థను పటిష్టం చేయడానికి భారతదేశాన్ని తమకు విశ్వసనీయ వ్యూహాత్మక భాగస్వామిగా ఈయు గుర్తించింది. ఈ కొత్త వ్యూహాత్మక అజెండా కేవలం సంప్రదాయ వాణిజ్యానికి మాత్రమి పరిమితం కాకుండా, అనేక కీలక రంగాలలో ఇరుపక్షాల సహకారాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ప్రధానంగా శ్రేయస్సు, సుస్థిరత కోసం ఈ ఏడాది చివరి నాటికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ) చర్చలను ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, సాంకేతికత, ఆవిష్కరణ రంగంలో సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో కలిసి పని చేయడంబీ భద్రత, రక్షణ రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడంబీ మెరుగైన రవాణా నెట్వర్క్ల ద్వారా అనుసంధానాన్ని పెంచడంబీ మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ పాలన కోసం కృషి చేయడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ బహుముఖ సహకారం భారత్–ఈయు భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేస్తుంది.

ఈయు లో ఉన్న 27 దేశాల పూర్తి మరియు ఏకగ్రీవ మద్దతు భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రయోజనాలను అందిస్తుంది. అన్నిటికంటే ముఖ్యంగా, ఈయు అనేది ప్రపంచంలోనే అతిపెద్ద ఏకైక మార్కెట్ కావడం వలన, ఎఫ్‌టిఏ ఒప్పందం ద్వారా భారతీయ కంపెనీలు, ఉత్పత్తులు ఎలాంటి సుంకాలు లేకుండా ఈ 27 దేశాల మార్కెట్లలోకి సులభంగా ప్రవేశించే అవకాశం లభిస్తుంది. అంతేకాక, రక్షణ రంగ పరికరాల తయారీ, సైబర్ సెక్యూరిటీ మరియు సెమీకండక్టర్ల సరఫరా గొలుసు పటిష్టత వంటి కీలకమైన అంశాలలో ఈయు నుండి భారత్కు అధునాతన సాంకేతికత మరియు పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయి. ఈ వ్యూహాత్మక మద్దతు వలన హిందూ–పసిఫిక్ ప్రాంతంలో మరియు అంతర్జాతీయ వేదికలపై భారతదేశం యొక్క స్థానం మరింత బలపడటమే కాక, ప్రపంచ శాంతి మరియు ఆర్థిక సుస్థిరత కోసం కృషి చేయడానికి ఇరు పక్షాలకు ఒక పటిష్టమైన వేదిక లభిస్తుంది. ఈ ఏకగ్రీవ నిర్ణయం, భారత్–ఈయు సంబంధాలు ఒక కొత్త మరియు వ్యూహాత్మక శిఖరానికి చేరుకున్నాయని స్పష్టం చేస్తోంది.

భారతదేశం మరియు యూరోపియన్ యూనియన్ మధ్య సంబంధాలు అనేక దశాబ్దాలుగా క్రమంగా అభివృద్ధి చెందాయి, ఈ బంధం మొదట్లో కేవలం వాణిజ్యం మరియు అభివృద్ధి సహకారంపై మాత్రమే దృష్టి సారించింది. 1960ల చివరలో భారతదేశం యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీతో దౌత్య సంబంధాలను స్థాపించినప్పటికీ, ఈ బంధానికి బలమైన పునాది ఏర్పడింది మాత్రం 1994లో కుదిరిన సహకార ఒప్పందం ద్వారానే. ఈ ఒప్పందం ఆర్థిక, వాణిజ్య మరియు రాజకీయ సంభాషణలను పెంచడానికి మార్గం సుగమం చేసింది. ఈ దశలో, ఇరుపక్షాలు తమ స్వీయ ఆర్థిక వ్యవస్థల అభివృద్ధిపై దృష్టి పెట్టాయి, అయితే ప్రపంచ వేదికపై ఉమ్మడి వ్యూహాత్మక ఆందోళనలు అంతగా లేవు.

2000వ దశకంలో, ముఖ్యంగా 2004లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించిన తర్వాత, ఈ సంబంధం మరింత పరిణతి చెందింది. అప్పటి నుండి, భారత్–ఈయు బంధం కేవలం వాణిజ్యం నుండి రక్షణ, ఉగ్రవా ద వ్యతిరేకత మరియు అంతర్జాతీయ సమస్యల వంటి విస్తృత అంశాలకు మారింది. దీనికి కారణం, ఇరువైపులా పెరుగుతున్న ఆర్థిక శక్తి, ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు మరియు ప్రపంచీకరణ ద్వారా ఉత్పన్నమయ్యే సవాళ్లను ఎదుర్కోవాల్సిన అవసరం. ఈ దశాబ్దంలోనే ఇరుపక్షాలు ఉగ్రవాదం, పర్యావరణ మార్పులు మరియు ఐక్యరాజ్య సమితి సంస్కరణలపై ఉమ్మడిగా పనిచేయడానికి ఒక వేదికను ఏర్పరచుకున్నాయి. అయితే, ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టి ఏ)పై చర్చలు కొన్ని విభేదాల కారణంగా మధ్యలో ఆగిపోవడం ఈ కాలంలో ఎదురైన ఒక ముఖ్యమైన సవాలు.

గత దశాబ్ద కాలంలో మరియు ఇటీవల, ముఖ్యంగా హిందూ–పసిఫిక్ ప్రాంతం వ్యూహాత్మకంగా ప్రాధాన్యత సంతరించుకోవడంతో భారత్–ఈయు సంబంధాలు మరింత బలపడ్డాయి. పెరుగుతున్న చైనా ప్రభావం, సరఫరా గొలుసుల అంతరాయాలు మరియు సాంకేతిక భద్ర త వంటి ఉమ్మడి ఆందోళనల నేపథ్యంలో, ఇరుపక్షాలు తమ సహకారాన్ని ఉన్నత స్థాయికి పెంచాయి. 2021లో జరిగిన నాయకుల సమావేశం లో 27 ఈయు సభ్య దేశాల అధినేతలు పాల్గొనడం ఈ బం ధం యొక్క లోతును స్పష్టం చేసింది. ప్రస్తుత సంబంధాలలో టెక్నాలజీ, క్లీన్ ఎనర్జీ, సెమీకండక్టర్లు మరియు రక్షణ సహకారం వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. ఈయు ఇటీవల ఆమోదించిన కొత్త వ్యూహాత్మక అజెండా మరియు ఎఫ్ టి ఏ చర్చలను త్వరగా ముగించా లనే నిబద్ధత, ఈ భాగస్వామ్యం కేవలం వాణిజ్యానికి మించి, ప్రపంచ స్థిరత్వం కోసం కీలకమైన వ్యూహాత్మక కూటమిగా పరిణామం చెందిందని నిరూపిస్తున్నాయి. యూరోపియన్ యూనియన్ కౌన్సిల్ ఇటీవలే భారతదేశంతో కొత్త వ్యూహాత్మక అజెండాకు ఏకగ్రీవంగా ఆమో దం తెలుపుతూ ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. ఈ నిర్ణయాన్ని దీపావళి పండుగ స్ఫూర్తితో కూడుకున్నదిగా ఈయు రాయబారి అభివర్ణించారు. ఈయులో అంతర్భాగంగా ఉన్న మొత్తం 27 సభ్య దేశాలు ఏకతాటిపైకి వచ్చి ఈ అజెండాకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడం, భారత్–ఈయు సంబంధాలలో కొత్త శకానికి నాంది పలికినట్లు అయింది. పెరుగుతున్న భౌగోళిక–రాజకీయ అనిశ్చితి, ఆర్థిక సవాళ్ల మధ్య, ప్రజాస్వామ్య విలువలు మరియు అంతర్జాతీయ నిబంధనలపై ఆధారపడిన ప్రపంచ వ్యవస్థను పటిష్టం చేయడానికి భారతదేశాన్ని తమకు విశ్వసనీయ వ్యూహాత్మక భాగస్వామిగా ఈయు గుర్తించింది. ఈ కొత్త వ్యూహాత్మక అజెండా కేవలం సంప్రదాయ వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా, అనేక కీలక రంగాలలో ఇరుపక్షాల సహకారాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ప్రధానంగా శ్రేయస్సు, సుస్థిరత కోసం ఈ ఏడాది చివరి నాటికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టి ఏ)చర్చలను ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, సాంకేతికత, ఆవిష్కరణ రంగంలో సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో కలిసి పనిచేయడంబీ భద్రత, రక్షణ రంగంలో సహకారాన్ని బలోపేతం చేయడంబీ మెరుగైన రవాణా నెట్వర్క్ల ద్వారా అనుసంధానాన్ని పెంచడంబీ మరియు ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ పాలన కోసం కృషి చేయడం వంటి అంశాలు ఉన్నాయి. ఈ బహుముఖ సహకారం భారత్–ఈయు భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేస్తుంది.

భారతదేశం మరియు యూరోపియన్ యూనియన్ (ఈయు) మధ్య దశా బ్దాలుగా సంబంధాలు మెరుగుపడుతున్నప్పటికీ, ఈ బంధంలో అనేక సంక్లిష్టమైన సవాళ్లు మరియు విభేదాలు తలెత్తాయి. ముఖ్యంగా, లిలిస్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్ టి ఏ)పై చర్చలు నిలిచిపోవడం ఈ సంబంధాల్లో ఒక పెద్ద అడ్డంకిగా మారింది. భారత ప్రభుత్వం తమ వ్యవసాయ మరియు ఆటోమొబైల్ రంగాలకు రక్షణ కల్పించాలని భావించడం, అలాగే ఈయు, భారత్లో తమ ఉత్పత్తులకు పూర్తి మార్కెట్ అందుబాటు, మేధో సంపత్తి హక్కుల విషయంలో మెరుగైన రక్షణ మరియు స్థిరమైన అభివృద్ధి ప్రమాణాలను పాటించాలని డిమాండ్ చేయడంతో చర్చ లు ఒక దశాబ్దం పాటు ఆగిపోయాయి. ఈ ప్రామాణిక మరియు నియంత్రణా వైరుధ్యాలు ఆర్థిక సంబంధాలను విస్తరించకుండా అడ్డుకున్నాయి. భౌగోళిక రాజకీయ భిన్నత్వాలు కూడా సవాళ్లు సృష్టించాయి. ఉదాహరణకు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ యొక్క తటస్థ వైఖరిని ఈయులోని కొన్ని సభ్య దేశాలు సంపూర్ణంగా అంగీకరించలేకపోయాయి. ఈయు ప్రజాస్వామ్యం, మానవ హక్కుల అంశాలపై దృష్టి సారించగా, భారత్ మాత్రం ప్రధానంగా వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి మరియు జాతీయ భద్రతా ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చింది. ఈ భిన్నమైన ప్రాధాన్యతలు ముఖ్యంగా రక్షణ మరియు వ్యూహాత్మక సంప్రదింపుల విషయంలో కొన్నిసార్లు సమన్వయ లోపానికి దారితీశాయి. వీటితో పాటు, వృత్తి నిపుణుల వలసలు మరియు వీసాల నిబంధనలు వంటి అంశాలపై ఈయుఅనుసరించిన కఠినమైన విధానాలు కూడా భారతీయ నిపుణులుమరియు విద్యార్థులకు ఇబ్బందులు కలిగించి, ఇరుపక్షాల మధ్య మరింత సన్నిహిత సంబంధాలకు అడ్డుగా నిలిచాయి.

ఈ సవాళ్లను పరిష్కరించడానికి, ఇరుపక్షాలు ఇటీవల ఆచరణాత్మక విధా నాన్ని అవలంబించడం ప్రారంభించాయి. ఎఫ్ టి ఏ చర్చలలోని చిక్కుముడులను విప్పుకోవడానికి, 'సాంకేతికత మరియు వాణిజ్య మండలి' ని ఏర్పాటు చేయడం ఒక ముఖ్యమైన పురోగతి. ఈ మండలి ఆర్థిక సమస్యలకు కేవలం వాణిజ్యచర్చల కంటే విస్తృతమైన, వ్యూహా త్మక పరిష్కా రా లను అందించడానికి ఒక ఉన్నత స్థాయి వేదికగా పనిచే స్తోంది. భౌగోళిక రాజకీయ విభేదాలను అధిగమించడానికి, ఇరుపక్షాలు ఇప్పుడు 'ఉమ్మడి విలువలు' కాకుండా 'ఉమ్మడి ప్రయోజనాల'పై దృష్టి పెడుతున్నాయి. అంటే, హిందూ–పసిఫిక్లో స్థిరత్వం, సరఫరా గొలుసుల పటిష్టత మరియు సెమీకండక్టర్ల వంటి కీలక రంగాలలో సహకారం వంటి అంశాలపై ఏకాభిప్రాయం సాధించడం ద్వారా గత సమస్యలను పక్కన బెట్టా యి. చివరగా, ఎఫ్ టి ఏ చర్చలు తిరిగి ప్రారంభమై, ఈ ఏడాది చివరి నాటికి ముగించడానికి గట్టి ప్రయత్నాలు జరుగుతు న్నాయి. ఇది గత దశాబ్దపు స్తబ్దతను తొలగించి, సంబంధాలను కొత్త గమ్యానికి చేర్చే రాజకీయ చిత్తశుద్ధికి నిదర్శనం. యూరోపియన్ యూనియన్ లోని 27 సభ్య దేశాలు ఏకగ్రీవంగా భారతదేశానికి వ్యూహాత్మక మద్దతు ప్రకటించడం అనేది అంతర్జాతీయ దౌత్య రంగంలో భారత్కు లభించిన ఒక పెద్ద విజయంగా పరిగణించా లి. ప్రపంచం శక్తి కూటములుగా విడిపోతున్న ఈ సంక్లిష్ట తరుణం లో, ఈ బృహత్తర కూటమి పూర్తి మద్దతు భారతదేశం యొక్క వ్యూహాత్మ క స్వయంప్రతిపత్తిని ఏ మాత్రం తగ్గించకుండానే, తన అంతర్జాతీయ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు గొప్ప అవకాశం కల్పిస్తుంది. భారత్ ఈ సందర్భాన్ని పూర్తిగా ఉపయోగించుకుని, భారత్– ఈయు సాంకేతిక మరియు వాణిజ్య మండలి వంటి నూతన వేదికల ద్వారా ఈయుతో మరింత సన్నిహితంగా పనిచేయాలి. దీని ద్వారా, రష్యా–ఉక్రెయిన్ సంక్షోభం వంటి కీలక అంశాలపై ఇరుపక్షాల మధ్య గతంలో ఉన్న విభేదాలను సున్నితంగా అధిగమించి, హిందూ–పసిఫిక్లో స్థిరత్వం మరియు విశ్వసనీయ సరఫరా గొలుసుల పటిష్టత వంటి ఉమ్మడి లక్ష్యాలపై పూర్తి దృష్టి సారించడానికి ఇది సరైన సమయం. ఈయు ఆమోదించిన ఈ కొత్త వ్యూహాత్మక అజెండా మరియు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పై చర్చలను వేగవంతం చేయాలనే నిర్ణయాన్ని భారత ఆర్థిక వ్యవస్థకు ఒక చోదక శక్తిగా భావించాలి. ఎఫ్‌టిఏ విజయవంతంగా పూర్తయితే, ప్రపంచంలోనే అతిపెద్ద ఏకైక మార్కెట్ అయిన ఈయులోకి భారతీయ వస్తువులు, సేవలకు అపారమైన సుంకం రహిత ప్రవేశం లభిస్తుంది. ఈ అవకాశాన్ని భారత్ తన 'మేక్ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్ర మాలకు ఊతమిస్తూ, ఎగుమతులను గణనీయంగా పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలి. అంతేకాకుండా, ఈయు సహకారంతో, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ మరియు క్రిటికల్ టెక్నాలజీ వంటి రంగాలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మరియు భారీ పెట్టుబడులను ఆకర్షించడానికి కృషి చేయాలి. ఈ రకమైన సహకారం దేశీయ తయారీ రంగంలో నాణ్యతను, ఆవిష్కరణలను పెంచి, భారతదేశాన్ని ప్రపంచ సరఫరా గొలుసులలో కీలక కేంద్రంగా మారుస్తుంది.

గతంలో ఎఫ్ టి ఏ చర్చలు నిలిచిపోవడానికి కారణమైన మేధో సంపత్తి హక్కులు, శ్రామిక ప్రమాణాలు మరియు పర్యావరణ నిబంధనలు వంటి అంశాలలో భారత్ తన నిబద్ధతను సానుకూలంగా చూపాలి. ఈ సమస్యల ను కేవలం అడ్డంకులుగా చూడకుండా, భారతీయ పరిశ్రమలను అం తర్జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా మార్చడానికి ఒక అవకాశంగా స్వీకరించాలి. ఈయుతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకోవడం ద్వారా, భారతదేశం ప్రాంతీయ మరియు ప్రపంచ నాయకత్వ పాత్రను మరింతగా పెంచుకోవచ్చు. రాబోయే భారత్–ఈయు శిఖరాగ్ర సమావేశానికి ముందు, ఈ అజెండాను ఆచరణలో పెట్టడానికి అవసరమైన ఉమ్మడి మార్గసూచిని రూపొందించడంలో చురుకైన పాత్ర పోషించడం ద్వారా ఈ చారిత్రక బంధాన్ని కేవలం తాత్కాలిక మద్దతుగా కాకుండా, దీర్ఘకాలిక, పరస్పర లాభదాయక కూటమిగా మార్చడంలో భారత్ కీలక అడుగు వేయగలదు.

భారత్ మరియు యూరోపియన్ యూనియన్ మధ్య దశాబ్దాల తరబడి అభివృద్ధి చెందిన సంబంధాలు నేడు ఒక కొత్త వ్యూహాత్మక శిఖరాన్ని చేరుకున్నాయి. గతంలో ఎదురైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలలోని స్తబ్దత, భౌగోళిక రాజకీయ భిన్నత్వాలు మరియు నియంత్రణా ప్రమాణాల వైరుధ్యాలు వంటి అనేక సవాళ్లను ఇరుపక్షాలు ఇప్పుడు ఆచరణాత్మక విధానం ద్వారా అధిగమించగలిగాయి. సాంకేతికత మరియు వాణిజ్య మండలి ఏర్పాటు, ఎఫ్ టి ఏ చర్చలను వేగవంతం చేయడం మరియు ఉమ్మడి ప్రయోజనాలపై దృష్టి సారించడం ద్వారా ఈ బంధానికి ఒక పటిష్టమైన పునాది లభించింది. ఈ బంధాన్ని భారత్ సానుకూల అంశంగా స్వీకరించి, ఈయు యొక్క 27 దేశాల మార్కెట్ను వినియోగించుకోవాలి, అధునాతన సాంకేతికత మరియు పెట్టుబడులను ఆకర్షించాలి. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేసుకోవడం ద్వారా, భారతదేశం ప్రపంచ వేదికపై తన నాయకత్వ పాత్రను మరింత పెంచుకోవడమే కాక, రాబోయే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీలవుతుంది.

# ప్రమాదంలో ఢిల్లీ!

దేశ రాజధాని ఢిల్లీ దీపావళి పండుగ ముగిసిన వెంటనే మరోసారి తీవ్రమైన వాయు కాలు ష్యంతో అల్లాడుతోంది. పండుగ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చడం వల్ల నగరంలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ ) అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. నగరంలోని మొత్తం 38 వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలలో ఏకంగా 36 కేంద్రాలు 'రెడ్ జోన్' పరిధిలోకి చేరినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదికలు స్పష్టం చేశాయి. 'రెడ్‌జోన్' అంటే ఏక్యూఐ 301పాయింట్లు దాటి 'వెరీ పూర్ ' లేదా 'సివియర్ ' అనే అత్యంత ప్రమాదకరమైన కాలుష్య స్థాయిని సూచిస్తుంది. ఢిల్లీ నగర సగటు ఏక్యూఐ 340–350 మధ్య నమోదై 'చాలా దారుణం' అనే కేటగిరీలో కొనసాగుతోంది. అయితే, కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ద్వారకా, ఆనంద్ విహార్, వజీర్‌పూర్, అశోక్ విహార్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో ఏక్యూఐ 400 మార్కును దాటి 'తీవ్రం' అనే అత్యంత ప్రమాదకరమైన స్థాయికి చేరుకుంది. దీని కారణంగా పగటి పూట కూడా దట్టమైన పొగ మంచు (స్మోగ్) కమ్ముకోవడంతో ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రీన్ క్రాకర్స్‌ను మాత్రమే పరిమిత సమయంలో కాల్చడానికి అనుమతి ఉన్నప్పటికీ, నిబంధనలు సరిగా అమలు కాలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టపాసుల పొగతో పాటు, పక్క రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం నుంచి వెలువడుతున్న పొగ, వాహనాల నుంచి వచ్చే ఉద్గారాలు, అలాగే చలికాలంలో గాలి వేగం తగ్గడం వంటి వాతావరణ పరిస్థితులు కాలుష్య కారకాలు భూమికి దగ్గరగా పేరుకుపోయేలా చేశాయి. ఈ విషపూరితమైన గాలిని పీల్చడం వలన శ్వాసకోశ వ్యాధులు, ఉబ్బసం వంటి ఆరోగ్య సమస్యలు మరింత పెరుగుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి అధికారులు ఇప్పటికే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జి ఆర్ ఏ పి ) లోని రెండవ దశ ఆంక్షలను అమలు చేస్తున్నారు. ప్రజలందరూ అనవసర ప్రయాణాలు మానుకోవాలని, మాస్కులు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అనేది ఒక దశాబ్దానికి పైగా లేదా అంతకంటే ముందు నుంచే ఒక తీవ్రమైన సమస్యగా ఉండి, ముఖ్యంగా శీతాకాలం వచ్చే కొద్దీ దాని తీవ్రత పెరుగుతూ వచ్చింది. అయితే, ఈ సమస్య అత్యంత ప్రమాదకరమైన స్థాయికి చేరి, ప్రపంచం దృష్టిని ఆకర్షించడం అనేది ప్రధానంగా 2010ల మధ్యభాగం నుండి మొదలైంది. ప్రత్యేకించి 2016 నాటి 'గ్రేట్ స్మోగ్ ఆఫ్ ఢిల్లీ' వంటి సంఘటనలు నగరంలో గాలి నాణ్యత అంగీకరించలేని స్థాయిని దాటిపోయిందని, ఇది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని స్పష్టం చేశాయి. ఆ కాలం నుంచి, ప్రతి సంవత్సరం అక్టోబర్ చివరి నుండి ఫిబ్రవరి మధ్య వరకు, ఢిల్లీలోని గాలి నాణ్యత సూచీ తరచుగా 'వెరీ పూర్ ' నుండి 'సివియర్ ' అనే అత్యంత ప్రమాదకరమైన వర్గాలలోకి జారుతోంది.

గత కొన్ని సంవత్సరాలలో ఢిల్లీలో కాలుష్యం మరింతగా పెరగడానికి అనేక ముఖ్యమైన కారణాలు కలిసి పనిచేశాయి. ప్రధానంగా, నగర జనాభా మరియు వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడం అనేది కాలుష్యానికి ముఖ్య కారణంగా నిలిచింది. డీజిల్ మరియు పెట్రోల్ వాహనాల నుంచి వెలువడే పి ఎం 2.5 వంటి సూక్ష్మ ధూళి కణాలు గాలిలో స్థిరంగా పెరుగుతున్నాయి. ఈ వాహన కాలుష్యంతో పాటు, నగర నిర్మాణ కార్యకలాపాలు విస్తరించడం వలన వెలువడే నిర్మాణ ధూళి కూడా ప్రధాన కాలుష్య కారకంగా మారింది. పారిశ్రామిక ప్రాంతాలలో క్లీనర్ ఇంధనాల వాడకంలో లోపాలు, మరియు కొన్ని ప్రాంతాల్లో ఇంకా చెత్తను బహిరంగంగా తగులబెట్టడం వంటివి కూడా కాలుష్య తీవ్రతను పెంచుతూ వచ్చాయి. అయితే, ప్రతి సంవత్సరం శీతాకాలంలో కాలుష్యం పతాక స్థాయికి చేరడానికి అతి పెద్ద కారణాలలో ఒకటి పొరుగు రాష్ట్రాలలో పంట వ్యర్థాల దహనం. ముఖ్యంగా పంజాబ్, హర్యానా వంటి వ్యవసాయ రాష్ట్రాలలో రైతులు తక్కువ సమయంలో మరుసటి పంటకు సిద్ధం కావడానికి పంట కోతల తర్వాత మిగిలిన వ్యర్థాలను తగులబెట్టడం అనేది దశాబ్దాలుగా జరుగుతున్నా, గత కొన్నేళ్లుగా దీని ప్రభావం మరింత పెరిగింది. ఈ పొగ ఉత్తర వాయువ్య గాలుల ద్వారా ఢిల్లీకి చేరుకొని, అప్పటికే స్థానికంగా ఉన్న కాలుష్యంతో కలిసిపోయి గాలిని అత్యంత విషపూరితం చేస్తుంది. ఈ కాలుష్య కారకాలు చలికాలంలో గాలి వేగం తగ్గడం మరియు ఉష్ణోగ్రత విలోమం వంటి సహజ పరిస్థితుల కారణంగా పైకి పోకుండా భూమికి దగ్గరగా పేరుకుపోతాయి. ఈ కారణాలన్నీ కలగలిసి ఢిల్లీని ప్రతి ఏటా ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన రాజధాని నగరాలలో ఒకటిగా మారుస్తున్నాయి, దీని ఫలితంగా ఢిల్లీ నివాసితుల సగటు ఆయుష్షు కూడా తగ్గుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పెరిగిన వాయు కాలుష్యాన్ని నియంత్రించడానికి కేంద్ర మరియు ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాలు గత కొన్నేళ్లుగా అనేక చర్యలు చేపట్టాయి. వీటిలో ప్రధానంగా, కాలుష్యం తీవ్రంగా ఉన్నప్పుడు అమలు చేసే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ ముఖ్యమైనది. ఈ ప్రణాళికలో భాగంగా, గాలి నాణ్యతను బట్టి నిర్మాణ కార్యకలాపాలపై నిషేధం విధించడం, బొగ్గు, కట్టెల ఆధారిత పరిశ్రమలను మూసివేయించడం, డీజిల్ జనరేటర్ల వాడకాన్ని నిలిపివేయడం వంటి ఆంక్షలు అమలు చేస్తారు. అలాగే, వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి కొన్నిసార్లు 'సరి–బేసి' పథకాన్ని ప్రవేశపెట్టారు, దీని ద్వారా ఒక రోజు బేసి సంఖ్య గల రిజిస్ట్రేషన్ వాహనాలు, మరుసటి రోజు సరి సంఖ్య గల వాహనాలు మాత్రమే రోడ్లపైకి అనుమతించబడతాయి. దీపావళి సమయంలో బాణసంచాపై నిషేధం విధించడం, యాంటీ–స్మోగ్ గన్స్‌ను ఉపయోగించి గాలిలోకి నీటి రేణువులను స్ప్రే చేయడం, రహదారులపై దుమ్మును తొలగించడానికి మెకనైజ్డ్ స్వీపింగ్ యంత్రాలను వాడటం వంటి చర్యలు కూడా ఇందులో భాగంగా ఉన్నాయి. అయితే, ఈ కాలుష్య నివారణ చర్యలు ఆశించినంత మేరకు ఫలితాలను ఇవ్వకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రధాన వైఫల్యం అమలు మరియు సమన్వయ లోపంలో ఉంది. ఢిల్లీ కాలుష్యానికి ముఖ్య కారణమైన పంట వ్యర్థాల దహనం అనేది పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా సమస్య కావడం వలన, ఢిల్లీ ప్రభుత్వం తీసుకునే చర్యలు స్థానికంగా కొంతవరకు పని చేసినా, రాష్ట్రాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఆ పొగ ఢిల్లీని చుట్టుముట్టడాన్ని ఆపలేకపోయింది. ఈ సమస్యపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంటున్నప్పటికీ, శాశ్వత పరిష్కారం ఇంకా దొరకలేదు. ఇక, అమలు పరమైన లోపాల విషయానికి వస్తే, సరి–బేసి వంటి పథకాలు కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే ఇచ్చాయి తప్ప, వాహనాల సంఖ్య పెరుగుదలకు దీర్ఘకాలిక పరిష్కారం కాలేదు. అంతేకాక, బహిరంగ ప్రదేశాలలో చెత్తను తగులబెట్టడం, నిర్మాణ స్థలాలలో ధూళి నియంత్రణ పాటించకపోవడం వంటి నిబంధనలు కూడా క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు కాకపోవడం కాలుష్యాన్ని పెంచింది. ఆర్థిక అంశాలు కూడా వైఫల్యానికి దోహదపడ్డాయి. ఉదాహరణకు, పంట వ్యర్థాలను తగులబెట్టడానికి బదులు వాటిని ఇతర అవసరాలకు ఉపయోగించడానికి రైతులకు ఆర్థిక సహాయం లేదా యంత్రాలను అందించడంలో ఆలస్యం లేదా వైఫల్యం జరిగింది. తుది విశ్లేషణలో, ఢిల్లీ కాలుష్యం అనేది కేవలం ఢిల్లీ సమస్య కాకుండా, ఉత్తర భారతదేశం మొత్తం ఎదుర్కొంటున్న సమస్య. రాజకీయ సంకల్పం లోపం మరియు స్థానిక, ప్రాంతీయ కాలుష్య కారకాలను ఒకేసారి ఎదుర్కోవడంలో సమగ్ర ప్రణాళిక లేకపోవడం వలన ఈ చర్యలు తాత్కాలికంగా మాత్రమే పనిచేసి, శాశ్వత పరిష్కారానికి నోచుకోలేకపోయాయి. ఢిల్లీ వాయు కాలుష్యం అనేది కేవలం ఒక పర్యావరణ సమస్యగా కాకుండా, అది సంక్లిష్టమైన పాలనా మరియు ప్రాంతీయ సవాళ్లు కలిసిన ఒక జాతీయ ఆరోగ్య సంక్షోభంగా మారింది. ప్రభుత్వం 'సరి–బేసి', జి ఆర్ ఏ పి ఆంక్షలు, మరియు పంట వ్యర్థాల దహనంపై నిషేధం వంటి తాత్కాలిక మరియు నియంత్రణాత్మక చర్యలను అమలు చేసినప్పటికీ, పొరుగు రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం, చట్టాలను సరిగా అమలు చేయకపోవడం, మరియు స్థిరమైన దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల పరిష్కారాలు లేకపోవడం వలన ఈ చర్యలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయి. కేవలం శీతాకాలంలో మాత్రమే ఆందోళన చెందకుండా, ఏడాది పొడవునా పటిష్టమైన చర్యలు, మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థ, విద్యుత్ వాహనాల ప్రోత్సాహం, మరియు అన్ని రాష్ట్రాల మధ్య సహకారం ఉంటేనే ఢిల్లీ ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చగలుగుతారు. ఈ సమస్య పరిష్కారం అనేది ప్రభుత్వ చిత్తశుద్ధి, ప్రజల భాగస్వామ్యం, మరియు న్యాయస్థానాల పర్యవేక్షణపైనే ఆధారపడి ఉంది.

# ట్రంప్ 'శాంతి' స్వరం వెర్సస్ అమెరికా 'వ్యతిరేక' గళం




పట్టి. హరి ప్రసాద్
8790 84 3009

ప్రపంచ దేశాల సమస్యలపై చొరవ తీసుకుంటున్న ట్రంప్ కు స్వదేశంలోనే చురక తగులుతోంది. అమెరికా ప్రజలు పెద్దఎత్తున పోరాటం చేస్తున్నారు. 'నో కింగ్స్' నినాదంతో తమకు రాజులెవరూ లేరనీ, తాము సేవకులం కాదంటూ వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. అమెరికాలోని 50 రాష్ట్రాలు, 2,500కి పైగా నగరాల్లో ఈ నిరసనలు జరుగుతున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి, ట్రంప్ నకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ నుంచి న్యూయార్క్, చికాగో, లాస్ ఏంజిలీస్, బోస్టన్ సహా అనేక ప్రాంతాల్లో ఈ నిరసనల తీవ్రత అధికంగా ఉంది.

అమెరికాలో ప్రజలే రాజులు.. మేం ఎవరికీ సేవకులం కాదు' అంటూ యువతరం పెద్ద ఎత్తున వీధుల్లోకి వస్తోంది. విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు ఈ ఆందోళనల్లో భాగస్వాములు అవుతున్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రారంభమైన ఈ ఆందోళనలు, ఇప్పుడు అమెరికాను దాటి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాయి. యూకే, కెనడా. జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా, భారత్ వంటి దేశాల్లోనూ 'నో కింగ్స్' అంటూ ట్రంప్ నకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ నిరసన జ్వాలలు, సంఘీభావ ర్యాలీలు వెల్లువెత్తుతున్నా యి. అధికార దుర్వినియోగం, ఇమ్మిగ్రేషన్ కఠిన నిబంధనలు, మీడియా స్వేచ్ఛపై ఆంక్షలు, ఫెడరల్ అధికార దుర్వినియోగం వంటి ట్రంప్ విపరీత చర్యల వల్ల ప్రజాస్వామ్య విలువలు క్షీణిస్తున్నాయని, అందుకే ప్రజలు ఆందోళన చేస్తున్నారంటూ అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నిరసనలతో వైట్ హౌస్ ఉలిక్కిపడింది. ట్రంప్ వ్యవహారశైలిపై సొంతపార్టీలోనే భిన్నాభిప్రాయాలు. అగ్రరాజ్య అమెరికాకు ప్రపంచవ్యాప్తంగా ప్రతిష్టత ఉంది. ప్రజల ఆందోళన.. ప్రతిష్టలను దిగజార్చేలా వ్యవహరిస్తున్నారు అంటూ అవతల వైపు నుంచి వస్తున్న (వైట్ హౌస్)అభిప్రాయాలు.

అయితే ఇదంతా అమెరికా వ్యతిరేకుల ప్రచారం అంటూ ట్రంప్ కు అనుకూలంగా కొందరు ప్రజాందోళనల్ని తక్కువ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారు. వాషింగ్టన్ డీసీ రాష్ట్రంలో వైట్స్, నేషనల్ మాల్ ఎదుట ట్రంప్ అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా వేలాదిమంది ప్రదర్శన లు నిర్వహించారు. కాలిఫోర్నియా రాష్ట్రంలోని లాస్ ఏంజిలిస్, శాన్ ఫ్రాన్సిస్కో, శాన్డియాగో నగరాల్లో జరిగిన ఆందోళనల్లో హాలీవుడ్ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని ట్రంప్ రాజ్యవాద ధోరణిని విమర్శించారు. టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్, ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో నిరసన కారులకు, ట్రంప్ అనుచరులకు మధ్య ఘర్షణలు జరిగాయి. ఇల్లినా యిస్ రాష్ట్రంలోని చికాగో నగరంలో 'మేం అధ్యక్షుడిని ఎన్నుకు న్నాం... రాజును కాదు' అనే నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మియామి, ఆర్లాండో నగరాల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలం టూ విద్యార్థి సంఘాలు నిరసన ప్రదర్శనలు చేశాయి. వాషింగ్టన్ రాష్ట్రంలోని సియాటిల్ నగరంలో పర్యావరణ సంస్థలు కూడా నిరసనల్లో భాగస్వామ్యం అయ్యాయి. అమెరికాతో పాటు పక్క దేశాలకు వ్యాపించి బ్రిటన్ లోనూ 'నో కింగ్స్' ఆందోళనలు జరుగుతున్నాయి. లండన్‌లోని అమెరికా రాయ బార కార్యాలయం వద్దకు చేరుకున్న ప్రజలు..ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అక్కడ కూడా అనే వర్గాల నుంచి మద్దతు లభించింది. ట్రంప్ చర్యల్ని న్యాయస్థానాల్లో సవాలు చేసేందుకు వీలుగా అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ వేలాది మంది వాలంటీర్లకు లీగల్ మార్షల్స్‌గా శిక్షణ ఇచ్చింది. అమెరికాలో నివసిస్తున్న వలసదారులను బలవంతం గా బయటికి వెళ్లగొట్టడం, పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు జరిపిన యూనివర్సిటీలకు ప్రభుత్వ నిధులు ఇవ్వబోమని బెదిరించడం, డెమొక్రాట్ల పాలనలో ఉన్న పలు రాష్ట్రాల్లో జాతీయ గార్డ్ దళాల మోహరింపునకు అనుమతించడం, టారిఫ్ లు వంటి ట్రంప్ చర్యలన్నీ ప్రజాగ్రహానికి కారణమయ్యాయి. ప్రపంచ యువరాజు కోసం పరితపిస్తున్న ట్రంప్‌కు ఇదొక ఎదురుదెబ్బ. ప్రపంచ దేశాల సమస్యల పరిష్కారానికి పాటుపడడంలో తప్పులేదు కానీ.. స్వదేశంలోని విధానాలను భ్రష్టు పట్టిస్తే ఇలాంటి పరిణామాలే వస్తాయంటూ నిపుణుల మాట. యుద్ధాలు ఆపడం, సంధి, ప్రపంచ సమస్యలలో తలదూర్చడంపై దృష్టి పెట్ట డం తగ్గించిన పర్వాలేదు. స్వదేశంలో మాత్రం ఎలాంటి ఒడిదుడుకులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ట్రంప్ పైన ఉండాలి. ప్రపంచ దేశాలతో ఆధిపత్య పోరు సాధించడం కోసం స్వదేశంలోని విధానాలను ప్రతిక్షేపిస్తే స్వచ్ఛంద ప్రజలకు గురికాకుండా ఏమవుతుంది..? తప్పుడు నిర్ణయాలు సామాజిక విభజనను పెంచుతాయి. పాలక సూత్రాన్ని పక్కనపెట్టి రాజ్యాన్ని సాధించిన రాజు లెక్క తమ స్వార్థ వ్యవహారాన్ని ప్రతిక్షేపిస్తే అది మంచి పరిణామం కాదు. అమెరికా ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

ఇప్పటివరకు ప్రజలు ప్రదర్శించిన ఆందోళనల్లో ఎలాంటి ప్రమాదాలు, సంఘటనలు చేసుకోకుండా.. శాంతియుతంగా ట్రంప్ పైకి యుద్ధానికి వెళ్ళారు. ఈ ఆందోళన ఇప్పటిది కాదు... ట్రంప్ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ ఏడాది జూన్‌లో కూడా అమెరికాలో రెండు వేలకు పైగా 'నో కింగ్' ప్రదర్శన లు జరిగాయి. అవన్నీ దాదాపు శాంతియుతంగానే సాగాయి. ట్రంప్ 70వ పుట్టినరోజు వేడుకలు, వాషింగ్టన్లో సైనిక పెరేడ్ జరిగిన సమయంలో అప్పుడే ప్రజలు నిరసన నినాదాలు వినిపించారు. తాజా నిరసనలపై ట్రంప్ స్పందిస్తూ 'వారు నన్ను ఓ రాజుగా భావిస్తున్నారు. కానీ నేను రాజును కాను' అని ఓ మీడియా ద్వారా తెలియజేశారు. ఏది ఏమైనాప్పటికీ అగ్రరాజ్య అధినేత ట్రంప్ ప్రపంచ శాంతికోసం, నోబెల్ ప్రైజ్ కోసం ప్రపంచ దేశాలతో పోటీ పడటమేమో గాని.. ట్రంప్ కు శాసిస్తున్న ప్రజలే శాంతియుతంగా పోటీకి వస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచ దేశాలను పక్కన పెడితే.. శాంతి కోసం నోబెల్ ప్రైజ్.. ట్రంప్ కు వస్తుందో... అమెరికా ప్రజలకు వస్తుందో...!!!

## పథకాలను లబ్ధిచేకూర్చాల్సింది అధికారులే

రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో ఉద్యోగులు కీలక స్థంభాలు. ప్రభుత్వ విధానాలు,సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ చివరికి ప్రజల దాకా చేరే మార్గం ప్రభుత్వ యంత్రాంగమే. ఆ యంత్రాంగాన్ని నడిపేది ఉద్యో గులే. అలాంటి ఉద్యోగుల వేతనాలు, కరువుభత్యాలు, పెండింగులో ఉన్న బకాయిల వంటి అంశాలపై సమగ్రమైన దృష్టి అవసరం ఉంది. ఇటీవలి కాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మంత్రివర్గ సభ్యులతో కూడిన కమిటీని మరియు ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. ముఖ్యంగా పెండింగులో ఉన్న నాలుగు కరువు భత్యాలు మరియు వేతన సవరణ బకాయిల చెల్లింపుల అంశాన్ని స్పష్టంగా ప్రస్తావించారు. ఈ విన్నపం అనేది ఉద్యోగుల ప్రాథమిక హక్కులకు సంబంధించినది. దీన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిగణించాల్సిన అవసరం ఉంది. ఈ సమావేశంలో ముఖ్యమం త్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించారు. దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు ఉత్పాదక వ్యయాన్ని పెంచి అనుత్పాదక వ్యయాన్ని తగ్గిస్తున్నారని, కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం అనుత్పాదక వ్యయం అధికంగా ఉందని చెప్పారు. ఈ వ్యాఖ్యలో "అనుత్పాదక వ్యయం" అనే పదం ద్వారా ప్రభుత్వ ఖజానాపై ఉన్న భారాన్ని సూచించినా, ఉద్యోగుల వేతనాలు కూడా ఆ వ్యయ పరిధిలోకి వస్తాయని అర్థమవుతుంది. ఇది ఉద్యోగుల్లో కొంత నిరాశను కలిగించే విధంగాఉంది. ఇక్కడ గమనించాల్సినవిషయం ఏమిటంటే, అనుత్పాదక వ్యయం పెరగడానికి ఉద్యోగుల వేతనాలు కారణం కావు. ప్రభుత్వాలు ప్రజల ఆకర్షణ కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన ఉచిత పథకాలు, అనేక సబ్సిడీలు, ఎన్నికల సమయంలో ఇచ్చే వాగ్దానాలే ప్రధాన కారణాలు. ఈ పథకాల వలన రాష్ట్ర ఖజానాపై తీవ్రమైన ఆర్థికభారం పడుతుంది. కానీ ఈ భారాన్ని ఉద్యోగుల వేతనాలపై మోపడం తగదు.

ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను రోజూ సజావుగా నడిపే బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఆదాయపన్నులు, రవాణా, పౌర సరఫరాలు వంటి ప్రతి రంగంలో ఉద్యోగులే కీలకంగా ఉన్నారు. వీరి సేవలు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం స్థంభిస్తుంది. కాబట్టి వీరిని అనుత్పాదక వ్యయానికి ప్రతీకలుగా చూపించడం తప్పు. అదే సమయంలో, ప్రజా ప్రతినిధులకు ఇవ్వబడే భారీ వేతనాలు, అలవెన్సులు, ప్రభుత్వ కార్పొరేషన్లలో నియమించబడే చైర్మన్ పదవులు, వివిధ బోర్డులలో ఇచ్చే నియా మకాలు ఇవన్నీ కూడా ప్రభుత్వానికి ఆర్థికభారమే. అయితే వీటిపై ఎప్పుడూ ప్రశ్నలు తక్కువగానే వస్తాయి. ఉద్యోగుల వేతనాల విషయంలో మాత్రం పెద్ద, వ్యాఖ్యలువస్తుంటాయి. ఇది సమతుల్యమైన ధోరణి కాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలంటే ఉచిత పథకాల పునర్విమర్శ, రాజకీయ నియామకాల నియంత్రణ వంటి సంస్కరణలు అవసరం. ఉద్యోగుల వేతనాలను తగ్గించడం, బకాయిల చెల్లింపులను వాయిదా వేయడం వంటివి సరైన పరిష్కారాలు కావు. ప్రభుత్వం ఉద్యోగులకు సరైన వేతనాలు, సకాలంలో కరువు భత్యాలు, పెండింగు బకాయిల చెల్లింపులు చేస్తే వారిలో నిబద్ధత పెరుగుతుంది. సంతోషంగా పనిచేసే ఉద్యోగులు ప్రభుత్వానికి శక్తివంతమైన బలం. మెరుగైన వేతనాలు ఉంటే అవినీతి అవకాశాలు తగ్గి, ప్రజా సేవలు సమర్థవంతంగా అందుతాయి. తక్కువ వేతనాలు, ఆలస్యమైన చెల్లింపులు ఉద్యోగుల్లో నిరుత్సాహాన్ని కలిగించి, వారి పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఇది చివరికి ప్రజలకే నష్టంగా మారుతుంది. అందు వల్ల ఉద్యోగుల సమస్యలను చిన్నవిగా చూడకూడదు. రాష్ట్ర అభివృద్ధి అంటే కేవలం కాంక్రీట్ నిర్మాణాలు, రహదారులు, భవనాలు కాదు. ప్రభుత్వ సేవల నాణ్యత కూడా అభివృద్ధిలో భాగమే. ఆ నాణ్యతను నిలబెట్టేది ఉద్యోగులే. వారిని గౌరవించడం, వారిపై నమ్మకం ఉంచడం ప్రభుత్వ బాధ్యత.

తరిగోపుల నారాయణస్వామి
9490738499

## నవరాత్రి నుండి దీపావళి వరకు టాటా మోటార్స్ 1 లక్షకు పైగా కార్ల అమ్మకం

"నవరాత్రి నుండి దీపావళి వరకు 30 రోజుల కాలంలో, మేము 1 లక్షకు పైగా వాహన డెలివరీలతో ఒక మైలురాయి మైలురాయిని సాధించామని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఈఓ శైలేష్ చంద్ర అన్నారు. , ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే బలమైన 33% వృద్ధిని ప్రతిబింబిస్తుంది. మా ఎస్‌యువిలు ఈ ఊపును కొనసాగిస్తున్నాయి - నెక్సాన్ (సెప్టెంబర్ 2025లో భారతదేశంలో నంబర్ 1 అమ్ముడైన కారు) 38,000 కంటే ఎక్కువ రిటైల్‌లను నమోదు చేసింది, ఇది ఆకట్టుకునే 73% వృద్ధిని సాధించింది, అయితే పంచ్ 32,000 యూనిట్లను సాధించి, సంవత్సరానికి 29% వృద్ధిని సాధించింది. మా ఈవీ పోర్ట్‌ఫోలియో కూడా బలమైన ట్రాక్షన్‌ను చూపించింది, ఈ కాలంలో 10,000 కంటే ఎక్కువ ఈవీలు రిటైల్ చేయబడ్డాయి, ఇది 37% వృద్ధిని సూచిస్తుంది. కార్లు మరియు ఎస్‌యువిల యొక్క మా పూర్తి పోర్ట్‌ఫోలియో ఈ పెరుగుదలకు మరింత మద్దతు ఇచ్చింది, ఈ కీలకమైన పండుగ విండోలో ఉత్పత్తి నాయకత్వం, మార్కెట్ ఔచిత్యం మరియు డెలివరీ ఎక్సలెన్స్ పట్ల మా వ్యూహాత్మక నిబద్ధతను బలోపేతం చేసింది. ఇంకా, ఈ పనితీరు మిగిలిన ఆర్థిక సంవత్సరానికి, ముఖ్యంగా ఈ ఉత్తేజకరమైన కొత్త లాంచ్‌లకు మేము సిద్ధమవుతున్నప్పుడు, టోన్‌ను సెట్ చేస్తుందని మేము విశ్వసిస్తున్నాము. "సంవత్సరం, నిరంతర కస్టమర్ ఉత్సాహంతో అనుబంధం కలిగి ఉంది." అని వివరించారు.

కార్లు, ఎస్‌యువిలతో కూడిన టాటా మోటార్స్ పూర్తి పోర్ట్‌ఫోలియో ఈ విజయానికి బలమైన మద్దతుగా నిలిచింది. పండుగ సీజన్‌లో ఉత్పత్తి నాణ్యత, మార్కెట్ అవసరాల పట్ల అవగాహన, డెలివరీలో అత్యుత్తమత పట్ల కంపెనీ కట్టుబాటును ఇది స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. టాటా మోటార్స్ వచ్చే ఆర్థిక సంవత్సరానికి తమ వ్యూహాలను ఈ ఫలితాల ఆధారంగా మరింత బలోపేతం చేయనున్నట్లు స్పష్టం చేసింది.



## దీపికా-రణవీర్ జంటకు అబుదాబి బ్రాండ్ గౌరవం



బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొనేను అబుదాబి సంస్కృతి, సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేసే ప్రయత్నంలో భాగంగా బ్రాండ్ అంబాసడర్‌గా ప్రకటించారు. ఇప్పటికే 2023 నుంచి అబుదాబి బ్రాండ్ అంబాసడర్‌గా ఉన్న ఆమె భర్త రణవీర్ సింగ్‌తో కలిసి, ఈ జంట ఒకేసారి అబుదాబికి ప్రాతినిధ్యం వహిస్తున్న తొలి బాలీవుడ్ జంటగా నిలిచారు. ఈ ఇద్దరూ కలిసి అబుదాబిలోని సాంస్కృతిక, కుటుంబానికి అనువైన ఆకర్షణలు, రుచికరమైన అనుభవాలను ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు.దీపికా తన ప్రయాణాన్ని ప్రపంచంతో పంచుకుంటూ, అబుదాబి అనేది అందరికీ అనుభూతి చెందేలా ఉండే ప్రదేశంగా చాటేందుకు ముందుకొస్తున్నారు. దీపావళి వంటి ఉత్సవాలను కలిపిన ప్రామోషన్లలో ఆమె కనిపించనున్నారు. అరేబియన్ గల్ఫ్ ఒడ్డున విరాజిల్లే ఈ నగరంలో మంగళవారం ఆహ్లాదకరమైన ప్రకృతి వనాలు, ఉత్సాహభరితమైన అడ్వెంచర్‌లు, ఆతిథ్య సాంప్రదాయాలు ప్రేక్షకులకు పరిచయం కానున్నాయి.

## డీసీబీ బ్యాంక్ లాభం 18 శాతం పెరిగింది

డీసీబీ బ్యాంక్ సెప్టెంబర్ 30, 2025తో ముగిసిన రెండవ త్రైమాసికానికి రూ.184 కోట్లు నికర లాభాన్ని సాధించింది. ఇది గత సంవత్సరం ఇదే కాలంలో వచ్చిన రూ.155 కోట్ల లాభంతో పోలిస్తే 18 శాతం పెరుగుదల. బ్యాంక్‌కు ఉద్ధరణలు 19 శాతం పెరిగాయి. మోర్గేజ్, సహఖాతాలుగా, నిర్మాణ రుణాలు, వ్యవసాయ రంగాల్లో వృద్ధి కొనసాగింది. డిపాజిట్లు కూడా 19 శాతం పెరిగాయి. స్థూల ఎన్పిఏ 2.91 శాతంగా, నికర ఎన్పిఏ 1.21 శాతంగా నమోదయ్యాయి.బ్యాంక్ మూలధన పరిపూరణ నిష్పత్తి 16.41 శాతంగా ఉండగా, టియర్-1 మూలధనం 13.97 శాతం ఉంది. ఆపరేటింగ్ ఖర్చులు తగ్గుతూ ఉండటంతో, ఆదాయం మెరుగుపడుతోంది. డిపాజిట్లపై వడ్డీ ఖర్చులు తగ్గిన నేపథ్యంలో నికర వడ్డీ మార్జిన్ మెరుగైంది. పునరుద్ధరణలు మరియు వసూలీలలో పురోగతి కారణంగా క్రెడిట్ ఖర్చులు తక్కువయ్యాయి. బ్యాంక్ నూతన సాంకేతికతను వినియోగిస్తూ, ఉద్యోగుల ఉత్పాదకతను మెరుగుపరుస్తూ స్థిరమైన ఆర్థిక పురోగతికి దారితీస్తోంది.

## భారతదేశపు తొలి డాటా సెంటర్ ఐపిఓ దాఖలు




సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ రూ.3,700 కోట్ల విలువైన ఐపిఓ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డిఆర్‌హెచ్‌పిను దాఖలు చేసింది. ఇందులో రూ.2,500 కోట్ల విలువైన ఫ్రెష్ ఇష్యూకు తో పాటు, రూ.1,200 కోట్ల విలువైన షేర్లను కోటక్ గ్రూప్ ఫండ్లు అమ్మకానికి ఉంచుతున్నాయి. ప్రీ-ఐపిఓ ప్లేస్‌మెంట్ ద్వారా రూ.500 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది. ఈ నిధులను చెన్నై, నవి ముంబయిలో ఉన్న డాటా సెంటర్ నిర్మాణ ఖర్చులకు, కొంత మొత్తాన్ని రుణాల తీర్చిదీరుకు ఉపయోగించనున్నారు.సిఫీ గ్రూప్‌కు చెందిన ఈ సంస్థ దేశవ్యాప్తంగా 6 నగరాల్లో 14 డాటా సెంటర్‌లను నిర్వహిస్తోంది. 188.04 మెగావాట్ల ఐటీ శక్తితో, 15.26% మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఎఐ వర్క్‌లోడ్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సదుపాయాలు, నీవిడియా నుంచి గుర్తింపు పొందిన టెక్నాలజీలు కలిగి ఉన్నాయి. కంపెనీ ఆదాయం రూ.1,021 కోట్ల నుంచి రూ.1,428 కోట్లకు, ఈబిటిడీఏ రూ.412 కోట్ల నుంచి రూ.634 కోట్లకు పెరిగింది. డిజిటల్ మౌలిక సదుపాయాల పెరుగుతున్న డిమాండ్ మధ్య, కంపెనీ విస్తరణ లక్ష్యాలతో ముందుకెళ్తోంది.

## తవ్వకానికి ముందు థింక్ గ్యాస్ హెచ్చరిక జారీ



విందావురం బైపాస్ వద్ద అనుమతి లేకుండా డ్రెయినేజ్ పనుల కోసం జెసిబి తవ్వకాల సమయంలో థింక్ గ్యాస్ నిక్షేపించిన గ్యాస్ పైప్‌లైన్ దెబ్బతింది. ఈ ఘటనకు వెంటనే స్పందించిన ఎమర్జెన్సీ టీం, ప్రమాద స్థలాన్ని యథాశీఘ్రం వేరుచేసి, పట్టణ గ్యాస్ సరఫరాను త్వరితంగా పునరుద్ధరించింది. ప్రజల భద్రతను కాపాడడంలో సంస్థ చురుకుగా వ్యవహరించింది.శ్రీ సత్య సాయి జిల్లాలో థింక్ గ్యాస్ మెరుగైన పైప్‌లైన్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసింది. తవ్వకానికి ముందు సమాచారం ఇవ్వాలన్న స్పష్టమైన హెచ్చరికలు ఉన్నా, కన్ట్రాక్టర్ థింక్ గ్యాస్కు సమాచారం ఇవ్వకుండా పని ప్రారంభించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, తవ్వకానికి ముందు 'తవ్వే ముందు డయల్ చేయండి' నంబరుకు సమాచారం ఇవ్వాలి. ఈ నిర్లక్ష్యానికి థింక్ గ్యాస్ అధికార ఫిర్యాదు చేసినట్టు తెలిపింది. ఇలాంటి పనులు ఐపిసి సెక్షన్లు 285, 336 ప్రకారం గరిష్టంగా 3 ఏళ్ల జైలుశిక్ష మరియు ₹25 కోట్ల వరకు జరిమానా విధించే నేరంగా పరిగణించబడతాయి. కాంట్రాక్టర్లు మరియు వ్యక్తులు తవ్వకానికి ముందు 1800 5727 105 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని థింక్ గ్యాస్ విజ్ఞప్తి చేస్తోంది.

## తుర్కిష్ గోల్ఫ్ కప్ ముంబయిలో విజయవంతం




ప్రపంచ ప్రఖ్యాత కార్పొరేట్ గోల్ఫ్ టోర్నమెంట్ అయిన తుర్కిష్ ఎయిర్‌లైన్స్ వరల్డ్ గోల్ఫ్ కప్ 10వ ఎడిషన్ 2025 అక్టోబర్ 17న ముంబయిలో విల్లింగ్డన్ స్పోర్ట్స్ క్లబ్ వద్ద ఘనంగా నిర్వహించబడింది. 83 దేశాల్లో 130 టోర్నమెంట్లలో 10,000 మంది ఆటగాళ్లను కలిపే ఈ సిరీస్‌లో ఇది 114వ టోర్నీ. ముంబయికి చెందిన పార్థ్ చోక్షీ 45 పాయింట్లతో విజేతగా నిలిచారు. ఆయన టర్కీలో జరిగే గ్రాండ్ ఫైనల్స్‌లో నగరాన్ని ప్రతినిధించనున్నారు.రన్నరప్ గా మనోజ్ మయానీ, మూడవ స్థానం రాణి గోయెంకా దక్కించుకున్నారు. "క్లోజెస్ట్ టు ది పిన్" పురస్కారం పురుషుల్లో అవిజిత్ సింగ్, మహిళలలో రాణి గోయెంకా గెలుచుకున్నారు. అత్యుత్తమ స్కోరు (గ్రాస్ అవార్డు) అమిష్ జైతా స్కోరు 68తో గెలుచుకున్నారు. విజేతలు టర్కీకి టర్కిష్ ఎయిర్‌లైన్ బిజినెస్ క్లాస్ ద్వారా ప్రయాణిస్తారు. తుర్కిష్ ఎయిర్‌లైన్స్ జీఎం ఫాతిహ్ కారకోచ్ ఈ విజయాన్ని శుభాకాంక్షిస్తూ, టుర్నమెంట్ విజయవంతం కావడానికి తోడ్పడిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా ఆర్‌బిఎల్ బ్యాంక్ 8 కొత్త శాఖలు ప్రారంభించింది

ధనత్రయోదశి సందర్భంగా, ఆర్‌బిఎల్ బ్యాంక్ దేశవ్యాప్తంగా 8 కొత్త శాఖలను ప్రారంభించినట్లు ముంబయిలోని ప్రధాన కార్యాలయం అక్టోబర్ 21, 2025న ప్రకటించింది. కొత్త శాఖలు అహ్మదాబాద్, సూరత్, ఉత్తరప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో ప్రారంభమయ్యాయి. దీని ద్వారా బ్యాంక్ మొత్తం దేశవ్యాప్తంగా 1,918 కార్యాలయాలతో కార్యకలాపాలను విస్తరించుకుంది, ఇందులో 571 రిటైల్ బ్రాంచ్‌లు మరియు 1,347 బి.సి. శాఖలు %‌ఽ% బ్యాంకింగ్ ఔట్‌లెట్లు ఉన్నాయి.ఆర్‌బిఎల్ బ్యాంక్ 7.3 మిలియన్ల కస్టమర్లకు రిటైల్ మరియు హోల్‌సేల్ సేవలను అందిస్తోంది. కొత్త శాఖల ద్వారా సేవింగ్స్ ఖాతాలు, లోన్లు, క్రెడిట్ కార్డులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు మరియు డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఆర్‌బిఎల్ బ్యాంక్ బ్రాంచ్ బ్యాం వినియోగదారులకు అనుకూలమైన సేవలు, డిజిటల్ పరిష్కారాలతో అధునాతన అనుభవం కల్పించడమే మా లక్ష్యం" అని అన్నారు.



## మూరత్ మెరుపుల్లేవ్.. ఫ్లాట్‌గా సూచీలు

ముంబయి: దీపావళి సందర్భంగా స్టాక్ ఎక్స్ఛేంజీలు 'మూరత్ ట్రేడింగ్ 'పేరిట ఏటా ప్రత్యేక సెషన్ నిర్వహిస్తుంటాయి. మంగళవారం కూడా సంవత్ 2082 పేరుతో గంట పాటు మూరత్ ట్రేడింగ్ జరిగింది. అయితే, ఈసారి మార్కెట్లలో పెద్దగా మెరుపులు కన్పించలేదు. ఈ ప్రత్యేక సెషన్‌లో సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. సెన్సెక్స్ 62 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 25,850 మార్క్ పైన స్థిరపడింది.

మంగళవారం మధ్యాహ్నం 1.45 గంటలకు మూరత్ ట్రేడింగ్ ప్రారంభమైంది. ఆరంభంలో సూచీలు ఉత్సాహంగానే కన్పించాయి. సెన్సెక్స్ 270 పాయింట్లకు పైగా ఎగబాకగా.. నిఫ్టీ 25,900 మార్క్ దాటి ట్రేడ్ అయ్యింది. అయితే, ఆ జోరు ఆద్యంతం కొనసాగలేదు. చివర్లో సూచీలు ఒత్తిడికి గురై స్వల్ప లాభాలకు పరిమితమయ్యాయి. నేటి ప్రత్యేక సెషన్‌లో సెన్సెక్స్ 62.97 పాయింట్ల లాభంతో 84,426.34 వద్ద, నిఫ్టీ 25.45 పాయింట్ల లాభంతో 25,868.60 వద్ద ముగిశాయి. సిప్లా, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, గ్రాసిమ్ షేర్లు రాణించగా.. కొటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఏషియన్ పెయింట్స్ నష్టపోయాయి. లోహ, మీడియా, టెలికాం సూచీలు 0.3శాతం మేర పెరిగాయి.

దీపావళి పండగ వేళ పెట్టుబడులు పెట్టడాన్ని మదుపర్లు శుభప్రదంగా భావిస్తారు. దివ్వెల పండగ రోజు ఏదైనా పని ప్రారంభిస్తే విజయం వరిస్తుందన్నది వారి విశ్వాసం. స్టాక్ మార్కెట్‌లో ఈ పర్వదినం రోజు ట్రేడింగ్ చేస్తే.. ఇక ఆ ఏడాది దీపావళి వరకు లాభాల పంట పండుతుందని చాలా మంది భావిస్తారు. ఆ నమ్మకంతోనే చాలా మంది మూరత్ ట్రేడింగ్‌లో పాల్గొనేందుకు మక్కువ చూపుతుంటారు. మంగళవారం సాధారణ మార్కెట్ ఉండదు. దీపావళి బలిప్రతిపద కారణంగా బుధవారం మార్కెట్లకు పూర్తిగా సెలవు. అంటే మళ్లీ మార్కెట్ తెరుచుకునేది గురువారమే.



## 'నీవే నా తొలి ప్రేమ' తెలుగు ఆల్బమ్ సాంగ్స్ లాంచ్..



ప్రేమ, విరహం వంటి సున్నితమైన అంశాలతో యువతరాన్ని లక్ష్యంగా చేసుకొని రూపొందించిన అద్భుతమైన ప్రైవేట్ మ్యూజికల్ ఆల్బమ్ తెలుగు వెర్షన్ "నీవే నా తొలి ప్రేమ" ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. 'లవ్ అండ్ బ్రేకప్' అనే థీమ్‌తో, హృదయాన్ని హత్తుకునేలా ఈ ఆల్బమ్ రూపొందించిన ఈ టీమ్ సాంగ్స్‌ను ప్రముఖ దైరెక్టర్, తెలుగుసినిమా డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ తోపాటు ప్రముఖ సినీ సంగీత దర్శకులు భోలే షావాలి వేర్వేరుగా ఆవిష్కరించారు.

ప్రముఖ దైరెక్టర్, తెలుగుసినిమా డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ.."వెన్ ల్యాక్స్ టీమ్ అంతా చాలాబాగా వర్క్ చేసింది. పెద్ద సినిమాల్లో పాటల్లా ఎంతో క్వాలిటీతో చేశారు. ముఖ్యంగా ఈ పాటలు యువతతోపాటు అన్ని వయసులవారిని ఆకట్టుకునేలా ఉన్నాయి" అని అన్నారు. ఈ సందర్భంగా సంగీత దర్శకులు భోలే షావాలి మాట్లాడుతూ, "యూత్‌కు కనెక్ట్ అయ్యే మంచి మ్యూజిక్, ఎమోషనల్ కంటెంట్‌తో ఈ ఆల్బమ్ రూపొందించడం చాలా సంతోషకరం. ఈ పాటల్లో మంచి లవ్ స్టోరీ ఫీల్ ఉంది. "వెన్ ల్యాక్స్ ప్రొడక్షన్స్" అండ్ వెన్ ల్యాక్స్ మ్యూజిక్స్ పతాకంపై నిర్మించిన ఈ పాటలు కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తాయి. యువ ప్రతిభను ప్రోత్సహించిన నిర్మాతలకు, దర్శకుడికి నా అభినందనలు," అని భోలే షావాలి అన్నారు. ఈ ఆల్బమ్‌లో యంగ్ టాలెంటెడ్ ఆర్టిస్టులు హరీష్ దాచేపల్లి, సాయి నీరజ ప్రధాన పాత్రల్లో నటించారు. జగదీష్ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా లవర్ పాత్రలో హరీష్ దాచేపల్లి నటన, భావోద్వేగాలను పలికించిన తీరు ఎంతో సహజంగా, హృదయానికి హత్తుకునేలా ఉందని యూనిట్ సభ్యులు తెలిపారు.

## ఆధ్వర్యంలో కేంద్ర మినిస్టీ ఆఫ్ టెక్స్‌టైల్స్

### 24 నుంచి 'హైదరాబాద్ శారీ ఫెస్టివల్'-వారం రోజులు భారతీయ చేనేత పండుగ-ఆకట్టుకోనున్న సంప్రదాయ చీరల కలెక్షన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వ నేషనల్ డిజైన్ సెంటర్, డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండ్‌లూమ్స్), టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ మద్దతుతో భారతీయ చేనేత కళా వైభవానికి హైదరాబాద్ మరోసారి వేదిక కానుంది. రంగు రంగుల చేనేత చీరలతో నగరం కళకళలాడనుంది. ఈ అద్భుత కళాత్మక ప్రదర్శన ఈనెల 24 నుంచి 30వ తేదీ వరకు ఆమీర్‌పేట్‌లోని కమ్మ సంఘం ప్రాంగణంలో జరుగనుంది. వారం పాటు జరిగే ఈ ఉత్సవం ప్రతి రోజు ఉదయం 11 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 62 మంది చేనేత కళాకారులు, 13 మంది హ్యాండీక్రాఫ్ట్ కళాకారులు తమ కళాత్మకతను ప్రదర్శించనున్నారు. ఈ ఉత్సవంలో దేశ నలుమూలల నుంచి తెచ్చిన సంప్రదాయ చీరల కలెక్షన్ ఆకట్టుకోనుంది. ఇది దేశంలోని ప్రాంతీయ చేనేత సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. తెలంగాణ నుంచి హ్యాండ్‌లూమ్ టీజీ సిల్క్ చీరలు అలాగే పోచంపల్లి ఇకత్ కాటన్, సిల్క్ చీరలు ,ఆంధ్రప్రదేశ్ నుంచి కాటన్ బుట్టా, కలంకారీ చీరలు, ఉత్తరప్రదేశ్ నుంచి బెనారస్ చీరలు,ఛత్తీస్‌గఢ్ నుంచి కోసా చీరలు, గుజరాత్ నుంచి పటోలా చీరలు, బిహార్ నుంచి భగల్పూర్ సిల్క్ చీరలు, ఒడిశా నుంచి ఇకాట్ చీరలు, మధ్యప్రదేశ్ నుంచి చందేరీ చీరలు, మహారాష్ట్ర నుంచి పైఠాణీ చీరలు, ఝార ండ్ నుంచి తు-స్సర్ సిల్క్ చీరలు, రాజస్థాన్ నుంచి కోటా డోరియా చీరలు ఈ ప్రదర్శనలో ఉంటాయి. ప్రతి చీర భారతీయ చేనేత వారసత్వంలోని కళాత్మకత, సంప్రదాయం, సాంస్కృతిక సంపదను ప్రతిబింబించనుంది. హైదరాబాద్ శారీ ఫెస్టివల్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదు. ఇది ఒక సాంస్కృతిక పరస్పర మాధ్యమం. సందర్శకులు నేరుగా చేనేత కళాకారులతో మాట్లాడి, వీటి సౌందర్యాన్ని అర్థం చేసుకునే అవకాశం కలదు. సంప్రదాయ డిజైన్‌లు, సూక్ష్మ నేత పద్ధతులు, ప్రాంతీయ ప్రత్యేకతలు తెలుసుకోవచ్చు. చేనేత చీరలను ప్రోత్సహించడం, కళాకారులకు మార్కెట్ అవకాశాలు కల్పించడం, ఫ్యాషన్‌పై అవగాహన కల్పించడం ఈ ప్రదర్శన ప్రధాన లక్ష్యం గా ఏర్పాటు చేస్తున్నారు.



## పసిడి, వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి



హైదరాబాద్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు ఒక్కరోజే భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,000 పెరిగి రూ.1,34,500గా నమోదైంది. ఇదే సమయంలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,21,000గా ఉంది. వెండి ధర కూడా కిలోకి రూ.4,000 పెరిగి రూ.1,71,200కి చేరుకుంది. గత వారంలో వెండి ధర రూ.1.85 లక్షల వరకు పెరిగినప్పటికీ తరువాత కొంత తగ్గింది. అయితే మళ్లీ డిమాండ్ పెరగడంతో ధరలు మరోసారి వేగంగా పెరుగుతున్నాయి.అంతర్జాతీయ స్థాయిలో బంగారం ఔన్సు ధర డాలర్లలో రూ.4,335 పలుకుతుండగా, వెండి ఔన్సు ధర డాలర్లలో 51 దాటింది. అంతర్జాతీయ విపణిలో అనేక ఆర్థిక, భౌగోళిక పరిణామాలు బంగారం ధరల పెరుగుదలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గుదల వంటి అంశాలు బంగారంపై మదుపరుల ఆసక్తిని పెంచుతున్నాయి.

ఈటీఎఫ్‌లు, కమోడిటీ ఎక్స్ఛేంజీలలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెరుగుతున్నాయి. పలు దేశాల కేంద్ర బ్యాంకులు పెద్దఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది అంతర్జాతీయ స్థాయిలో పసిడి ధరలను మరింత ఎగబాకేలా చేస్తోంది. బంగారం భద్రతా పెట్టుబడిగా మారుతోంది.

ఇక వచ్చే నెలల్లో పెళ్లిళ్ల సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో బంగారం కొనుగోళ్లు పెరగనున్నాయి. ఫలితంగా ధరలు మరింత పెరిగే అవకాశముంది. డిసెంబరు వరకు వెండి ధరలు స్థిరంగా ఉండే అవకాశమున్నా, గిరాకీ పెరిగితే వాటిలో కూడా మరోసారి పెరుగుదల ఆశించవచ్చు.బంగారం, వెండి ధరల పెరుగుదల సామాన్య ప్రజలకు బడ్జెట్‌పైన భారంగా మారుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, నిమ్న మధ్యతరగతి వర్గాలకు పెళ్లిళ్లు, పండుగల సమయంలో ఆభరణాల కొనుగోలు భారం కావచ్చు. ఒక్కరోజులోనే వేల రూపాయల పెరుగుదల చూస్తే, కొనుగోలు దూరంగా పెడుతున్నారు. దీంతో చిన్నపాటి ఆభరణాల దుకాణాల్లో కొనుగోలు మందగిస్తోంది. అయితే, ఈ ధరలు ఇంకా పెరగొచ్చన్న అంచనాల నేపథ్యంలో కొంతమంది ముందుగానే బంగారం కొనుగోలు చేయాలని చూస్తున్నారు.

మరోవైపు, పసిడి ధరల పెరుగుదల దేశ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపించనుంది. ఆభరణ పరిశ్రమపై పెరుగుతున్న ధరలు ఒత్తిడి పెంచుతాయి. ఆభరణ వ్యాపారులు స్టాక్ నిల్వలు తగ్గిస్తూ, డిమాండ్‌ను గమనిస్తూ కొనుగోళ్లలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మదుపరులు మాత్రం దీర్ఘకాలిక లాభాల కోసం బంగారంలో పెట్టుబడులు పెంచుతున్నారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ధరలు త్వరగా తగ్గే

## ట్రంప్‌కు ఊహించని షాక్!

### సుంకాలు పెంచినా.. భారీగా పెరుగుతున్న భారతీయ ఎగుమతులు!

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా అనేక భారతీయ ఉత్పత్తులపై 50 శాతం భారీ సుంకాన్ని విధించినప్పుడు, భారతదేశ ఎగుమతులు పెద్ద ఎదురుదెబ్బను ఎదుర్కొనే అవకాశం కనిపించింది. వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, తోలు, సముద్ర ఉత్పత్తులు వంటి శ్రమ-ఆధారిత రంగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అంతా అనుకున్నారు. అమెరికా భారతదేశానికి అతిపెద్ద ఎగుమతి మార్కెట్, అక్కడి నుండి ఆర్డర్లు తగ్గడం ప్రారంభించినప్పుడు, ఆందోళన పెరిగింది. కానీ ఇప్పుడు పరిస్థితి మరోలా కనిపిస్తోంది. భారత్ ఈ సవాలును వ్యూహాత్మక ఆలోచన, జ్ఞానంతో ఎదుర్కొంది. ప్రభుత్వం, పరిశ్రమలు ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను అన్వేషించడానికి, అనేక దేశాలతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి కలిసి పనిచేశాయి. సానుకూల ఫలితాలు ఇప్పుడు వెలువడటం ప్రారంభించాయి.సుంకాలు అమలు చేసిన తర్వాత అమెరికాకు భారత ఎగుమతులు తగ్గాయి. మే 2025లో 8.8 బిలియన్ డాలర్ల విలువైన అమెరికాకు ఎగుమతులు సెప్టెంబర్ 2025 నాటికి 5.5 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇది నాలుగు నెలల్లో 37.5 శాతం తగ్గుదలను సూచిస్తుంది. అయితే సానుకూల విషయం ఏమిటంటే ఇతర దేశాలకు ఎగుమతులు పెరిగాయి, ఇది ఈ నష్టాన్ని భర్తీ చేసింది.

**కొత్త మార్కెటింగ్ వ్యూహం**

భారతదేశం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని ఇతర దేశాల వైపు మొగ్గు చూపింది. స్పెయిన్, యుఎఇ, చైనా, బంగ్లాదేశ్ వంటి దేశాలకు ఎగుమతులు గణనీయమైన వృద్ధిని సాధించాయి. ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికా వంటి కొత్త మార్కెట్లకు ఎగుమతులు విస్తరించబడ్డాయి, ఇది వాణిజ్య వైవిధ్యీకరణ విధానానికి ప్రధాన ఉదాహరణ.

**భారీ లాభాలు**

సెప్టెంబర్ 2025లో అనేక ఉత్పత్తుల ఎగుమతులు బాగా పెరిగాయి. ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 50 శాతం కంటే ఎక్కువ పెరిగాయి. బియ్యం ఎగుమతులు కూడా 33 శాతం పెరిగి దాదాపు 925 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గతంలో ఎక్కువగా నష్టపోతాయని భావించిన సముద్ర ఉత్పత్తులు కూడా 23 శాతం పెరిగి 781 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. రత్నాలు, ఆభరణాల ఎగుమతులు కూడా స్వల్పంగా పెరిగాయి. మె-ుత్తంమీద భారతదేశం సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుందని, అనేక రంగాలను తిరిగి ట్రాక్‌లోకి తీసుకువచ్చిందని ఇది చూపిస్తుంది.

**భారత్‌పై ఐఎంఎఫ్ ప్రశంసలు..**

అంతర్జాతీయ ద్రవ్య నిధి కూడా భారత్ బలాన్ని గుర్తించింది. భారతదేశ జిడిపి వృద్ధి 2026 ఆర్థిక సంవత్సరంలో 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగవంతమైనది. ఇది భారతదేశం తన దేశీయ డిమాండ్, వైవిధ్యభరితమైన వ్యూహం ద్వారా షాక్‌లను తట్టుకునే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది.

**24 దేశాలలో ఎగుమతుల్లో వృద్ధి**

ప్రభుత్వ డేటా ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో భారతదేశం 24



దేశాలకు ఎగుమతులను పెంచింది. కొరియా, జర్మనీ, యుఎఇ, రష్యా, కెనడా, బ్రెజిల్, ఇటలీ, థాయిలాండ్ వంటి దేశాలకు ఎగుమతులు పెరిగాయి. ఈ దేశాలు భారతదేశ మొత్తం ఎగుమతుల్లో దాదాపు 59 శాతం వాటా కలిగి ఉన్నాయి, ఇది మార్కెట్ వైవిధ్యీకరణ విజయాన్ని ప్రదర్శిస్తుంది.

## లెక్సస్ ఎల్ఎమ్ 350హెచ్ అతి విలాసవంతమైన ప్రయాణానికి ప్రారంభం



లెక్సస్ ఇండియా తన కొత్త ఫ్లాగ్‌షిప్ వాహనం ఎల్ఎమ్ 350హెచ్‌ను బెంగళూరులో అక్టోబర్ 2025లో ఆవిష్కరించింది. ఈ అతి విలాసవంతమైన వాహనం భారత మార్కెట్లో అద్భుత స్పందన పొందుతోంది. విశేషంగా డిజైన్, సౌకర్యం, మరియు విశ్రాంతికి ప్రాధాన్యత ఇచ్చిన ఈ మోడల్, ఫస్ట్-క్లాస్ ప్రయాణానికి కొత్త ప్రమాణాలను స్థాపిస్తోంది. అభివృద్ధి చెందిన ఫీచర్లతో కూడిన ఈ వాహనం సౌఖ్యంతో కూడిన ప్రయాణ అనుభూతిని అందిస్తుంది.ఎల్ఎమ్ 350హెచ్లో ఉన్న ప్రధాన విశేషాలు ు పర్యావరణ అనుకూలమైన ఇ20 ఇంజిన్, వెనుకవైపు పవర్ స్లైడింగ్ డోర్ స్విచ్, ఆటో డిమ్మింగ్ సైడ్ మిర్రర్స్, కొత్త రియర్ కన్సోల్ ట్రే వంటివి ు ప్రయాణికులకు అధిక సౌకర్యం కలిగించేలా రూపొందించబడ్డాయి. లెక్సస్ ఇండియా అధ్యక్షుడు హికారు ఇకెఉచి ఈ వాహనాన్ని "ప్రైవేట్ లౌంజ్ లాంటి అనుభూతిని కలిగించే మహోత్తర విజయం"గా పేర్కొన్నారు. నేటి నుండి డెలివరీలు ప్రారంభమయ్యాయి, ఇంకా సమాచారం కోసం సమీపంలోని లెక్సస్ గెస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సంప్రదించవచ్చు.

## దీపావళి ముహూర్త ట్రేడింగ్‌కు ఎన్ఎస్ఇ శుభాకాంక్షలు తెలిపింది



అక్టోబర్ 21, 2025న దీపావళి ముహూర్త ట్రేడింగ్ సందర్భంగా ఎన్ఎస్ఇ మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఓ శ్రీ ఆశిష్ కుమార్ చౌహాన్ ప్రత్యేక సందేశాన్ని జారీ చేశారు. ఈ సందర్భం మన ఆర్థిక విలువలు ు నమ్మకం, విజ్ఞానం, శాంతియుత నియమాలు ను గుర్తు చేస్తుందన్నారు. పెట్టుబడి అంటే కేవలం సంపద సృష్టి మాత్రమే కాదు, భారతదేశ ఆర్థిక పురోగతిలో భాగస్వామ్యం కావడం కూడా అని పేర్కొన్నారు.ధనవంతమైన భవిష్యత్తుకు పెట్టుబడిదారుల అవగాహన, సమాచారం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతో అవసరం అని ఆయన హితవు పలికారు. ఎన్ఎస్ఇ పారదర్శకతతో కూడిన, అందరికీ అందుబాటులో ఉన్న మార్కెట్ వాతావరణాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. దీపావళి పండుగ సందర్భంగా కొత్త ప్రారంభాల ఉత్సాహాన్ని జరుపుకుంటూ, విజ్ఞానం మన నిర్ణయాలను మార్గనిర్దేశనం చేసి, తెలివితేటలు మన విజయాన్ని ఆకృతీకరించాలంటూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## మీషో ఐపిఓకు యుడిఆర్‌హెచ్‌పి దాఖలు, వృద్ధికి బలమైన సంకేతం

ఇండియాలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ-కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌లలో ఒకటైన మీషో లిమిటెడ్, సెబీకు తన నవీకరించబడిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ను దాఖలు చేసింది. ఈ ఐపిఓలో ₹4,250 కోట్ల విలువైన ఫ్రెష్ ఇష్యూ తో పాటు 17.56 కోట్ల షేర్లను సేల్ ఆఫర్ ద్వారా విక్రయించనున్నారు. ఈ షేర్లను ప్రొమోటర్లు మరియు ప్రధాన ఇన్వెస్టర్లు అయిన ఎలివేషన్ క్యాపిటల్, పీక్ ఎక్స్.వి పార్ట్‌నర్స్, వై కాంబినేటర్ తదితరులు విక్రయించనున్నారు. వాస్తవిక దశలో మీషో టెక్నాలజీస్ లో పెట్టుబడి, ఎఐ/ఎంఎల్ టీమ్స్ కోసం ఖర్చులు, మార్కెటింగ్, బ్రాండ్ నిర్మాణం, మరియు కొనుగోళ్ల ద్వారా అనుబంధ వ్యాపార అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నారు.ఆర్థిక సంవత్సరం 25లో మీషో దేశంలో అత్యధిక ట్రాన్సాక్ట్ చేసే వినియోగదారులను కలిగిన ఈ-కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌గా నిలిచింది. వార్షికంగా 213 మిలియన్ల యూజర్లు, 1.8 బిలియన్ ఆర్డర్లు, ₹29,988 కోట్ల ఎన్ఎంవి నమోదు చేయడం కంపెనీ వృద్ధిని చూపిస్తోంది. ఆర్థిక సంవత్సరం 23లో నెగటివ్ 2,336 కోట్లు ఉన్న ఫ్రీ క్యాష్ ఫ్లో, ఆర్థిక సంవత్సరం 25లో పాజిటివ్ ₹1,032 కోట్లకు మారింది ు ఇది మీషో యొక్క ఎఫిషియంట్ బిజినెస్ మోడల్‌ను చూపిస్తుంది. ఆర్థిక సంవత్సరం 25లో షాక్ టాక్స్ కారణంగా నికర నష్టం ₹3,942 కోట్లకు చేరినప్పటికీ, రెవెన్యూ, యూజర్ గ్రోత్, మరియు ఎన్ఎంవి వృద్ధితో కంపెనీ స్థిరమైన స్థాయిలో ముందుకు సాగుతోంది. ఆర్థిక సంవత్సరం 26 క్యూ1లోనే 50% ఆర్డర్ గ్రోత్ నమోదు చేయడం విశేషం. మార్కెట్ షేర్ పెంపుతో పాటు, దీర్ఘకాలిక విలువ సృష్టించడంపై కంపెనీ దృష్టి సారిస్తోంది.

## భారత్ లో యూపీఐ ద్వారానే 85 శాతం డిజిటల్ చెల్లింపులు..

### ప్రతి నెలా 20 బిలియన్లకు పైగా ట్రాన్సాక్షన్లు -యుపిఐ తో దేశ డిజిటల్ ఎకానమీలో పెను విప్లవం: ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా



భారత దేశంలో 85 శాతానికి పైగా డిజిటల్ చెల్లింపులు యూపీఐ ద్వారానే డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. యుపిఐ దేశ డిజిటల్ ఎకానమీలో పెను విప్లవమని వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్ సమావేశాల్లో ఆయన తెలిపారు. ప్రతి నెలా 20 బిలియన్లకు పైగా ట్రాన్సాక్షన్లు జరుగుతున్నట్లు వెల్లడించారు. యూపీఐ కేవలం ఆర్థిక సాధనం మాత్రమే కాదు.. సామాజిక, ఆర్థిక సమానత్వానికి సూచిక అనే అభిప్రాయం వ్యక్తం చేశారు. యూపీఐ పరిధి దేశాలు దాటిందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా చెప్పుకొచ్చారు.ఇక, ఇండియాలో డిజిటల్ చెల్లింపు లావాదేవీలు యుపిఐ ద్వారానే కొనసాగుతున్నాయి. యూపీఐ సురక్షితంగా, స్కేలబుల్ గా ఉండే డిజిటల్ పబ్లిక్ ప్లాట్ఫామ్ (డిపిపిలు) విషయంలో దేశం ఒక కేస్ స్టడీగా మారగలదని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. కలుపుకొని వృద్ధి, ఆవిష్కరణలకు డిపిపిలు శక్తివంతమైన ఉత్ప్రేరకంగా మారాయని వెల్లడించారు. త్వరలోనే క్యాష్ లెస్ చెల్లింపులు తీసుకొచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

## 6లక్షల మంది కార్మికుల ఉద్యోగాలకు కోత

### టెక్ దిగ్గజం అమెజాన్ కీలక నిర్ణయం..




ప్రస్తుతం టెక్ ప్రపంచాన్ని ఏఐ శాసిస్తున్న సంగతి తెలిసిందే. ఏ పనిచేసేందుకు అయినా ఏఐని వినియోగిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని పనులకు ఏఐ ఆధారంగా పనిచేసే రోబోటిక్స్ వినియోగిస్తున్నారు. దీంతో ఇప్పటికే లక్షల్లో ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసేసింది. ఇక టెక్ దిగ్గజం అమెజాన్ తమ కంపెనీలో ఏకంగా 6లక్షల కార్మిక ఉద్యోగాల్లో రోబోటిక్స్‌నే నియమించుకోవాలని నిర్ణయం తీసుకుందట. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో అనేక కథనాలు వస్తున్నాయి.వాటి ప్రకారం, అమెజాన్ 2033 నాటికి అమెరికాలో 6లక్షల కంటే ఎక్కువ ఉద్యోగాలను రోబోలతోనే భర్తీ చేయాలని ఆలోచిస్తుంది. తమ కంపెనీ కార్యకలాపాల్లో 75శాతం ఉద్యోగాలను 2027 నాటికి ఆటోమేషన్ ద్వారానే భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుంది. అమెజాన్ గోదాంలు, షిప్పింగ్ కేంద్రాలలో రోబోలను తీసుకురావడం ద్వారా 2025 నుండి 2027 వరకు దాదాపు 12.6 బిలియన్లను ఆదా చేసుకోవచ్చని భావిస్తోంది. ఇప్పటికే అమెజాన్‌లో భారీగా లే ఆఫ్స్ జరిగిన సంగతి తెలిసిందే. సంస్థ తీసుకున్న ఈ నిర్ణయంతో భవిష్యత్‌లో భారీగా ఉద్యోగాల కోత తప్పదని నిపుణులు చెబుతున్నారు.

## టాటా ట్రస్ట్స్ ట్రస్టీగా వేణు శ్రీనివాసన్..

### మెహ్లీ మిస్త్రీ నియామకంపైనే ఫోకస్




టాటా ట్రస్ట్స్ ట్రస్టీగా వేణు శ్రీనివాసన్ పునర్నియమితులయ్యారు. జీవితకాలం ట్రస్టీగా వ్యవహరించేందుకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. టాటా సన్స్ బోర్డులో కొత్త డైరెక్టర్ల నియామకాల అంశంలో టాటా ట్రస్టీలు, మిస్త్రీ కుటుంబానికి మధ్య భిన్నాభిప్రాయాల వేళ ఈ నియామకం చోటుచేసుకుంది. వేణు శ్రీనివాసన్ నియామకం నేపథ్యంలో ఇప్పుడు దృష్టంతా మెహ్లీ మిస్త్రీ పునర్నియామకంపైనే పడింది.శ్రీనివాసన్ పదవీకాలం అక్టోబర్ 23న ముగియనుండడంతో టాటా ట్రస్ట్స్ ఆయన్ను జీవితకాలం కొనసాగేలా ఏకగ్రీవంగా నియామకాన్ని ఆమోదించారని సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అధికారికంగా వ్యాఖ్యానించేందుకు టాటా ట్రస్ట్స్ నిరాకరించింది. మరోవైపు అక్టోబర్ 28న మిస్త్రీ పదవీకాలం ముగియనుంది. ఆయన కొనసాగింపుపై అభిప్రాయ భేదాలు నెలకొన్నాయి. ఇది స్వయంచాలక పునర్నియామకమా, లేక జీవితకాల పదవీ కాలానికి మిగతా ట్రస్టీల ఏకగ్రీవ ఆమోదం అవసరమా అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. టాటా ట్రస్ట్స్‌కు దశాబ్దాల పాటు రతన్ టాటా ఛైర్మన్‌గా వ్యవహరించారు. టాటా ట్రస్ట్స్‌కు, గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్‌కు మధ్య చక్కని సమన్వయం కుదిర్చారు. రతన్ టాటా మరణానంతరం గతేడాది అక్టోబరులో టాటా ట్రస్ట్స్‌కు నోయల్ టాటా ఛైర్మన్‌గా నియమితులయ్యారు. టాటా సన్స్‌లో రతన్ తీసుకున్న ఏ నిర్ణయానికీ ట్రస్టీలు గానీ, నామినీ డైరెక్టర్లు గానీ అడ్డుతగిలిన దాఖలాల్లేవు. నోయల్ చేసే ప్రతి పనినీ ట్రస్టీలు భూతద్దంలో చూడడం మొదలుపెట్టారు. ముఖ్యంగా ఒక ట్రస్టీ అయిన మెహ్లీ మిస్త్రీ కొన్ని నిర్ణయాలను వ్యతిరేకించారు కూడా. టాటా సన్స్‌లో వాటా కలిగిన షాపూర్జీ పల్లోంజీ కుటుంబానికి ఈయనకు అనుబంధం ఉంది. టాటా సన్స్ బోర్డులో కొత్త డైరెక్టర్ల నియామకాల అంశంలో ట్రస్టీల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రస్టీల అంశం చర్చనీయాంశమైంది.



కాలపు అంచులలో ఆకు కొనపై
మంచులా మీ జీవితాన్ని తేలికగా
నృత్యం చేయనివ్వండి.-
రవీంద్రనాథ్ టాగూర్



"ఒక దేశం యొక్క గొప్పతనం దాని ప్రేమ
మరియు త్యాగం యొక్క శాశ్వతమైన
ఆదర్శాలలో ఉంది."
- సరోజిని నాయుడు



"జీవితం అంటే సరైన పనులు
చేయడం మరియు ముందుకు
సాగడం."
- ఆర్.కె. నారాయణ్



# ఆపరేషన్ సిందూర్‌కు రాముడే స్ఫూర్తి



- రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి
- స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపు
- మావోయిస్టులు కనీస సౌకర్యాలు లేని దుస్థితిని తీసుకువచ్చారు
- దేశంలో మావోల ప్రభావం 3 జిల్లాలకే పరిమితమైంది
- సమూలంగా తుడిచి వేసేందుకు దీక్ష బూనాం
- ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ లేఖ

న్యూఢిల్లీ : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు.'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి (%ఖుష్ఘుశ్రీస్త్రుఎ్ వతీతీశీతీ ఘ్మిఎ%) ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం. దేశానికి ఇది ఒక గొప్ప విజయం' అని పేర్కొన్నారు."గతంలో కొన్ని ప్రాంతాల్లో మావోయిస్టులు కనీస సౌకర్యాలు లేని దుస్థితిని తీసుకువచ్చారు. పాఠశాలలు, ఆసుపత్రులను పేల్చివేసి, వైద్యులను కాల్చి చంపిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇప్పుడు మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. కొత్త పాఠశాలలు, ఆస్పత్రులతో చిన్నారులు నూతన భవిష్యత్తును నిర్మించుకుంటారు. ఈ విజయం మొత్తం భద్రతా దళాలదే. దేశంలోని అనేక జిల్లాల్లో ప్రజలు తొలిసారిగా దీపావళిని గర్వంగా, గౌరవంగా నిర్వహించుకుంటున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నా" అని మోదీ పేర్కొన్నారు.

**ప్రస్తుతం 3 జిల్లాల్లోనే మావోయిస్టుల ఉనికి: ప్రధాని మోదీ**

ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు.మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలసిందే. ఇందులో భాగంగా దండకారణ్యాల్లో జరిపిన ఎన్కౌంటర్లలో అగ్రనాయకుల నుంచి అనేక మంది మావోయిస్టులు మరణించారు. ఈ పరిణామాలతో చాలా మంది ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో చేరుతున్నారు.

# ధగధగ మెరిసిపోయిన భారత్

- దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన దీపావళి వేడుకలు
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మోదీ

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా దీపావళి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు. రంగురంగుల దీపాలు, మిఠాయిలతో అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా బాణసంచా కాలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అటు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అనేక భవనాలకు విద్యుత్ దీపాలంకారణతో అలకరించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల నరకాసురుడి దహన కార్యక్రమాలను నిర్వహించారు. పాకిస్థాన్ సరిహద్దుల్లో సైనికులు గ్రామస్థులు, పిల్లలతో కలిసి దీపావళి జరుపుకొన్నారు. తమిళనాడులో ఉదయం నుంచే పిల్లలు బాణాసంచా కాలుస్తున్నారు.

**రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కలిసిన మోదీ :** మరోవైపు దీపావళి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. రాష్ట్రపతి భవన్కు వెళ్లి రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను రాష్ట్రపతి 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ తర్వాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ కుటుంబ సభ్యులు, దిల్లీ సీఎం రేఖా గుప్తా రాష్ట్రపతిని కలిసి దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను సైతం రాష్ట్రపతి షేర్ చేశారు.

**బాలరాముడిని దర్శించుకున్న యోగి ఆదిత్యనాథ్ :** అంతకుముందు గోవాలో నరకాసురిడి దహనంతో దీపాల పండుగను మొదలుపెట్టారు. ఇళ్లను దీపాలు, విద్యుత్ వెలుగు జిలుగులతో అందంగా అలంకరించారు. ఉత్తర్ప్రదేశ్లోని అయోధ్యలో రామమందిరం సహా హనుమాన్ గఢీ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ ఉదయం ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బాలరాముడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కరసేవక్పురంలో ఉన్న గోశాలను సందర్శించి గోవులకు పండ్లు తినిపించారు. అనంతరం అయోధ్య నగరంలో కలియతిరుగుతూ స్థానికులు, పారిశుద్ధ్య కార్మికులకు మిఠాయిలు, పండ్లు అందజేశారు. లఖ్నవూలో పోలీసులు అనాథ పిల్లలతో కలిసి దీపావళి జరుపుకొన్నారు. వారికి మిఠాయిలు, పలు రకాల టపాసులను అందించారు.

**12 క్వింటాళ్ల పూలతో అందంగా అలంకరణ :** ఉత్తరాఖండ్లోని హరిద్వార్లో భక్తులు గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం మానసాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దీపావళి సందర్భంగా కేదార్నాథ్ ఆలయాన్ని 12 క్వింటాళ్ల పూలతో అందంగా అలంకరించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్సింగ్ ధామి ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి స్థానికులకు పండ్లు



అందజేశారు. వారితోనే దీపావళి వేడుకలు జరుపుకొన్నారు.

**పిల్లలతో కలిసి సైనికులు దీపావళి వేడుకలు :** జమ్మూకశ్మీర్లోని తంగ్ధార్ సెక్టార్లో పిల్లలతో కలిసి సైనికులు దీపాలను వెలిగించారు. అనంతరం వారికి మిఠాయిలు అందించారు. పూంచ్ జిల్లాలోని మెంధార్ సెక్టార్లో స్థానికులకు, భద్రతా దళాలు బహుమతులు అందించాయి. మధ్యప్రదేశ్లోని ఉజ్జయినిలో ఉన్న మహాకాళేశ్వర్ ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు చేశారు. దిల్లీలో వీహెచ్పీ నాయకులు పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. తమిళనాడులోని మధురైలో ఉన్న మీనాక్షి అమ్మవారి ఆలయానికి భక్తులు బారులు తీరారు. దర్శనానికి రెండు గంటలకుపైగా సమయం పట్టిందని భక్తులు తెలిపారు. తిరుచిరాపల్లి, మధురైలో ఉదయం నుంచే టపాసులు కాలుస్తున్నారు. చెన్నైలో కేంద్ర మంత్రి మురుగన్ తన నివాసం బయట బాణాసంచా కాల్చారు. కర్ణాటకలోని చిక్కమగళూరు తాలుకా మల్లేనహళ్లిలో ఏడాదికి రెండు రోజులే దర్శనమిచ్చే అమ్మవారిని చూడటానికి భక్తులు పోటెత్తారు. ఏడాది తర్వాత ఈ ఆలయం తలుపులు తెరుచుకోవడంతో ఉదయం నుంచే భక్తుల రాక మ్నెదలైంది.

## శబరిమలలో అధికారిక రాష్ట్రపతి భవన్



శబరిమలః రాష్ట్రపతి భవన్ అనగానే గుర్తొచ్చేది ఢిల్లీ. ఇక శీతాకాల విడిది కోసం హైదరాబాద్కు వచ్చిప్పుడు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారు. ఈ రెండు కాకుండా శబరిమలలో కూడా అధికారిక రాష్ట్రపతి భవనం ఉందని ఎంత మందికి తెలుసు. శబరిమలలో రాష్ట్రపతి భవనం ఏంటి? అని ఆశ్చర్యపోతున్నారా? మీరు చదువుతున్నది నిజమే. దీని బ్యాగ్రౌండ్ తెలియాలంటే అయితే ఈ వార్త చదవాల్సిందే.కేరళలోని శబరిమల సన్నిధానం లోపల రాష్ట్రపతి భవనం ఉంది. ఈ భవనం అధికారికంగా భారత రాష్ట్రపతి పేరు మీద రిజిస్టర్ అయినట్లుగా అధికారిక రికార్డులు ఉన్నాయి. అయితే ఈ భవనం 1978లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా 40 సెంట్ల భూమిని అటవీశాఖ 99 సంవత్సరాల పాటు బీఎస్ఎన్ఎల్ సంస్థకు లీజుకు ఇచ్చింది. అయితే కేంద్ర సంస్థల అధీనంలో ఉండే ఆస్తులను రాష్ట్రపతి పేరుతోనే రిజిస్ట్రేషన్ అవుతుంటాయి. అలా అప్పట్లో భారత రాష్ట్రపతి పేరు మీద రిజిస్టర్ అయింది. ఈ మేరకు అధికారిక రికార్డులు కూడా చెబుతున్నాయి. దీంతో ఇప్పటికీ ఆ భవనం రాష్ట్రపతి భవన్గానే పిలువబడుతుంది. ప్రస్తుతం ఇక్కడ బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్, కార్యాలయం కొనసాగుతున్నాయి.ప్రారంభంలో శబరిమలలో 30 కనెక్షన్లతో బీఎస్ఎన్ఎల్ కార్యకలాపాలు ప్రారంభించింది. కేవలం లక్ష రూపాయుల ఖర్చుతో నిర్మాణం చేపట్టారు. ఏడాది పొడవునా ఇక్కడ కార్యాలయం కొనసాగుతుంటుంది. ముఖ్యంగా తీర్థయాత్రల కాలంలో కమ్యూనికేషన్ను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యుత్తమ పని తీరుతో కస్టమర్లకు సేవలు అందిస్తూ ఉంటుంది.ఇదిలా ఉంటే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి నుంచి నాలుగు రోజుల పాటు కేరళలోని తిరువనంతపురంలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా శబరిమల అయ్యప్ప ఆలయం, శివగిరి సందర్శన, రాజ్భవన్లో మాజీ రాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్ విగ్రహా ఆవిష్కరణ, రెండు కళాశాల్లో జరిగే కార్యక్రమాల్లో రాష్ట్రపతి పాల్గొననున్నారు.

## బెంగళూరు రోడ్లపై గుంతలు

- వారంలో పూడ్చేయాలి
- సీఎం సిద్ధరామయ్య ఆదేశాలు



బెంగళూరు: బెంగళూరు రహదారుల దుస్థితి, ట్రాఫిక్ సమస్యలపై కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్వో మోహన్దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వారంలోగా బెంగళూరు రోడ్లపై ఉన్న అన్ని గుంతల ను పూడ్చేడాలని ఆదేశించారు. నగరంలోని ఐదు కార్పొరేషన్ల పరిధిలోని గుంతల మరమ్మతులకు అక్టోబర్ 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వైట్ టాపింగ్ సహా రోడ్ల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు.బెంగళూరు రోడ్ల సమస్యలపై తాను గ్రేటర్ బెంగళూరు అథారిటీ చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి శాఖ తుషార్ గిరినాథ్ సహా ఇతర అధికారులతో చర్చించినట్లు సీఎం తెలిపారు. అయితే ఈ ఏడాది ఎక్కువ వర్షాలు పడడం వల్ల రోడ్లపై పడిన గుంతలను పూడ్చడం ఆలస్యమయ్యిందని సిద్ధరామయ్య పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు కొనసాగుతున్నాయని.. వైట్ టాపింగ్ చేయడం వల్ల రోడ్లు 25 నుంచి 30 ఏళ్లపాటు మన్నికగా ఉంటున్నాయన్నారు. అందుకే అన్ని రోడ్లకు వైట్ టాపింగ్ చేయిస్తున్నామన్నారు.వారి వారి నియోజకవర్గాల అభివృద్ధి కోసం అందరు ఎమ్మెల్యేలకు నిధులు అందిస్తున్నామని..దీనికి బడ్జెట్లో రూ. 8వేల కోట్లు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా ఓ పోస్టులో వెల్లడించారు. దీనిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. ఇది కాస్తా చర్చనీయాంశం అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి అధికారులకు రోడ్ల మరమ్మతులపై ఆదేశాలు ఇవ్వడం గమనార్హం.

## జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా సనై తకైచి



టోక్యో: జపాన్ తొలి మహిళా ప్రధానిగా అతివాద నేతగా పేరున్న సనే తకైచి ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్ మంగళవారం దేశంలోని తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకైచికి ఎన్నుకుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు.ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. నేడు పార్లమెంట్లో జరిగిన ఓటింగ్లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ- జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమితో.. తకైచికి భారీ మద్దతు లభించింది. దీంతో జపాన్కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించారు. 64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన మోదీ ..**

జపాన్ తొలి మహిళా ప్రధాని ఎన్నికైన సానే తకైచికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్-జపాన్ల ప్రత్యేక వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తకైచితో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుల విషయంలో ఇరుదేశాల బంధాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

# రెడ్ జోన్‌లో ఢిల్లీ



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీని వాయు కాలుష్యం వణికిస్తోంది. ప్రస్తుతం అక్కడ కాలుష్యం రెడ్ జోన్ను తాకింది. దీపావళి తర్వాత వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. మంగళవారం ఉదయం 7 గంటలకు గాలి నాణ్యత సూచీ-347 పాయింట్లకు చేరింది. ప్రస్తుతం వెరీ పూర్ కేటగిరిలో గాలి నాణ్యత ఉంది. చాలా ప్రమాదకరమని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిపుణులు చెబుతున్నమాట.

**ల్లీ ఉక్కిరిబిక్కిరి :** కాలుష్యం పెరగడంతో రకరకాల సమస్యలు రావచ్చని, మాస్క్ ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో దీపావళి వేడుకల తర్వాత వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. గతేడాది దీపావళి మరుసటి రోజు 296గా నమోదు అయ్యింది. ఈ ఏడాదితో పోల్చితే వాయు కాలుష్యం మరింత పెరిగింది. సోమవారం సాయంత్రం 4 గంటలకు ఢిల్లీలో ఏక్యూఐ-345గా నమోదు అయినట్టు అధికారులు చెప్పారు.అంటే ఆ లెక్కన గాలి నాణ్యత వెరీ పూర్ కేటగిరీలో ఉంది. రాత్రి బాణాసంచాతో రాత్రికి రాత్రి గాలి నాణ్యత మరింత క్షీణించిందని రిపోర్టు చెబుతోంది. ఢిల్లీలో వాయు కాలుష్యం వల్ల

**దీపావళి దెబ్బతో ప్రమాదకర స్థాయికి వాయు కాలుష్యం**

మంగళవారం ఉదయం దేశ రాజధానిని దట్టమైన వాయుకాలుష్యం కమ్మేసింది. మాన్సింగ్ రోడ్, కర్తవ్య మార్గంతో సహా ప్రధాన ప్రాంతాలు కనిపించలేదు. ఎత్తైన ప్రముఖ ప్రదేశాలు కనిపించలేదు. ఢిల్లీలోని వివిధ ప్రాంతాల్లో వాయుకాలుష్యం నివేదిక ఇలా ఉంది.

**హస్తినను కమ్మేసిన వాయు కాలుష్యం :** చాందిని చౌక్-326, జవహర్లాల్ నెహ్రూ స్టేడియం-318, రోహిణి ప్రాంతం-372, ఓఖ్లా ఫేజ్-2.. 353 వంటి కీలక ప్రదేశాలలో ఈ విధంగా ఉన్నాయి. ఇండియా గేట్ ప్రాంతం-342 నమోదైంది. వజీర్పూర్, ద్వారక, అశోక్ విహార్, ఆనంద్ విహార్ వంటి ప్రాంతాల్లో 400 పాయింట్లు పైచిలుకు స్థాయిలను నమోదు అవుతున్నాయి.వాయు కాలుష్యం పెరగడంపై స్థానికులు సీరియస్ గా రియాక్ట్ అవుతున్నారు. కాలుష్యం కేవలం ఈరోజు మాత్రం పెరగలేదని అంటున్నారు. ఏళ్ల తరబడి అది తీవ్రమవుతోందన్నారు. ప్రజలు ఈ సమస్యకు కారణమవుతున్నారని అంటున్నారు. పటాసులు పేల్చాలా వద్దా అనేది ప్రజల ఇష్టమని, అయినప్పటికీ ప్రభుత్వం చర్య తీసుకోవడంలేదని ఫిర్యాదు చేస్తున్నారని చెబుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే.. వాయు కాలుష్యానికి తోడు పొగమంచు తోడైతే రానున్న రోజుల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని చెబుతున్నారు. 0 మరియు 50 మధ్య మంచిదని పొల్యూషన్ బోర్డు చెబుతున్నమాట. 51 నుండి 100 వరకు సంతృప్తికరంగా ఉంటుంది. అదే 101 నుండి 200 వరకు మధ్యస్థంగా ఉంటుంది. 201 నుండి 300 వరకు పేలవంగా ఉంటుంది. 301 నుండి 400 వరకు చాలా పేలవంగా ఉందని స్థాయి చెబుతోంది.401 నుండి 500 వరకు తీవ్రంగా పరిగణిస్తారు. ఢిల్లీకి భిన్నంగా దేశంలోని వివిధ నగరాల వాయు కాలుష్యం ఈ విధంగా ఉంది. ముంబై-214, పాట్నా-224, జైపూర్-231, లక్నో-222 ఏక్యూఐ స్థాయి ఉంది. బెంగళూరు-94 సంతృప్తికరంగా ఉంది. హైదరాబాద్-107, చెన్నై-153 మధ్యస్థంగా శ్రేణిలో ఉన్నాయి.

## 133 మిలియన్ల బాలికలు చదువుకు దూరం : యునెస్కో



వాషింగ్టన్ : నవనాగరిత వైపు ప్రపంచం దూసుకు పోతున్నప్పటికీ... ప్రపంచంలో ఇంకా అసమానతలు కొనసుగుతూనే ఉన్నాయి. ఈ అసమానతల్లో ముఖ్యమైంది జెండర్ ఈక్వాలిటీ. అన్ని రంగాల్లో మహిళలు ముందు వరుసలో ఉన్నప్పటికీ... అది ప్రపంచవ్యాప్తంగా లేకవడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు పలువురు సామాజిక కార్యకర్తలు. యునెస్కో కు చెందిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ నిర్వహించిన సర్వేలో షాకింగ్ అంశాలు బయటపడ్డాయి.ఈ డిక్లరేషన్ అమలులోకి వచ్చి మూడు దశాబ్దాలు గడిచినా, పాఠశాలల బయట ఉన్న బాలికల సంఖ్యలో భారీ మార్పు ఏమీ లేకపోవడం పట్ల జీఈఎం ఆందోళన వ్యక్తం చేస్తోంది. కుటుంబ ఆర్థిక కారణాలు, అవగాహనా లోపం, స్కూల్ వాతావరణంలో ప్రపంచవ్యాప్తంగా 133 మిలియన్ల బాలికలు చదువుకు దూరంగా ఉంటున్నట్టు యునెస్కో సర్వే చెబుతోంది.జీఈఎం రిపోర్టు ప్రకారం... ప్రాథమిక విద్యా స్థాయిలో 91 మిలియన్ల మంది బాలికలు, సెకండరీ విద్యా స్థాయిలో 136 మిలియన్ల మంది బాలికలు పాఠశాలల్లో చేరారు. అయినప్పటికీ ఇంకా 133 మిలియన్ల బాలికలు పాఠశాలల బయట ఉండటం ఆందోళనకరమైన విషయం. 30 ఏళ్ల తర్వాత కూడా సవాళ్లు1995లో జరిగిన బీజింగ్ సమ్మేళనంలో మహిళలకు మరియు బాలికలకు సమాన అవకాశాలను కల్పించేందుకు చేసిన చారిత్రాత్మక డిక్లరేషన్ ప్రకారం.. మహిళల హక్కులు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను విస్తరించడం వంటి అంశాలపై ప్రపంచ దేశాలు సంతకాలు చేసాయి. అయితే, ఈ డిక్లరేషన్ అమలులోకి వచ్చి మూడు దశాబ్దాలు గడిచినా, పాఠశాలల బయట ఉన్న బాలికల సంఖ్యలో భారీ మార్పు ఏమీ లేకపోవడం పట్ల జీఈఎం ఆందోళన వ్యక్తం చేస్తోంది. కుటుంబ ఆర్థిక కారణాలు, అవగాహనా లోపం, స్కూల్ వాతావరణంలో రక్షణ లేకపోవడం, విద్యా మౌలిక సదుపాయాల కొరత వంటి అంశాల వలన బాలికల డ్రాప్ ఔట్లు గణనీయంగా ఉన్నట్టు పేర్కొంది.



## ఇకపై బిహారీలను మోసం చేయలేరు'

- పారిశ్రామికాభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న కేంద్రమంత్రి
- అమిత్ షాపై విమర్శలు గుప్పించిన తేజస్వీ యాదవ్

పట్నా : బిహార్లో పారిశ్రామిక అభివృద్ధి గురించి ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఘాటుగా స్పందించారు. బిహార్లో పారిశ్రామికాభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.'బిహార్లో 20 ఏళ్లు ప్రభుత్వాన్ని నడిపిన తర్వాత కూడా హోంమంత్రి సాకులు చెబుతున్నారు. ఫ్యాక్టరీ గుజరాత్లోనే పెడతామని అంటారు. కానీ అక్కడ పని చేసే కార్మికులు బిహార్ నుంచి వస్తారని చెబుతున్నారు. బిహారీలు ఇకపై ఈ మోసాలకు లోనుకారు' అని పోస్టో రాసుకొచ్చారు. అమిత్ షా మాట్లాడిన వీడియోతో సహా పోస్ట్ చేశారు.ఇటీవల ఓ వార్తసంస్థ కార్యక్రమంలో ప్రతిపక్ష ఇండియా కూటమిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారిందని, 20 ఏళ్లలో దీన్ని పూడ్చామని చెప్పారు. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతామని తెలిపారు. కొత్త ముసుగు ధరించి, ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు అని పేర్కొన్నారు. బిహార్లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు, కానీ నాణ్యమైన శ్రామిక శక్తి ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్గా మార్చాలనుకుంటున్నామని చెప్పారు. బిహార్ 3.0 సమయం ఆసన్నమైందని అమిత్ షా అన్నారు. బిహార్ను పారిశ్రామిక కేంద్రంగా మార్చుతామని పేర్కొన్నారు. బిహార్ యువతలో ప్రపంచంలోనే అత్యధిక మేధస్సు ఉందని, భూమి కొరత ఉన్నా, మానసిక నైపుణ్యంపై ఆధారపడే ప్రాజెక్టులను తీసుకురావచ్చని తెలిపారు.

అలాగే ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్పై అమిత్ షా విమర్శలు గుప్పించారు. లాలూ పాలనను చూసిన బిహార్ ప్రజలు, మళ్లీ తమ రాష్ట్రంలో మహాఘట్ బంధన్ తిరిగి అధికారంలోకి రావాలని కోరుకోవడం లేదని ఎద్దేవా చేశారు. లాలూ- రబ్రీ దేవి పాలనను ఆటవిక రాజ్యంగా అభివర్ణించారు. ఆ ఆటవిక రాజ్యమే బిహార్ను దాదాపు అర్ధ శతాబ్దం వెనక్కి నెట్టిందని ఆరోపించారు. 15 ఏళ్లలో బిహార్ తన గౌరవం, ప్రతిష్ఠ, ప్రతిభ అన్నింటినీ కోల్పోయిందని, స్వాతంత్ర్యం తర్వాత స్థాపించిన పరిశ్రమలు కూడా లాలూ యుగంలో బిహార్ను విడిచి వెళ్లిపోయాయని విమర్శించారు. నేడు అదే జంగిల్ రాజ్ బిహార్ ప్రజల ముందు కొత్త ముఖాలతో ఓట్ల కోసం వస్తున్నారని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్పై పరోక్షంగా విమర్శలు చేశారు. లాలూ యాదవ్ అవినీతి కేసులో జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు ఏనుగు మీద ఊరేంగిపులు చేయించుకున్నారని అన్నారు. ఈ రకమైన ధైర్యం, సిగ్గులేనితనాన్ని అర్థం చేసుకోలేకపోయామని చెప్పారు. 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 6, 11న రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. అదే నెల 14న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. రెండు విడతల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల గడువు కూడా పూర్తి అయ్యింది. ఈ ఎన్నికల్లో ఆర్జేడీ 143, కాంగ్రెస్ 61, 20 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పిన జేఎంఎం అనుహ్యంగా పోటీ నుంచి తప్పుకుంది.

## శబరిమల బంగారం కేసు వెనుక భారీ కుట్ర



శబరిమల : శబరిమల అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువులో వ్యత్యాసం కేసులో ఏదైనా కుట్ర జరిగిందా అనే దర్యాప్తు చేయాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్ని కృష్ణన్ పొట్టి వెనుక భారీ శక్తులే ఉన్నాయని అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో వేగవంతమైన, కచ్చితమైన దర్యాప్తు జరగాలని సిట్ను జస్టిస్ రాజా విజయరాఘవన్ వి, జస్టిస్ కేవీ జయకుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది.మంగళవారం ఈ కేసును సంబంధించిన సిట్ తన తాత్కాలిక నివేదికను సీల్డ్ కవర్లో కోర్టుకు సమర్పించింది. మరోవైపు దర్యాప్తు గోప్యతను కాపాడేందుకు హైకోర్టు సుమోటోగా కొత్త పిటిషన్ను నమోదు చేయాలని నిర్ణయించింది. దీనిలో ప్రస్తుత పిటిషన్లోని ఉన్నికృష్ణన్ పొట్టి, స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ మినహాయించాలని, బదులుగా ప్రభుత్వాన్ని, ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు, పోలీసులను చేర్చాలని ధర్మాసనం స్పష్టం చేసింది. బంగారం దొంగతనం జరిగిన సమయంలో ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, కమిషనర్ తీసుకున్న చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయని పేర్కొంది. దేవస్థానం బోర్డు అధ్యక్షుడు, ఉన్నికృష్ణన్ పొట్టికు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని తేలికగా తీసుకోలేమని తెలిపింది. దేవస్థానం మాన్యువల్ ఉల్లంఘనలపై కూడా తీవ్ర అనుమానాలు ఉన్నాయని చెప్పింది.ఈ క్రమంలో గత రెండు సంవత్సరాల్లో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, కుట్రలను.

## ట్రంప్-పుతిన్‌ల భేటీ వాయిదా!



మాస్కో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్ మరోసారి భేటీకి సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే హంగరీ లోని బుడాపెస్ట్ దీనికి వేదికగా నిర్ణయించారు. అయితే, ఈ సమావేశం వాయిదా పడనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.ఇరుదేశాల అధ్యక్షుల సమావేశానికి ముందు.. అమెరికా, రష్యా విదేశాంగ మంత్రులు మార్కో రూబియో , సెర్గీ లావ్రోవ్ల మధ్య సమావేశం జరగాల్సిఉంది. అయితే, ఇది నిరవధికంగా వాయిదా పడిందని వైట్హౌస్ వర్గాలు తెలిపాయి. అధ్యక్షుల సమావేశానికి సంబంధించి ఏర్పాట్లలో భాగంగా నిర్మాణాత్మక చర్చలు జరిపేందుకు గాను వీరు భేటీ కావాల్సిఉందని రష్యా తెలిపింది. ఈ సమావేశం నిలిచిపోవడానికి గల కారణాలు స్పష్టంగా తెలియలేదు. ఈ క్రమంలోనే రూబియో, లావ్రోవ్లు సోమవారం ఫోన్లో మాట్లాడుకున్నారు. యుద్ధానికి శాశ్వత పరిష్కారం ఇచ్చేందుకు.. రష్యా, అమెరికాల మధ్య సహకారానికి సంబంధించి ఈ భేటీ ప్రాముఖ్యతను రూబియో చెప్పినట్లు స్టేట్ డిపార్ట్మెంట్ తెలిపింది. అయితే, ఉక్రెయిన్ వివాదం శాంతియుతంగా పరిష్కరించే విషయంపై వీరి మధ్య బేధాభిప్రాయాలు వెలువడినట్లు వర్గాలు తెలిపాయి. దీంతో ట్రంప్- పుతిన్లు వచ్చే వారం భేటీకి సంబంధించి రూబియో సిఫార్సు చేసేందుకు అయిష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరుదేశాల మంత్రులు ఈ వారంలో మళ్లీ మాట్లాడుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఫోన్ కాల్పై క్రెమ్లిన్ స్పందించింది. ట్రంప్, పుతిన్ల భేటీకి సంబంధించి ఇరుదేశాల మంత్రుల మధ్య నిర్మాణాత్మకమైన చర్చలు జరిగాయని పేర్కొంది. ఉక్రెయిన్లో శాంతి నెలకొల్పే అంశంపై ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. అవి ఫలించడం లేదు. ఇప్పటికే ఇరుదేశాధినేతలతో ట్రంప్ మాట్లాడినప్పటికీ ఏ ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఇటీవల పుతిన్తో ట్రంప్ ఫోన్ కాల్లో మాట్లాడారు. ఆ సమయంలోనే హంగరీలో మరోసారి భేటీ అవ్వాలని ఇరువురు నేతలు నిర్ణయించుకున్నారు. ఈ సంభాషణ జరిగిన మరుసటి రోజే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ట్రంప్ వైట్హౌస్లో సమావేశమయ్యారు. జెలెన్స్కీతో చర్చలు సానుకూలంగా జరిగాయని ట్రంప్ తెలిపారు.



"ఏదైనా కళను అభ్యసించడం, ఎంత బాగా లేదా చెడుగా ఉన్నా, మీ ఆత్మను అభివృద్ధి చేయడానికి ఒక మార్గం. అలాగే చేయండి."
- కర్ట్ వోన్నెగట్



"సృష్టించాలనే కోరిక మానవ ఆత్మ యొక్క లోతైన కోరికలలో ఒకటి."
- డైటర్ ఎఫ్. ఉఖ్ట్‌డార్ఫ్



"సృజనాత్మకతకు చెత్త శత్రువు స్వీయ సందేహం."
- సిల్వియా ప్లాత్



# ఖైరతాబాద్ బస్తీ దవాఖానను పరిశీలించిన కేటీఆర్



● ప్రజారోగ్యాన్ని పక్కన పెట్టిన కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు ● ఇబ్రహీం నగర్ బస్తీ దవాఖానలో రోగులను కలసిన కేటీఆర్
● సమస్యలు తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు ● 'ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ'గా మారిన ఏఐసీసీ
● దానం నాగేందర్‌పై ధ్వజమెత్తిన కేటీఆర్ ● ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్
● బస్తీ దవాఖానాలు సరిగా పని చేయడం లేదని కేటీఆర్ విమర్శ ● టిమ్స్ ఆసుపత్రులను పూర్తి చేయాలన్న కేటీఆర్
● లేకుంటే టీమ్స్ ఆసుపత్రుల వద్ద ధర్నాకు హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య, స్థానిక కార్పొరేటర్లు మరియు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఇబ్రహీం నగర్ బస్తీ దవాఖాన ను ఈరోజు సందర్శించారు. కేటీఆర్ అక్కడి రోగులను కలిసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కేటీఆర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలకు ఆరోగ్య సేవలను సులభంగా అందించాలనే ఉద్దేశంతో 450 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. అలాగే ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు అందించేందుకు తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీతోపాటు దానికి అనుబంధంగా ఆసుపత్రి కూడా నిర్మించడం జరిగింది.
అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని ఆయన విమర్శించారు. "బస్తీ దవాఖానల్లో సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. 108 రకాల మందులు అందుబాటులో ఉండాల్సిన బస్తీ దవాఖానల్లో సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు," అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవలు కూడా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. "మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పేదల కోసం నాలుగు టిమ్స్ (%×మీ%) వెయ్యి పడకల ఆసుపత్రులను ప్రారంభించాం. అలాగే 2000 పడకల నిమ్స్ విస్తరణ ప్రారంభించాం. 90 శాతం పనులను మేమే పూర్తి చేశాం. కానీ ఈ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులు కూడా చేయలేకపోతోంది," అన్నారు.
హైదరాబాద్ నగరంలో పారిశుద్ధ్య పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కేటీఆర్, "నగరంలో చెత్త ఎత్తడం సరిగా జరగడం లేదు. దోమల బెడద పెరిగి ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రజారోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతమాత్రం శ్రద్ధ లేదో ఇది స్పష్టంగా చూపిస్తోంది," అని అన్నారు."మేము 450 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం. కాంగ్రెస్ పార్టీకి నిజంగా ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే, మరో 450 దవాఖానాలు ఏర్పాటు చేయాలి. టిమ్స్ ఆసుపత్రులను వెంటనే పూర్తి చేసి ప్రజల సేవలోకి తీసుకురావాలి. లేదంటే త్వరలో టిమ్స్ ఆసుపత్రుల వద్ద ధర్నా చేస్తాం," అని కేటీఆర్ హెచ్చరించారు.కేటీఆర్ వెల్లడించిన ప్రకారం, మాజీ మంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులపై నివేదిక సిద్ధం చేసి త్వరలో ప్రభుత్వానికి సమర్పించనున్నారు. అలాగే అంగన్‌వాడీ సిబ్బందికి పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని, వారికి ఇచ్చిన జీత పెంపు హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
దానం నాగేందర్ పై కేటీఆర్ విమర్శలు
కేటీఆర్ మాట్లాడుతూ, "దానం నాగేందర్ మా పార్టీ (బీఆర్ఎస్) ఎమ్మెల్యే అయినప్పటికీ, ఆయన పేరు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో కనిపించడం ఆశ్చర్యకరం. ఆయన ఏ పార్టీలో గెలిచారో, ఎక్కడ చేరారో ప్రజలందరికీ తెలుసు," అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికల విషయంలో నీతిని, నైతిక విలువలను పూర్తిగా కోల్పోయిందని ఆయన విమర్శించారు. "కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు కూడా తాము ఏ పార్టీలో ఉన్నామో చెప్పే ధైర్యం లేదు," అన్నారు.
"ఇది ఇకపై ఏఐసీసీ స్టార్ క్యాంపెనర్ లిస్ట్ కాదు, 'ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ' అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్ పార్టీకి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నాయకులుగా ఉన్నారు," కేటీఆర్ అన్నారు. "మా పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు కాంగ్రెస్‌లో చేరలేదని చెబుతున్న కాంగ్రెస్, అదే సమయంలో మా ఎమ్మెల్యే పేరు స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో చేర్చడం సిగ్గుచేటు. ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం," అని కేటీఆర్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా ఇచ్చేవాళ్లం

● రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశాం ● హైదరాబాదులోనే 350 ఏర్పాటు చేశాం
● ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖాన సందర్శనలో మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానను బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ బస్తీలో ఉండే ప్రజలను సుస్తీ చేసి నయం చేసే విధంగా కేసీఆర్ గారు పనిచేసిన బస్తీ దవాఖానలు. బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖానలను కేసీఆర్ గారు ప్రారంభించారు. బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళం. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్లకే రిపోర్టులు పంపించే వాళ్ళం. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది. ఆరు నెలల నుండి జీతం రావడం లేదు. స్టాఫ్ నర్స్ దేవమ్మకు ఐదు నెలల నుండి జీతం రాలేదు అన్నది. సపోర్టింగ్ స్టాఫ్ ని అడుగుతే ఆరు నెలల నుంచి జీతం రాలేదు అని అన్నది. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి. చెప్పడమేమో ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదు. కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి 40 రకాల మందులు సప్లై లేదు అని చెప్పారు. పేషెంట్లను మాట్లాడితే కొన్ని మందులు ఇస్తున్నారు కొన్ని మందులు బయట కొనుక్కోవాలని చెప్తున్నారు అని అంటున్నారు. బస్తీ దవాఖనలో మందులు సరఫరా చేసే తెలివి ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వ సిబ్బందికి జీతాలు వస్తున్నాయా లేదా అనే రివ్యూ చేసే తెలివి రేవంత్ రెడ్డి కి లేదా. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవడం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయింది. ముఖ్యమంత్రి తన గురించి ఆలోచించుకుంటాడు తప్ప ప్రజల గురించి ఆలోచించడు. హాస్పిటల్లో కేసీఆర్ కిట్టు ఇవ్వకపోవడం వల్ల 20% డెలివరీలు ప్రైవేటు ఆసుపత్రికి బదిలీ అయ్యాయి. కేసీఆర్ మీద కోపంతో పథకాలను బంద్ చేస్తే పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎంతసేపు మద్యం దుకాణాలు పెంచుదామా, సారా ఎట్లా అమ్ముదామా, పైసలు ఎట్ల సంపాదిద్దామా, అని తప్ప వేరే ఆలోచన లేదు రేవంత్ రెడ్డికి. వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. ఒకనాడు అయినా ప్రజా ఆరోగ్య వ్యవస్థ పై రివ్యూ చేసావా రేవంత్ రెడ్డి. కెసిఆర్ గారి పాలనలో 15 ఆర్థిక సంఘం బస్తీ దవాఖానలను ప్రశంసించింది. కెసిఆర్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద రూ. 7,000 కోట్ల చెల్లింపులు చేసింది. 3000 కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద అందించింది కెసిఆర్ ప్రభుత్వం. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పనిచేయడం లేదు. ఉద్యోగులకు వారి కుటుంబాలకు, జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఆరోగ్య సేవలు ఈ ప్రభుత్వం అందించడం లేదు. రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో ఒక్క రూపాయి కూడా ఈ హెచ్.ఎస్ జ.హెచ్.ఎస్ కు విడుదల చేయలేదు. నగరానికి నాలుగు దిక్కుల్లో నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం ప్రారంభిస్తే రెండు సంవత్సరాల నుంచి పనులు జరగడం లేదు. బస్తీ దవాఖానలో డాక్టర్లకు, సిబ్బంది ఆరు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే వారి జీతాతాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. బస్తీ దావఖానాలో 110 రకాల మందులు అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. 134 రకాల వైద్య పరీక్షలు బస్తీ దవాఖానలో పూర్తిగా ఉచితంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని సిబ్బంది మానేశారు. తక్షణమే ఖాళీలను నింపాలని డిమాండ్ చేస్తున్నాం. జూబ్లీహిల్స్ ప్రజలు హైదరాబాద్ ప్రజలు గమనించాలి. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్కు ఓటేస్తే బస్తీ దవాఖానలలో మందులు లేకున్నా, డాక్టర్లు లేకున్నా, వైద్య పరీక్షలు లేకున్నా నాకే ఓటేసారు అనుకుంటాడు. ప్రభుత్వ వైఫల్యాలని ఎత్తిచూపాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలి. జూబ్లీహిల్స్ లో ఉండే మీ బంధుమిత్రులకు కాంగ్రెస్ నిర్లక్ష్యం గురించి చెప్పండి. సీఎం తన కిట్టీ నిండుతోందా లేదా ఆలోచిస్తున్నారు తప్ప పేదల కుపయోగపడే కేసీఆర్ కిట్ల గురించి ఆయనకు ఎందుకు ? రేవంత్ రెడ్డి సర్కార్ కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించాలి అని హరీష్ రావు అన్నారు.

# హెచ్ఎండీఏ అద్భుతమైన సేవలు

● అనూహ్యమైన ప్రగతి ● మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్
● వేగవంతంగా బిల్డింగ్, లేఔట్ ల అనుమతులు ● రికార్డు స్థాయిలో రూ.1225 కోట్ల ఆదాయం
● గత ఏడాది తో పోలిస్తే 137 శాతం పెరిగిన అనుమతులు ● ఈ ఏడాది మొదటి 9 నెలలలోనే 88 లక్షల చ.మీ కు పైగా బిల్ట్ అప్ ఏరియా కి అనుమతి ● ఫైళ్ళ పరిష్కారానికి నిరంతర పర్యవేక్షణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నగరం నలుమూలల విస్తృత అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న హెచ్ఎండిఏ అనూహ్యమైన ప్రగతి సాధిస్తూ, వేగవంతమైన పనితీరుతో ముందూ దూసుకుపోతోంది. గౌరవనీయ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దార్శనికతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) భవనాలు, బహుళ అంతస్తుల భవనాలు, ఇళ్ల లేఔట్ లు, విల్లా లేఔట్ ల అనుమతులలో గణనీయమైన ఫలితాలు సాధిస్తోంది. గత సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలలలోనే అనుమతుల మంజూరు విషయంలో కానీ, ఆదాయం విషయంలో కానీ అద్భుతమైన పనితీరును ప్రదర్శించి ప్రజల మన్ననలు అందుకుంటోంది. హెచ్ఎండిఏ ప్రస్థానంలో ప్రధానమైన అంశం నిర్దిష్ట కాలపరిమితిలో దరఖాస్తుల పరిష్కారం. ఈ ఏడాది దీనిలో గొప్ప ప్రగతిని సాధించింది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు మాత్రమే చూస్తే:
మొత్తం ఈ తొమ్మిది నెలల్లో 5,499 దరఖాస్తులు వస్తే 6,079 దరఖాస్తులు పరిష్కరించడం జరిగింది. ఇది 2024లోని మొదటి తొమ్మిది నెల తో పోలిస్తే 49 శాతం, 2023 తో పోలిస్తే 36 శాతం అధికం.
భవన అనుమతుల కోసం మొత్తం 2,961 దరఖాస్తులు వచ్చాయి. వీటి సంఖ్య 2024తో పోలిస్తే 18 శాతం, 2023తో పోలిస్తే 8 శాతం పెరిగాయి. వాటిలో 2,904 పరిష్కారం అయ్యాయి. అంటే 98 శాతానికి పైగా పరిష్కారం అయ్యాయి. (2024తో పోలిస్తే 47 శాతం, 2023తో పోలిస్తే 26 శాతం బిల్డింగ్ అనుమతులు పెరిగాయి). మొత్తం ఈ దరఖాస్తుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్లకు పైగా బిల్ట్ అప్ ఏరియాకు అనుమతులు ఇవ్వడం జరిగింది.
2025లో, హెచ్ఎండిఏ మొత్తం 3,677 కొత్త దరఖాస్తులను స్వీకరించిందని వీటిలో బహుళ అంతస్తుల భవనాల (ఎంఎస్బి) అనుమతులు, ఓపెన్ ప్లాట్‌లతో లేఅవుట్, గృహాలతో లేఅవుట్ మరియు భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. వాటిలో 2,887 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసి 79 శాతం ఆమోద రేటును సాధించమని ఆయన వివరించారు. 2024లో 3,209 కొత్త దరఖాస్తులలో 1,216 అనుమతులు ఇచ్చి 38 శాతం ఆమోదం రేటు సాధించమని అన్నారు. 2023లో కొత్త దరఖాస్తులకు అనుమతులను ఇవ్వడంలో 58 శాతం ఆమోద రేటు నమోదయ్యిందని ఆయన చెప్పారు. 2023 ముందు కన్నా ఇప్పుడు అనుమతులు మంజూరు చేయడంలో గణనీయమైన వేగాన్ని సాధించామని తెలిపారు. నిర్మాణదారులకు, ప్రజలకు తమ సంస్థ ఒక నమ్మకాన్ని కలిగించడంతో వారిలో సానుకూల స్పందన వస్తోందని ఆయన తెలిపారు.
నిర్దిష్ట కాలపరిమితిలో వివిధ భవనాలు, లేఔట్ లు, లేఔట్ గృహాలు, బహుళ అంతస్తుల భవనాలకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో కూడా హెచ్ఎండిఏ ఉన్నత ఫలితాలను సాధించిందని సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడించారు. 2025 జనవరి నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో మొత్తం 6,079 ఫైళ్ళు పరిష్కారం అయ్యాయని, ఇది 2024తో పోలిస్తే 49 శాతం మరియు 2023తో పోలిస్తే 36 శాతం అధికం అని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు హెచ్ఎండిఏ నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఇది పౌరులు, నిర్మాణదారులు మరియు పెట్టుబడిదారుల కోసం విశ్వసనీయమైన వాతావరణాన్ని ఏర్పరుస్తోందని ఆయన తెలిపారు.
పటిష్టమైన పర్యవేక్షణ –జవాబుదారీతనం:
మొత్తం ఈ విజయగాథ లో కీలకమైనది ఫైళ్ళను త్వరితగతిన పరిష్కరించడంలో ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్న విధానం. ఎప్పటికప్పుడు పరిశీలన, ఇందుకు సంబంధించి ప్రతి అధికారిని జవాబుదారీ చేయడం, కమిషనర్ స్థాయిలో రోజువారీ వాటిని సమీక్షించడం దీనిలో ముఖ్యమైన అంశాలు.
మొత్తం పెండింగ్ ఫైళ్ళను ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రకారం విభజించి వాటిని పరిశీలించే యంత్రాంగాన్ని అభివృద్ధి చేశారు. 60 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, 30 నుండి 60 రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, 30 రోజుల లోపు పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, వారం రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు గా మొత్తం ఫైళ్ళను విభజించుకుని, ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే విధానాన్ని అమలు చేస్తోంది హెచ్ఎండిఏ. ఇది మంచి ఫలితాలను ఇస్తోందని కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. మొత్తం దరఖాస్తుల రావడం, వాటిని పరిష్కరించడం తమ పని విధానంలో చాలా ముఖ్యంగా భావిస్తున్నామని, అందుకే మంచి ఫలితాలు సాధించగలిగామని ఆయన వెల్లడించారు.
2023 ముందు నాటి పరిస్థితులతో పోలిస్తే, హెచ్ఎండిఏ లో పని వేగం పెరగడంతో పాటు, తక్కువ సమయంలో దరఖాస్తులను పరిష్కరించడం, ప్రతి దరఖాస్తుకు తగిన ప్రతిస్పందన ఇచ్చేలా చూడడం, సరైన సమాచారాన్ని తగు రీతిలో పంచుకోవడం వంటి చర్యలు హెచ్ఎండిఏ పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచిందని శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. హెచ్ఎండీఏ లో 30 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను కఠినమైన మానిటరింగ్ మరియు నిరంతర ఫాలో–అప్ ద్వారా 2 శాతం లోపు తగ్గించగలిగామని, పూర్తిగా పెండింగ్ లేకుండా చేయడానికి మరిన్ని ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.
అసాధారణ ఆదాయ వృద్ధి
ఈ సంస్కరణల వల్ల ఆర్థికంగా కూడా చాలా సానుకూల ధోరణి కనిపిస్తుంది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు 9 నెలల్లో పర్మిట్ ఫీజు వసూళ్లు రూ.1,225 కోట్లకు పెరిగాయి, ఇది 2024తో పోలిస్తే 245% (రూ.355 కోట్లు) మరియు 2023తో పోలిస్తే 82% (రూ.674 కోట్లు) గణనీయంగా ఎక్కువ. 2025లో నెలవారీ ఆదాయం 2024 మరియు 2023 నెలల సంబంధిత నెలల్లో నెలవారీ ఆదాయం కంటే ఎక్కువగా ఉంది. 2025 సెప్టెంబర్‌లో మాత్రమే ఆదాయ వసూళ్లు రూ. 132 కోట్లు, ఇది సెప్టెంబర్ 2024 నుండి 263% పెరుగుదల. ఇది మౌలిక సదుపాయాలు పెంచడంతో పాటు, వనరుల సమీకరణ, మెరుగైన ప్రజా సేవలకు అద్దం పడుతుంది. 2025 మొదటి తొమ్మిది నెలలు బహుళ అంతస్తుల భవనాల అనుమతుల పరంగా చూస్తే అసాధారణమైన ప్రగతి సాధించమని మెట్రోపాలిటన్ కమిషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ స్పష్టం చేశారు. ఈ కాలంలో తమ మొత్తం 77 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని, వీటి ద్వారా 78.71 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలకు అనుమతి లభించగా, రూ.514 కోట్ల ఆదాయాన్ని రికార్డు స్థాయిలో సాధించగలిగామని చెప్పారు. ఇదే కాలంలో 2023లో కేవలం 55 దరఖాస్తులు మాత్రమే మంజూరయ్యాయి. అప్పుడు నిర్మాణ విస్తీర్ణం 37.03 లక్షల చదరపు మీటర్లు కాగా, ఆదాయం రూ.215 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది వృద్ధి గణనీయమైనదిగా నిలిచిందని ఆయన వెల్లడించారు.

# 30 ఏళ్లుగా బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ అలవెన్స్ పెండింగ్ !!





● నేషనల్ , గ్రామీణ బ్యాంకు పెన్షనర్ల అవస్థలు ● కేంద్ర మంత్రి నిర్మల దృష్టికి బ్యాంకు పెన్షనర్ల విన్నపం ● 220లోనే వన్ బ్యాంక్ - వన్ అలవెన్స్ అన్న విషయం ప్రస్తావన ● ఇప్పటికైనా బ్యాంకు ఉద్యోగులు, పెన్షనర్లను ఆదుకోవాలని వినతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో సానుకూలంగా వెళ్తున్న కేంద్ర సర్కార్ బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ అలవెన్స్ ను మాత్రం గత 30 ఏళ్లుగా పెండింగ్ లోనే ఉంచిందని బ్యాంకు ఉద్యోగులు, పెన్షనర్లు వాపోతున్నారు. ఈ కారణంగా పెన్షనర్లు 30 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అమరావతి (భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం) టి.జి. జీబీ రిటైర్డ్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ అధ్యక్షుడు డి. చంద్ర శేఖర్ బాబు , జనరల్ సెక్రటరీ బల్లా విలాస్ రెడ్డి లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో బ్యాంకు ఉద్యగులు, పెన్షనర్ల సమస్యలను రెండు రోజుల క్రితం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను హైదరాబాద్ కు వచ్చినప్పుడు కలిసి వారికి వినతి పత్రం అందజేశామన్నారు. స్పెషల్ అలవెన్స్‌ను బేసిక్ పేలో భాగంగా పరిగణించాలని కోర్టులు తీర్పులు ఇచ్చాయన్నారు. అందువల్ల, బేసిక్ పెన్షన్ లెక్కించడానికి కూడా స్పెషల్ అలవెన్స్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఆ మేరకు బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలని అలాగే పెన్షన్ టు డిస్మిస్డ్ / రిమూవ్డ్ / టెర్మినేటెడ్ ఆర్.ఆర్.బి. ఎంప్లాయీస్ – కీ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం పెన్షన్ ఉద్యోగులందరికీ వర్తింపజేయాలన్నారు.
బ్యాంక్ ఉద్యోగులు పెన్షనర్లు గ్రామీణ భారతదేశ ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో దేశ ఆర్థిక సంస్కరణల కీలకం చేయడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో బ్యాంకర్లు తమ జీవితకాల సేవను అందించారని, వీరికి గత 30 ఏళ్లుగా అమలు కాకండా సుదీర్ఘ పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి ఐబిఏకు తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విన్నవించామన్నారు. ఈ వియంలో తగిన చర్యలు తీసుకుంటామని నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారని డి. చంద్ర శేఖర్ బాబు, బల్లా విలాస్ రెడ్డి లు తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 10 లక్షల మంది రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగులను ప్రభావితం చేసే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని కోరామన్నారు. ఇందులో 1995 నుండి పెన్షన్ నవీకరణ పెండింగ్‌లో ఉండడం, 1995లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత పదవీ విరమణ చేసిన బ్యాంక్ ఉద్యోగుల పెన్షన్ నవీకరించబడలేదని వారి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఆర్‌బీఐ , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ క్రమం తప్పకుండా నవీకరిస్తారని, ఆ నవీకరణకు బ్యాంకులకు నిధుల కొరత లేదని, కోట్లాది నిధులు ఉన్న విషయాన్ని అలాగే ఆర్‌బీఐ, నాబార్డు ఉద్యోగులతో సమానంగా బ్యాంకు ఉద్యోగులు, పెన్షనర్లకు కూడా తక్షణం పెన్షన్ అప్‌డేషన్ చేయాలని విన్నవించామన్నారు.
పెన్షన్ గణన కోసం ప్రత్యేక భత్యం అనేది ఒక సాధారణ సేవా అంశంగా ఉండటం వలన ప్రస్తుతం పెన్షన్ గణన నుండి మినహాయించబడిందని, దీని వలన పదవీ విరమణ చేసిన వారికి ఆర్థిక , ద్రవ్య నష్టం కారణంగా తీవ్ర అన్యాయం జరుగుతోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని డి. చంద్ర శేఖర్ బాబు, బల్లా విలాస్ రెడ్డి తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత దంపతులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దంపతులు ఆదివారం నాడు దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఈ మేరకు కవిత, అనిల్ దంపతులు శ్రీవారిని దర్శనం చేయించుకుని వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు.. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మీడియా తో మాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే హతీరాం బావాజీ బార్సీ ఉత్సవాల్లో పాల్గొని దర్శనం చేసుకుంటామన్నారు. ఈనెల 25 నుంచి తెలంగాణ జాగృతి జనంబాట కార్యక్రమాన్ని సంకల్పించానని, ఆ కార్యక్రమాన్ని శ్రీ స్వామి వారికి విన్నవించుకునేందుకు ఇక్కడికి వచ్చానన్నారు. స్వామి వారి దయవల్ల నాలుగు నెలల పాటు ప్రజలతో మమేకం అయ్యే ఈ యాత్రకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని వచ్చానని, తెలంగాణ, ఆంధ్ర రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలి, బాగుండాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని కవిత వెల్లడించారు. అనంతరం తిరుమలలోని హాథిరాం బావాజీ మఠం బార్సీ ఉత్సవంలో భాగంగా నిర్వహించిన భోగ్ భండార్ లో పాల్గొన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈ సందర్భంగా పూజలు చేయించి , బంజారా పూజారులు, ఈ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత స్పందిస్తూ తెలంగాణ, ఆంధ్రా, కర్ణాటక బంజారా సాధువులంతా ఇక్కడ ఉన్నారు. హథిరాం మఠం లో దక్షిణ భారత దేశ ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరుతున్నారు. తప్పకుండా మీ పక్షాన మేమంతా కూడా నిలబడి ఉంటాం. వెంకటేశ్వర స్వామి అనుగ్రహం దొరకడం అంత సులువుకాదు.. అలాంటి వెంకటేశ్వ స్వామితో పాచికలు ఆడేంత సాన్నిహిత్యం పెంచుకున్న మహా భక్తుడు హథిరాం . అలాంటి హథిరాం గారి మఠంలో మన దక్షిణ భారత సాధు, సంత్ లకు ఉండే అవకాశం ఉండాలి. తిరుపతి, తిరుమలకు దర్శనానికి వచ్చే బంజారా బిడ్డలకు కూడా మంచి వసతి సౌకర్యాలు కల్పించాలని ఇక్కడి ప్రభుత్వాన్నికోరుతున్నా.
అదే విధంగా తిరుపతిలో ఉన్న హథిరాం మఠం డిస్ మెంటల్ చేయవద్దని కోరుతున్నా. టీటీడీ ట్రస్ట్ ద్వారా దాన్ని ఆధునికీకరించి బంజారాలకు వేదికగా మార్చాలి. సాధు, సంత్ లు సంతోషంగా ఉంటేనే అందరం బాగుంటాం. మీ ఆశీర్వాదం రెండు తెలుగు రాష్ట్రాలకు కావాలి. సాధు, సంత్ లు దేశానికి సాంస్కృతిక సంపద లాంటి వాళ్లు. వాళ్లకు దక్కాల్సిన గౌరవం కచ్చితంగా దక్కాల్సిందే. ఇందుకోసం రాజకీయాలకు అతీతంగా మేము అందరం కూడా ఇక్కడి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తాం అని కవిత అన్నారు. కాగా తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు కూడా కవిత వెంట తిరుమల సందర్శించుకుని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ – 2047
## సిటిజన్ సర్వేలో పాల్గొన్న 3 లక్షల మంది

**ఈనెల 25తో ముగియనున్న సర్వే**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున అనే వెబ్సైట్‌లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.

## రియాజ్ ఎన్‌కౌంటర్‌పై మానవ హక్కుల కమిషన్ విచారణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : షేక్ రియాజ్ అనే వ్యక్తి ఎన్‌కౌంటర్ మరణం గురించి ఓ పత్రికలో ప్రచురితమైన నివేదిక ఆధారంగా తెలంగాణ మానవ హక్కుల కమిషన్ ఈ మేరకు మంగళవారం నాడు సుమోటోగా కేసు నమోదు చేసుకుంది. పోలీస్ కానిస్టేబుల్ ఎం. ప్రమోద్ కుమార్ హత్యకు సంబంధించి మృతుడిని ఇటీవల అరెస్టు చేసి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు సాయుధ రిజర్వ్ కానిస్టేబుల్ సర్వీస్ ఆయుధాన్ని లాక్కునేందుకు ప్రయత్నించాడని, పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ తర్వాత పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారని, ఫలితంగా అతను తక్షణమే మరణించాడని ఆరోపించారు. సంఘటనకు దారితీసిన పరిస్థితులు, ఏదైనా మెజిస్టీరియల్ లేదా జ్యుడీషియల్ విచారణ స్థితి, మరియు ఎన్‌కౌంటర్ మరణాలపై సుప్రీంకోర్టు, ఎన్‌హెచ్ఆర్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నదానిని, ఎఫ్ఐఆర్ పోస్ట్‌మార్టం నివేదిక కాపీలతో సహా వచ్చే నవంబర్ నెల 24 నాటికి సమర్పించాలని కమిషన్ తెలంగాణ డీజీపీ ని ఆదేశించింది.

## భాగ్యనగర్ భాగ్యలక్ష్మి దేవాలయంలో మేయర్ విజయలక్ష్మి దంపతుల దీపావళి దర్శనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దీపావళి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, గద్వాల బాబి రెడ్డి దంపతులు భాగ్యనగర్‌లోని ప్రసిద్ధ భాగ్యలక్ష్మి దేవాలయాన్ని సందర్శించారు. వారితో పాటు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ సాయి ప్రసాద్ రెడ్డి, క్షేత్ర రెడ్డి కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వేదమంత్రాలతో మేయర్ విజయలక్ష్మి దంపతులకు ఘన స్వాగతం పలికారు. మేయర్ దంపతులు భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు మేయర్ విజయలక్ష్మి, ఆమె భర్త బాబి రెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, క్షేత్ర రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. దీపావళి సందర్భంగా ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

# హరిహరాదులకు ప్రీతికరం...

# కార్తీక మాసం

బ్రహ్మ ముహూర్తంలో కార్తీకస్నానం ఆచరించడంతో కార్తీకమాసం ప్రారంభమవుతుంది.
అందుకే సూర్యోదయ సమయానికి ఏ రోజు అయితే పాడ్యమి తిథి ఉంటుందో ఆ రోజునుంచి ప్రారంభం.
2025 లో అక్టోబరు 22 బుధవారం నుంచి కార్తీకమాసం మొదలవుతోంది
స్నాన, దాన, జపాలు, పూజలు, ఉపవాస వ్రతాలు, దీపాలు వెలిగించడం, వనభోజనాలు వంటి వాటిని చేయడం వల్ల జన్మజన్మల పాపాలను ప్రక్షాళన చేసి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన మాసం "కార్తీకమాసం'. చాంద్రమానం ప్రకారం కార్తీకమాసం ఎనిమిదవది. శరదృతువులో రెండవ మాసం.
ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి "కార్తీకమాసం" అని పేరు వచ్చింది. మరిన్ని వివరాలలోకి



దీపావళి అమావాస్యతో ఆశ్వయుజమాసం పూర్తవుతుంది..ఆ మర్నాడు పాడ్యమి నుంచి కార్తీకమాసం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది అమావాస్య తిథి తగులు మిగులు రావడంతో అక్టోబరు 20న దీపావళి జరుపుకుంటారు. ఆ మరుసటి రోజు కూడా సూర్యోదయం సమయానికి అమావాస్య ఉండడంతో కార్తీకమాసం... అక్టోబరు 22 బుధవారం నుంచి ప్రారంభమవుతోంది. స్నాన, దాన, జపాలు, పూజలు, ఉపవాస వ్రతాలు, దీపాలు వెలిగించడం, వనభోజనాలు వంటి వాటిని చేయడం వల్ల జన్మజన్మల పాపాలను ప్రక్షాళన చేసి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన మాసం "కార్తీకమాసం'. చాంద్రమానం ప్రకారం కార్తీకమాసం ఎనిమిదవది. శరదృతువులో రెండవ మాసం. ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి "కార్తీకమాసం" అని పేరు వచ్చింది.

**న కార్తీక నమో మాసః న దేవం కేశవాత్పరం / నచవేద సమం శాస్త్రం న తీర్థం గంగాయాస్థమమ్**

కార్తీక మాసానికి సమానమైన నెల లేదు..శ్రీ మహావిష్ణువుకి సమానమైన దైవం లేదు..వేదాలతో సమానమైన శాస్త్రాలు లేవు..గంగతో సమానమైన తీర్థం లేదు అని ఈ శ్లోకం అర్థం.కార్తీక మాసం మొత్తం నియమాలు పాటిస్తారు. కొందరు కార్తీక సోమవారం, కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజు మాత్రమే అనుసరిస్తారు. ఈ నెల రోజులు నియమాలు పాటించేవారు శాఖాహారం మాత్రమే తీసుకుంటారు. వానాకాలం పూర్తై చలి మొదలయ్యే రోజులు కావడంతో..ఈ నెల రోజులు దుప్పట్లు, కంబళ్లు, స్వెట్టర్లు దానం చేస్తే పరమేశ్వరుడి అనుగ్రహం లభిస్తుంది.



**కార్తీకమాసం సోమవారం చేసే స్నానం, ఉపవాసం, దీప దానం ఫలితాలు**

దీపావళి పండుగ తర్వాత వచ్చే కార్తీక మాసాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తూ ఉంటారు. అయితే ఈ మాసంలో చేసేటువంటి పూజలు, దారధర్మాలు, నదీ స్నానాలు, దీప దానాలు ప్రత్యేక ఫలితాలను కలిగిస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా కార్తీక మాసంలో శివ నామస్మరణ, పూజ అత్యంత ఫలవంతం అని చెబుతున్నారు. సోమవారం చేసే స్నానం, పూజ, జపం ఆచరించినవారికి అశ్వమేథ యాగం చేసిన ఫలితం కలుగుతుందట. అయితే కార్తీక మాసంలో సోమవారానికి మరింత విశిష్టత ఉందని చెబుతున్నారు.

ఈ ఏడాది కార్తీక మాసం మొదటి సోమవారం నవంబర్ 20వ తేదీన వచ్చింది. శివ కేశవులకు ప్రీతిపాత్రమైన కోటి సోమవారం రోజున చేసే పూజ అత్యంత ఫలవంతం అని చెబుతున్నారు. శివాలయ సందర్శనం, అభిషేకం, ఉపవాసం లేదా నక్తం లేదా ఏకభుక్తం ఎవరి శక్తి మేరకు వారు ఆచరించడం మంచిదట. రేపు చేసే దీపారాధన, ఆకాశదీప దర్శనం, దానం, ధర్మం రెట్టింపు ఫలితాలను అందిస్తాయని చెబుతున్నారు. కాగా కార్తీకమాసం శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది. నెల రోజులు పూజ చేసినా ముఖ్యంగా సోమవారం ఉపవాసం ఉండి అత్యంత భక్తిశ్రద్ధలతో శివయ్యను పూజిస్తారు. కొంతమంది సాయంత్రం నక్షత్ర దర్శనం అనంతరం శివయ్యకు పూజ చేసి అనంతరం ఉపవాస దీక్ష విరమిస్తారు. అయితే కోటి సోమవారం రోజు ఉపవాసం ఉంటే కోటి సోమవారాలు ఉపవాసం ఉన్న ఫలితం దక్కుతుందని చెబుతున్నారు. అయితే ఈ ఉపవాసం రోజు ఏం చేయాలి అన్న విషయాన్ని వస్తే.. సూర్యోదయానికి ముందే శివాలయానికి వెళ్లి శివునికి అభిషేకం చేసి ఉపవాసం ఉండాలి. తర్వాత సాయంత్రం ప్రదోషకాల సమయంలో ఇంటిలోని పూజ గదిలో దీపారాధన చేసి నక్షత్ర దర్శనం అనంతరం శివాయలయాని వెళ్లి పరమేశ్వరుడిని దర్శించుకుని ఆలయంలో దీపారాధన చేయాలట. ఓం నమఃశివాయ పంచాక్షరి మంత్రాన్ని పఠించాలట. అనంతరం భోజనం చేసి ఉపవాస దీక్షను విరమించుకోవాలని, ఇలా చేయడం వలన కోటి సోమవారాలు చేసిన ఫలితం దక్కుతుందని పండితులు చెబుతున్నారు.

## కార్తీక మాసం విశిష్టత

**"న కార్తీక నమో మాసః / న దేవం కేశవాత్పరం!**
**నచవేద సమం శాస్త్రం / న తీర్థం గంగాయాస్థమమ్"**

అని స్కంద పురాణంలో పేర్కొనబడింది. అంటే "కార్తీకమాసానికి సమానమైన మాసము లేదు. శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేదు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదు." అని అర్థం. శివునికి ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం. ప్రతి ఏటా దీపావళి వెళ్ళిన మరుసటి రోజు నుంచి అతి పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో భక్తులంతా నిత్యం భోళాశంకరుని నామాన్ని స్మరిస్తూ ఉంటారు. పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. హరిహరా దులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భక్తకోటి యావత్తూ కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో పాఢ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళ లు పూజలు చేస్తుంటారు.

**"హరిః ఓం నమస్తే అస్తు భగవన్విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ**
**త్రిపురాంతకాయ త్రికాలాగ్నికాలాయ కాలాగ్ని రుద్రాయ నీలకంఠాయ**
**మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవాయ నమః"**

ప్రతి ఈశ్వరాలయంలో ఆ రుద్ర నమకం మంత్రభాగం మారుమోగిపోతూ, ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. హిందువుల గృహాలలో "ఆదిత్యమంబికా విష్ణుగణ నాథం మహేశ్వరం" అనే పంచాయతన దేవతలను విశేషంగా ఆరాధిస్తారు. ఈ కార్తీకమాస మహత్యం గురించి పూర్వం నైమిశారణ్య ఆశ్రమములో శౌనకాది మహామునులు అందరికీ సూతమహాముని ఎన్నో విష్ణు భక్తుల చరిత్రలు, విష్ణు మహిమలను వినిపించే సమయంలో, "ఓ సూతముని శ్రేష్ఠా! కలియుగంలో ప్రజలు సంసార సాగరమునుండి తరింపలేక, అరిషడ్వర్గాలకు దాసులై, సుఖంగా మోక్షమార్గం తెలియక ఎన్నో ఈతిబాధలు అనుభవిస్తున్న ఈ మానవు లకు ధర్మాలన్నింటిలో ఉత్తమ ధర్మమేది? దేవతలు అందరిలోనూ ముక్తి నొసం గు ఉత్తమ దైవమెవరు? మానవునికి ఆవరించియున్న ఈ అజ్ఞానాన్ని రూప ్రమాపి పుణ్యఫలంయిచ్చే కార్యమేది? ప్రతిక్షణం మృత్యువు వల్ల వెంబడిం చబడే ఈ మానవులకు మోక్షము కలిగించు చక్కని ఉపాయము చెప్ప"మని కోరారు.

ఆ ప్రశ్నలను విన్న సూతముని, "ఓ ముని పుంగవులారా! క్షణికమైన సుఖభోగాల కోసం పరితపించుతూ, మందబుద్ధులు అవుతున్న మానవులకు "ఈ కార్తీకమాస వ్రతము" హరిహరాదులకు అత్యంత ప్రీతికరమైంది. దీనిని ఆచరించటం వల్ల సకల పాపాలు హరింపబడి మరు జన్మలేక పరంధామము పొందగలరు. పుణ్యాత్ములకు మాత్రమే ఈ కార్తీకమాస వ్రతమాచరించాలని కోరికను కలుగచేస్తాడు ఆ పరమాత్మ! దుష్టులకు, దుర్మార్గులకు వారి కర్మలు పరిపక్వమయ్యేవరకు ఏవగింపు కలిగిస్తాడు.

ఈ మాసంలో వచ్చే సోమవారాలు చవితి, ఏకాదశి, ద్వాదశి, పౌర్ణమి, అత్యంత పుణ్యప్రదమైనవి. నెల అంతా సాధ్యపడని భక్తులు కనీసం ఆయా రోజులలో పవిత్రపుణ్య నదీ స్నానం ఆచరించి, ఉపవాస దీక్షలు చేస్తూ మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, లక్ష కుంకుమార్చనలు, లలిత, విష్ణు సహస్రనామ పారాయణాలు, ప్రతి నిత్యం ఉభయ సంధ్యలలో దీపారాధన చేసేవారికి విశేష పుణ్య ఫలం లభిస్తుంది. ఈ కార్తీకమాసం ముప్పై రోజులు ఆచరించిన వారికి అనంతకోటి పుణ్యఫలం లభిస్తుందని చెప్పబడింది. ఇందులో అత్యంత మహిమాన్వితమైన కాలం ప్రదోషకాలం. సూర్యాస్తమయం అయ్యాక మూడు గడియలు (ఒక గంట) ప్రదోషోరజనీముఖమ్. రాత్రికి ఆరంభకాలమే ఈ ప్రదోష సమయం. ఇలా ప్రతి నిత్యం వచ్చే ప్రదోషాన్ని నిత్య ప్రదోషంగా చెప్తారు. ఈ ప్రదోషం నాలుగు విధాలుగా మహాత్ములు వివరిస్తూ ఉంటారు. 1. నిత్య ప్రదోషం. 2. పక్ష ప్రదోషం 3. మాస ప్రదోషం 4. మహాప్రదోషం అని చెప్తారు.కొందరు నిష్టాపరులు ఈ కార్తీకమాసమంతా పుణ్యనదీస్నానం ఆచరిస్తూ ప్రతి నిత్యం హరిహరాదులను పూజిస్తూ పగలు అపక్వాహారం అంటే వండని ఆహా రం. పాలు, పండ్లు స్వీకరించి సాయంత్రం భక్తితో కార్తీక దీపారాధనలు, పూజ లు చేసి, నివేదించిన అన్నాన్ని రాత్రి భుజిస్తూ ఉంటారు. ఇలా ఈ కార్తీక వ్రతాన్ని నిత్యం ఆచరిస్తారు.ఇక ప్రదోష కాలంలో పరమేశ్వరుడు ఏక కాలంలో రెండు రూపాల్ని ప్రదర్శిస్తూ ఎడమ భాగాన పార్వతి, రెండవ భాగంలో పరమే శ్వరరూపంగా "అర్థనారీశ్వ రుడుగా" దర్శనమిచ్చే కాలం ఈ ప్రదోషకాలం అని చెప్పబడినది. ఆ ప్రదోష సమయాల్లో ఆ తల్లి "అధ్యక్షురాలు"గా అధిరోహించి యుండగా! పరమేశ్వరుడు పరవశించి తాండవం చేస్తూ ఉంటాడు. ఆ నృత్యా న్ని దర్శించటానికి దేవతలందరూ అక్కడ కొలువుతీరి ఉంటారుట! ఆ సమయం లో ఆ తాండవ నృత్యానికి అనుగుణంగా సరస్వతి దేవి వీణవాయిస్తూ ఉంటే బ్రహ్మ తాళం వేస్తాడట. శ్రీ మహాలక్ష్మీ గానం చేస్తూ ఉంటే! శ్రీ హరి మృదంగం వాయిస్తాడుట. ఇంద్రుడు వేణునాదం తో పులకింపచేస్తూ ఉంటాడు! అలాంటి ప్రదోష సమయాల్లో దేవగంధర్వ మహర్షి సిద్ధులందరూ పరమాత్మ స్వరూపాన్ని కొలుస్తూ ఉంటారుట.కాబట్టి ప్రదోష సమయాల్లో శివుని ఆరాధిస్తే! శివుని ఆశీస్సులతోపాటు మిగతా దేవతల ఆశీస్సులు కూడా ఏకకాలంలో మనం పొందగలుగుతామని చెప్పబడింది. ఇంకా మనకు ఆ అర్థనారీశ్వర స్వరూపాన్ని ధ్యానిస్తే! రెండు ప్రయోజనాలు లభిస్తాయట. కామం! అంటే కోర్కెలను నియంత్రించే శక్తి మరియు కాలాన్ని అంటే మరణాన్ని జయించే శక్తిని ప్రసా దిస్తాడు ట! ఇంకా ఈ ప్రదోష దర్శనం సర్వశుభాలను కలుగచేసి, సర్వదారిద్ర్య బాధల ను తొలగించి సర్వసంపత్తులు అనుగ్రహిస్తుంది అని చెప్పబడింది. కార్తీక మాసంలో భగవంతుడిని పూజిస్తే మానసిక ప్రశాంతతని పొందవచ్చు. శివు డుని ఆరాధిస్తే పాప విమోచనమని నమ్మకం. దీపారాధన ద్వారా మన లోకం లోనే కాకుండా పితృలోకానికి కూడా పవిత్రత వస్తుందని అంటారు. పవిత్ర నతల్లో స్నానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుంది. అలాగే ఈమాసంలో దీపారాధన ద్వారా వ్రతాలు చేస్తే పాప విముక్తిని పొందవచ్చు. ఉదయం నదుల్లో స్నానం చేసి దేవాలయాల్లో శివుడిని విష్ణువుని పూజిస్తే కుటుంబ శ్రేయస్సు, సంపద కలుగుతాయని అంటారు. కార్తీకమాసంని పుణ్యకాలంగా భావిస్తారు. కార్తీక మాసంలో దానాలు చేస్తే కూడా విశేష ఫలితాలని పొందవచ్చు.



**కార్తీకమాసంలో దీపారాధన**

కార్తీక మాసంలో చాలా ముఖ్యమైనది దీపారాధన. కొందరు పౌర్ణమి రోజున మాత్రమే దీపారాధన చేస్తారు. మరి కొంత మంది నెల్లాళ్లు కూడా దీపారాధన చేస్తారు. తులసి కోట దగ్గర, దేవాలయాల్లో, ఉసిరి చెట్టు కింద దీపం వెలిగిస్తే చాలా మంచిదని భావిస్తారు. కార్తీక మాసంలో దీపారాధన చేసేటప్పుడు నెయ్యి లేదా నువ్వుల నూనెతో దీపారాధన చేస్తే సుఖసంతోషాలు కలుగుతాయట. కార్తీకమాసంలో సూర్యోదయం కంటే ముందే నది స్నానం చేసే దీపారాధన చేస్తే సకల పాపాలు తొలగిపోయి, సంతోషంగా ఉండొచ్చుని, పరమేశ్వరుడు అనుగ్రహం కలుగుతుందని నమ్మకం.

**కార్తీక సోమవారం**

కార్తీక సోమవారం నాడు ఉపవాసం ఉంటే చాలా మంచిది. శివుడికి ఇష్టమైన ఈ వ్రతం చేస్తే శివుని అనుగ్రహం కలుగుతుంది. కార్తీక సోమవారాల్లో శివలింగానికి అభిషేకాలు చేసినా, బిల్వపత్రాలను సమర్పించినా విశేష ఫలితాలను పొందడానికి అవుతుంది.

**తులసి పూజ ప్రాధాన్యత**

కార్తీక మాసంలో సాయంత్రం తులసి మొక్క దగ్గర దీపం వెలిగిస్తే మంచి జరుగుతుంది. ఇంట్లో సానుకూల శక్తి వ్యాపిస్తుంది. ఆర్థిక సౌభాగ్యాన్ని పొందవచ్చు ప్రతికూల శక్తి తొలగిపోతుంది.

**ఎం.వి.ఎస్. సత్య**
**హైదరాబాద్**

## కార్తీకం ఇలా



2022 అక్టోబరు 22 బుధవారం కార్తీకమాసం ప్రారంభం పాడ్యమి
అక్టోబరు 23 గురువారం యమవిదియ
- భగినీహస్త భోజనం -భాయ్ దూజ్కో
అక్టోబరు 25 శనివారం నాగులచవితి
అక్టోబరు 26 ఆదివారం నాగపంచమి
అక్టోబరు 27 సోమవారం కార్తీకమాసం మొదటి సోమవారం
అక్టోబరు 29 బుధవారం కార్తావీర్యజయంతి
అక్టోబరు 31 శుక్రవారం యజ్ఞావల్క జయంతి
నవంబరు 1 శనివారం కార్తీక శుక్ల ఏకాదశి
నవంబరు 02 ఆదివారం క్షీరాబ్ది ద్వాదశి
నవంబరు 03 కార్తీకమాసం రెండో సోమవారం
నవంబరు 05 బుధవారం జ్వాలా తోరణం, కార్తీక పూర్ణిమ ), కేదారనోములు,గురునానక్ జయంతి
నవంబరు 10 కార్తీకమాసం మూడో సోమవారం
నవంబరు 15 శనివారం కార్తీక బహుళ ఏకాదశి
నవంబరు 16 ఆదివారం వృశ్చిక సంక్రాంతి
వంబరు 17 కార్తీకమాసం నాలుగో సోమవారం
నవంబర్ 20 గురువారం పోలిస్వర్గం ( కార్తీకమాసం ఆఖరు రోజు)

కార్తీకం నెల రోజుల్లో సోమవారాలు, జ్వాలాతోరణం..శివుడి ప్రాముఖ్యత తెలియజేస్తే.. బలిపాడ్యమి, ఏకాదశి, క్షీరాబ్ది ద్వాదశి రోజు శ్రీ మహావిష్ణువును పూజిస్తారు. కార్తీకపురాణంలో మొదటి 15 అధ్యాయాలు శివుడి ప్రాముఖ్యత, చివరి 15 అధ్యాయాలు విష్ణువు గురించి ఉంటుంది.ఈ ఏడాది (2025) అక్టోబరు 22 నుంచి కార్తీకమాసం ప్రారంభమవుతోంది..నవంబర్ 20 తో ముగుస్తుంది.



## కార్తీకమాసం నియమాలు

కార్తీకమాసం నియమాలు పాటించేవారు ఇవి మర్చిపోవద్దు
ఈ నెల రోజులు వెల్లుల్లి, ఉల్లి, మద్యం, మాంసానికి దూరంగా ఉండాలిప్రతికూల ఆలోచనలు దరిచేరనివ్వవద్దు
నమ్మకం లేకపోతే భగవంతుడిని పూజించవద్దు..కానీ..దైవాన్ని దూషించకండి
దీపారాధన కోసం నువ్వుల నూనె లేదా ఆవు నెయ్యి వినియోగించండి..నూనె వంటికి రాసుకోవద్దు
కార్తీకంలో మినుములు తినడం, నలుగు పెట్టుకుని స్నానం ఆచరించడం చేయకూడదు
కార్తీకమాసంలో నియమాలు పాటించేవారు..ఈ నియమాలు పాటించని వారి చేతి భోజనం చేయకూడదు
కార్తీకమాసంలో శివుడితో పాటుగా విష్ణుమూర్తి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. కార్తీక స్నానాలు, దీపారాధన, భక్తి శ్రద్ధలతో శివుడుని, విష్ణుమూర్తిని, లక్ష్మీదేవిని ఆరాధించిన విశేష ఫలితాలు కలుగుతాయి. చేసిన పాపాలన్నీ తొలగిపోతాయని నమ్మకం. తులసి కోట దగ్గర, ఉసిరి చెట్టు కింద దీపం వెలిగిస్తే మంచిదని భావిస్తారు.



# గిల్‌కు పగ్గాలు జడ్డూ అవుట్!



ఐసీసీ వన్డే వరల్డ్‌కప్-2027 కోసం టీమిండియా రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగానే కెప్టెన్సీ మార్పునకు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రోహిత్ శర్మ ను తప్పించి.. అతడి స్థానంలో యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌కు పగ్గాలు అప్పగించినట్లు స్పష్టం చేశాడు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు జట్టు ప్రకటన సందర్భంగా అగార్కర్ ఈ విషయాన్ని వెల్లడించాడు. ఇదిలా ఉంటే.. ఈ సిరీస్‌కు సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను సెలక్టర్లు ఎంపిక చేయని సంగతి తెలిసిందే.

**సెలక్షన్ నా చేతుల్లో లేదు :** జడ్డూకు మొండిచేయి చూపి స్పిన్ ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లను ఎంపిక చేశారు. ఈ విషయంపై జడ్డూ స్పందిస్తూ.. "సెలక్షన్ నా చేతుల్లో లేదు. అయితే, ఈ టూర్లో ఆడాలని ఆశపడిన మాట వాస్తవమే. కానీ జట్టు యాజమాన్యం, సెలక్టర్లు, కోచ్, కెప్టెన్ ప్రణాళికలు వేరుగా ఉన్నాయి. నన్ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయకపోవడానికి ఎవరి కారణాలు వారికి ఉన్నాయి. అయితే, జట్టు ప్రకటనకు ముందే నాతో ఈ విషయం గురించి చర్చించడం సంతోషం కలిగించింది.అందుకే జట్టులో నా పేరు లేనప్పుడు పెద్దగా ఆశ్చర్యపోలేదు. నన్ను ఎందుకు తప్పించారో చెప్పినందుకు కాస్త ఊరటగా అనిపించింది" అని జడేజా కాస్త భావోద్వేగానికి స్పందించాడు. ఇదిలా ఉంటే.. రోహిత్ శర్మ- విరాట్ కోహ్లీలు వన్డే వరల్డ్ కప్ ఆడే విషయంపై హామీ ఇవ్వలేదని అగార్కర్ ఇదివరకే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.తద్వారా దిగ్గజ బ్యాటర్లను మెగా టోర్నీ దాకా కొనసాగించే పరిస్థితి లేదనే సంకేతాలు ఇచ్చాడు. ఈ నేపథ్యంలో జడ్డూకు కూడా రో-కో మాదిరి తిప్పలు తప్పవనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి జడ్డూ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

**భారత జట్టులో అతడు తప్పక ఉండాలి**

ఐసీసీ రివ్యూలో మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరు 2027 వరల్డ్ కప్ గురించి మాట్లాడుతున్నారు. ఆ సమయంలో దయచేసి రవీంద్ర జడేజా పేరు విస్మరించకండి. అతడు కూడా ప్రణాళికల్లో ఉంటాడు. ఇందులో సందేహానికి తావులేదు.ఇప్పటికీ ఏడు-ఎనిమిదేళ్ల క్రితం మాదిరే అతడు ఫీల్డింగ్ చేస్తున్నాడు. మైదానంలో చురుగ్గా కదులుతున్నాడు. బంతి కోసం అతడు పాదరసంలా పరుగులు తీస్తుంటే చూడటం ముచ్చటగా అనిపిస్తుంది. ఆస్ట్రేలియాలో వన్డేలకు అతడిని ఎందుకు ఎంపిక చేయలేదో నేను అర్థం చేసుకోగలను. అయితే, వన్డే వరల్డ్ కప్ టోర్నీకి వేదికైన సౌతాఫ్రికాలో పిచ్ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉంటాయి. అక్షర్ పటేల్‌తో పాటు రవీంద్ర జడేజా తప్పక జట్టులో ఉండాలి" అని రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. కాగా ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా తొలి వన్డేలో గిల్ సేన ఆసీస్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓడింది.

# సెమీస్ కోసం భారత్ న్యూజిలాండ్ ఢీ



మహిళల వన్డే ప్రపంచ కప్ లో మొదటి రెండు మ్యాచ్లో గెలిచి జోరుమీద కనిపించిన భారత జట్టు తర్వాత తడబడుతోంది. వరుసగా మూడు మ్యాచ్లో ఓటమిపాలైన సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ప్రస్తుతం నాలుగు పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్న హర్మన్‌ప్రీత్ సేన.. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా సెమీస్ చేరాలంటే ఆడాల్సిన ఉన్న చివరి రెండు మ్యాచ్లో నెగ్గాల్సిందే. గురువారం నవీ ముంబయి వేదికగా న్యూజిలాండ్తో జరగనున్న మ్యాచ్ భారత్కు చావోరేవో లాంటిదని చెప్పొచ్చు.ట్రోఫీ ఇవ్వని నఖ్వీ.. వార్నింగ్ ఇచ్చిన బీసీసీఐ ప్రస్తుతం పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 4 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. మరి కివీస్పై వన్డేల్లో టీమ్ఇండియా రికార్డు ఎలా ఉందో చూద్దాం. భారత్ వేదికగా రెండు జట్లు 23 మ్యాచ్లో తలపడగా.. టీమ్ఇండియా 12, కివీస్ 10 మ్యాచ్లో విజయం సాధించాయి. ఒక దాంట్లో ఫలితం తేలలేదు. ఓవరాల్గా చూస్తే 57 మ్యాచ్లో న్యూజిలాండ్ 34, భారత్ 22 మ్యాచ్లు నెగ్గాయి. రెండు టీమ్ల మధ్య జరిగిన గత ఐదు మ్యాచ్లో భారత్ 3, కివీస్ రెండింట గెలిచాయి.న్యూజిలాండ్తో కీలక పోరులో భారత్ గెలవాలంటే బౌలింగ్ విభాగం మెరుగుపడాల్సిన అవసరముంది. గత మూడు మ్యాచ్లో బ్యాటర్లు రాణించినా బౌలర్లు నిరాశపర్చటంతో ఓటమి తప్పలేదు. ఆస్ట్రేలియాకు 331 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించినా భారత్ కాపాడుకోలేకపోయిందంటే మన బౌలింగ్ విభాగం ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. క్రాంతిగౌడ్, స్నేహ్ రాణా గత రెండు మ్యాచ్లో ఒక్క వికెట్టూ తీయలేకపోయారు. ఇంగ్లాండ్తో మ్యాచ్లో ఆడిన పేసర్ రేణుకా సింగ్ తక్కువ పరుగులే ఇచ్చినప్పటికీ వికెట్లు పడగొట్టలేకపోయింది. బ్యాటింగ్లో ప్రస్తుతమున్న జోరు కొనసాగించడంతోపాటు బంతితో రాణిస్తేనే భారత్ సెమీస్ చేరేందుకు అవకాశం ఉంటుంది. ఇక, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా సెమీస్కు చేరిన విషయం తెలిసిందే. మహిళల ప్రపంచకప్ రసవత్తరంగా సాగుతోంది. ఇప్పటికే మూడు జట్లు సెమీస్కు అర్హత సాధించాయి. చివరిదైన నాలుగో స్థానం కోసం హోరాహోరీ పోరు నెలకొంది. ఇక వరుసగా మూడు పరాజయాలతో భారత్ తన సెమీస్ అవకాశాలను క్లిష్టంగా మార్చుకుంది. చివరి బెర్తు దక్కించుకోవాలంటే టీమ్ఇండియా మహిళల జట్టు సమీకరణాలు ఎలా ఉన్నాయో చూద్దాం.టీమ్ఇండియా ఆడిన 5 మ్యాచ్లో రెండింట్లో గెలిచి 4 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ (అక్టోబర్ 23), బంగ్లాదేశ్ (అక్టోబర్ 26)లతో తన తర్వాతి మ్యాచ్లు ఆడాల్సిఉంది. సెమీస్కు నేరుగా చేరాలంటే ఈ రెండు మ్యాచ్లో భారత్ తప్పక గెలవాలి.ఒకవేళ ఒక మ్యాచ్లో గెలిచి.. మరోదాంట్లో ఓడినా టీమ్ఇండియాకు అవకాశం ఉంటుంది. రేసులో ఉన్న ఇతర జట్ల ఫలితాలపై అది ఆధారపడి ఉంటుంది. ఆ జట్ల కంటే మెరుగైన రన్‌రేట్ సాధిస్తే.. సెమీస్ రేసులో భారత్ ముందుంటుంది. ఒకవేళ భారత్.. ఆ రెండు మ్యాచ్లో ఓడితే మాత్రం.. సెమీస్ బెర్త్ దాదాపు దూరమైనట్లే.ఇక టీమ్ఇండియాకు సానుకూలాంశం రన్‌రేట్ పాజిటివ్గా ఉండటం. న్యూజిలాండ్ ఇప్పటివరకూ ఒక మ్యాచ్లో గెలిచినప్పటికీ.. రెండు మ్యాచ్ల ఫలితాలు తేలకపోవడంతో ఆ జట్టు ఖాతాలో నాలుగు పాయింట్లు చేరాయి. న్యూజిలాండ్ తన తర్వాతి రెండు మ్యాచ్లో గెలిస్తే మాత్రం.. భారత్కు వెనక్కి నెట్టి సెమీస్ రేసులో ముందుకొస్తుంది.సోమవారం బంగ్లాదేశ్తో జరిగిన మ్యాచ్లో శ్రీలంక విజయం సాధించింది. దీంతో దాని ఖాతాలో 4 పాయింట్లు చేరాయి. చివరి మ్యాచ్లో పాకిస్థాన్పై గెలిస్తే శ్రీలంక కూడా సెమీస్ రేసులోకి వస్తోంది.ఇక పాయింట్ల పట్టికలో చివరి స్థానాల్లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్లు దాదాపు సెమీస్ రేసు నుంచి దూరమైనట్లే.ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా ఇప్పటికే నాలుగేసి మ్యాచ్లో గెలిచి సెమీస్కు చేరిన విషయం తెలిసిందే.

# వినీషియస్ భవిష్యత్తు రియల్ మాడ్రిడ్‌లో అనిశ్చిత

ఇది వినీషియస్ జూనియర్ సంవత్సరం కావాల్సి ఉంది. 2024లో రియల్ మాడ్రిడ్ స్టార్ ఫార్వర్డ్ లాలిగా గెలిచాడు మరియు అతను ఛాంపియన్స్ లీగ్ను గెలుచుకున్నాడు. తరువాత, తార్కికంగా, బ్యాలన్ డి'ఓర్ అవుతుంది.దాదాపు అందరూ అలాగే అనుకున్నారు, మాజీ మాంచెస్టర్ యునైటెడ్ ఆటగాడు రియో ఫెర్డినాండ్ 2024 ఛాంపియన్స్ లీగ్ ఫైనల్లో వినీ జూనియర్ మాడ్రిడ్ తరపున రెండవ గోల్ చేసిన తర్వాత ఆరుసార్లు మైక్రోఫోన్లో "బ్యాలన్ డి'ఓర్!" అని అరిచాడు – వాటిని లెక్కించండి – అని చాలా బిగ్గరగా వ్యక్తపరిచిన భావన.మాడ్రిడ్లో, రెండవది సరిపోదు. వినీ జూనియర్ సోషల్ మీడియాలో "నేను చేయాల్సి వస్తే పదిసార్లు చేస్తాను. వారు సిద్ధంగా లేరు" అని పోస్ట్ చేయడంతో అతని ప్రతిచర్య ధిక్కారంగా ఉంది, సందేశం స్పష్టంగా ఉంది: ఈ సంవత్సరం కాకపోతే, వచ్చే ఏడాది. ఇది సమయం యొక్క విషయం.కానీ 2025 కూడా వినీషియస్ సంవత్సరం కాదు. గత సీజన్లో రియల్ మాడ్రిడ్ పెద్దగా ట్రోఫీ లేకుండానే ముగిసింది, బార్సిలోనా చేతిలో నాలుగు క్లాసికోలను కోల్పోయింది. కొత్త కోచ్ జాబి అలోన్సో నేతృత్వంలోని క్లబ్ ప్రపంచ కప్లో, వినీషియస్ ఆరు ఆటల్లో ఒక్క గోల్ మాత్రమే చేశాడు మరియు ఈ సీజన్లో ఇప్పటివరకు, అలోన్సో ఎప్పుడూ నమ్మకంగా కనిపించలేదు, గెటాఫేలో ఆదివారం జరిగిన లాలిగా విజయంతో సహా మూడుసార్లు వినీషియస్ను బెంచ్ చేశాడు.25 ఏళ్ల వినీషియస్, శాంటియాగో బెర్నాబ్యూలో బార్కాతో ఆదివారం జరిగే తాజా క్లాసికోను (లో ప్రత్యక్ష ప్రసారం) ప్రారంభించే అవకాశం ఉంది. కానీ అతను ఇకపై మాడ్రిడ్ యొక్క ప్రకాశవంతమైన స్టార్గా ఆటలోకి దిగడు. అది నిస్సందేహంగా కైలియన్ ఎంబాప్పే, ఈ సీజన్లో ఇప్పటివరకు జట్టు ఆడిన 11 ఆటలలో 10 ఆటలలో గోల్స్ చేయడం ద్వారా తన ఆటను మరో స్థాయికి తీసుకెళ్లాడు.12 నెలల్లో ఇది ఒక మలుపు తిరిగింది, ఎందుకంటే వినీషియస్ బ్యాలన్ డి'ఓర్ పట్టాభిషేకం యొక్క అనివార్యత అస్థిరమైన ప్రదర్శన స్థాయిలకు, రియల్ మాడ్రిడ్ జట్టులో తగ్గిన హోదాకు మరియు క్లబ్లో అతని దీర్ఘకాలిక భవిష్యత్తుపై సందేహాలకు దారితీసింది. వినీషియస్కు కార్లో అన్సెలోట్టితో సన్నిహిత సంబంధం తర్వాత – ఇప్పుడు బ్రెజిల్తో అతని జాతీయ జట్టు కోచ్ – అలోన్సో రాక అంటే రియల్ మాడ్రిడ్లో అతని స్థానాన్ని తిరిగి అంచనా వేయాలి. అన్సెలోట్టి కింద, వినీషియస్ ఫిట్గా ఉంటే, అతను ఎల్లప్పుడూ ప్రారంభించాడు.కానీ అలోన్సో ఆగస్టు 24న రియల్ ఒవియెడోలో మరియు సెప్టెంబర్ 16న ఛాంపియన్స్ లీగ్లో మార్సెయిల్తో జరిగిన మాడ్రిడ్ ఆట కోసం వినీషియస్ను ప్రారంభ లైనప్ నుండి తొలగించాడు, ఈ నిర్ణయం – ఒక మూలం ప్రకారం – క్లబ్ లోపల ఆశ్చర్యం కలిగించింది.రెండు మ్యాచ్లలో, అలోన్సో వినీ స్వదేశీయుడు రోడ్రిగోను ఇష్టపడ్డాడు, అతను ఎడమ వింగ్లో ఎంపిక కోసం పరిగణించబడాలని కోచ్తో చెప్పాడు. అలోన్సో ఆధ్వర్యంలో వినీషియస్ ఆటలను ప్రారంభించినప్పుడు కూడా, అతను తరచుగా మైదానంలో ఉండలేదు.అలోన్సో అన్ని పోటీలలో బాధ్యతలు నిర్వర్తించిన మొదటి 12 ఆటలలో, వినీషియస్ ఒక్కసారి మాత్రమే 90 నిమిషాలు పూర్తి చేశాడు. సీజన్ ప్రారంభంలో, ఆటగాడి పరివారం కి అలోన్సో వినీషియస్ను ఉపయోగించడం పట్ల తాము సంతోషంగా లేమని చెప్పారు, అయినప్పటికీ పరిస్థితి మెరుగుపడింది – గత ఐదు ఆటలలో మూడింటిలో 90 నిమిషాలు ఆడినప్పటి నుండి – మరియు అలోన్సో బహిరంగంగా మద్దతు ఇస్తున్నాడు."అతను గొప్ప ప్రభావాన్ని చూపాడు," అని ఆదివారం గెటాఫేలో ప్రత్యామ్నాయంగా వినీషియస్ చేసిన తాజా సహకారం గురించి అలోన్సో అన్నారు. "మేము ఈ ఉదయం దాని గురించి మాట్లాడాము, ప్రారంభం నుండి అంతే ముఖ్యమైనవారు కావచ్చు లేదా ఆటను బెంచ్ నుండి మార్చవచ్చు. మరియు అదే జరిగింది. ... దాని గురించి అదే జరిగింది, వారు కలిగి ఉన్న పాత్రలో వారు ముఖ్యమైనవారు కాగలరని అందరికీ తెలుసు."గత నెలలో, వినీషియస్ ఫామ్ మెరుగుపడింది. సెప్టెంబర్ 23న లెవాంటేలో జరిగిన మ్యాచ్లో మాడ్రిడ్ 4-1 తేడాతో విజయం సాధించడంలో అతను అద్భుతంగా రాణించాడు, ఒక గోల్ మరియు ఒక అసిస్ట్ను అందించాడు. ఈ సీజన్లో జట్టు అత్యంత కఠినమైన పరీక్షలలో ఒకటైన, అక్టోబర్ 4న టాప్-ఫోర్-ఛేజింగ్ విల్లారియల్పై 3-1 తేడాతో విజయం సాధించిన మ్యాచ్లో అతను రెండుసార్లు గోల్ చేశాడు. మరియు గెటాఫేలో, అతను 55వ నిమిషంలో ఆటను మార్చాడు, దీని వలన ఇద్దరు ప్రత్యర్థి ఆటగాళ్ళు – అలన్ న్యోమ్ మరియు అలెక్స్ శాన్క్రిస్ – అతనిని ఎదుర్కోవడానికి ప్రయత్నించినప్పుడు బయటకు పంపబడ్డారు.వినిసియస్ జూనియర్ నిజంగా రియల్ మాడ్రిడ్ను వదిలి వెళ్ళగలరా? వినిసియస్ జూనియర్ రియల్ మాడ్రిడ్ను వదిలి వెళ్ళే అవకాశం మరియు అతను ఎక్కడికి వెళ్ళగలడో గ్యాబ్ మార్కోట్టి చర్చిస్తాడు.వినిసియస్ స్వల్పకాలిక భవిష్యత్తు స్పష్టంగా ఉంది: అస్థిరమైన ప్రారంభం తర్వాత, అతను మరోసారి బార్సిలోనాను ఓడించి టైటిల్కు





చేరుకోవాలని మరియు గత సీజన్ క్వార్టర్ ఫైనల్ ఛాంపియన్స్ లీగ్ నిష్క్రమణను మెరుగుపరచాలని చూస్తున్న మాడ్రిడ్ జట్టులో ముఖ్యమైన భాగంగా కనిపిస్తున్నాడు.మరింత ముందుకు చూస్తే, అలాంటి స్పష్టత లేదు. జూన్ 2027 లో ముగియనున్న వినీషియస్ ప్రస్తుత ఒప్పందంతో కాంట్రాక్ట్ చర్చలు నిలిచిపోయాయని వర్గాలు కి తెలిపాయి.మే నెలలో చర్చలు కొంత పురోగతి సాధించాయి, సంవత్సరానికి స్థిర ఆ20 మిలియన్ల విలువైన కొత్త ఒప్పందం, అలాగే వేరియబుల్స్లో మరో ఆ10 మిలియన్ల గురించి చర్చించబడ్డాయి.మరియు అదే జరిగింది. ... దాని గురించి అదే జరిగింది, వారు కలిగి ఉన్న పాత్రలో వారు ముఖ్యమైనవారు కాగలరని అందరికీ తెలుసు."గత నెలలో, వినీషియస్ ఫామ్ మెరుగుపడింది. ఈ సీజన్లో జట్టు అత్యంత కఠినమైన పరీక్షలలో ఒకటైన, అక్టోబర్ 4న టాప్-ఫోర్-ఛేజింగ్ విల్లారియల్పై 3-1 తేడాతో విజయం సాధించిన మ్యాచ్లో అతను రెండుసార్లు గోల్ చేశాడు. మరియు గెటాఫేలో, అతను 55వ నిమిషంలో ఆటను మార్చాడు, దీని వలన ఇద్దరు ప్రత్యర్థి ఆటగాళ్ళు – అలన్ న్యోమ్ మరియు అలెక్స్ శాన్క్రిస్ – అతనిని ఎదుర్కోవడానికి ప్రయత్నించినప్పుడు బయటకు పంపబడ్డారు.వినిసియస్ జూనియర్ నిజంగా రియల్ మాడ్రిడ్ను వదిలి వెళ్ళగలరా?అయితే, క్లబ్ యొక్క అధికారిక ఆఫర్ ఆ బోనస్లను చేర్చడంలో విఫలమైందని వర్గాలు తెలిపాయి.ఆ ఆధారంగా, వినీషియస్ ప్రతినిధులు మూడు సంవత్సరాల పొడిగింపుకు అంగీకరించాల్సిన అవసరం లేదని భావించారు, ఎందుకంటే ఆటగాడు ఇప్పటికే బోనస్లతో సహా సంవత్సరానికి ఆ17 మిలియన్లు సంపాదిస్తాడు మరియు ఈ సీజన్ ఎలా జరుగుతుందో చూడటానికి వేచి ఉండటానికి ఇష్టపడ్డాడు.అయితే, అనేక క్లబ్ వర్గాలు భిన్నమైన చిత్రాన్ని చిత్రించాయి, కొందరు ఆటగాడు బెర్నాబ్యూలో చర్చలు ఎలా నిర్వహించబడ్డాయనే దానిపై తెరవెనుక కొంత అసంతృప్తి ఉందని అంటున్నారు. ఆటగాళ్ల డిమాండ్లు మారకముందే పునరుద్ధరణ ట్రాక్లో ఉందని మాడ్రిడ్ విశ్వసించిందని ఒక మూలం పేర్కొంది.వినీషియస్ పునరుద్ధరించడం ముగుస్తుందని మాడ్రిడ్ నమ్మకంగా ఉంది, కానీ ఒక మూలం – పరిస్థితి మారకపోతే – అది ఆ ఆటగాడు తన కాంట్రాక్టును ముగించి, 2027లో ఉచిత బదిలీపై వెళ్లాలని ప్రయత్నిస్తే అది ఇకపై షాక్ కాదు.గత సంవత్సరం సౌదీ ప్రో లీగ్ నుండి ఉద్భవించిన ఆసక్తిని 2025లో కూడా కొనసాగించలేదు మరియు వినీషియస్ శిబిరం అప్పటి నుండి ఆ అవకాశాన్ని తగ్గించింది.12 నెలల్లో ఇది ఒక మలుపు తిరిగింది, ఎందుకంటే వినీషియస్ బ్యాలన్ డి'ఓర్ పట్టాభిషేకం యొక్క అనివార్యత అస్థిరమైన ప్రదర్శన స్థాయిలకు, రియల్ మాడ్రిడ్ జట్టులో తగ్గిన హోదాకు మరియు క్లబ్లో అతని దీర్ఘకాలిక భవిష్యత్తుపై సందేహాలకు దారితీసింది. వినీషియస్కు కార్లో అన్సెలోట్టితో సన్నిహిత సంబంధం తర్వాత – ఇప్పుడు బ్రెజిల్తో అతని జాతీయ జట్టు కోచ్ – అలోన్సో రాక అంటే రియల్ మాడ్రిడ్లో అతని స్థానాన్ని తిరిగి అంచనా వేయాలి.ఇటీవలి చరిత్ర ప్రకారం, బెర్నాబ్యూలో కాంట్రాక్ట్ స్టాండ్-ఆఫ్లో, అతిపెద్ద స్టార్లు – క్రిస్టియానో రొనాల్డో లేదా సెర్గియో రామోస్ – కూడా పైకి రావడానికి ఇష్టపడరు. కానీ మాడ్రిడ్ స్టార్, వారి శిఖరాగ్రంలో, వారి కాంట్రాక్టును ముగించాలని ఎంచుకోవడంలో ఎటువంటి ఉదాహరణ లేదు.

# ఆసియా కప్ ట్రోఫీ ఇష్యూ బీసీసీఐ హెచ్చరిక!





భారత జట్టు ఆసియా కప్ విజేతగా నిలిచి 20 రోజులు దాటినా, ట్రోఫీతో పాటు మెడల్స్ ఇంకా భారత జట్టుకు అందలేదు. దీనిపై బీసీసీఐ... ఏసీసీ చీఫ్, పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహిసిన్ నఖ్వీకి గట్టి హెచ్చరిక జారీ చేసింది. ట్రోఫీని సరైన పద్ధతిలో వెంటనే అప్పగించాలని, లేని పక్షంలో ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు బీసీసీఐ అధికారికంగా ఈ-మెయిల్ పంపింది. ఏసీసీ చీఫ్ నుంచి స్పందన కోసం ఎదురు చూస్తున్నట్లు ఆ మెయిల్లో పేర్కొంది.ఏసీసీ నుంచి స్పందన రాకపోతే, ఈ విషయాన్ని అధికారిక మెయిల్ ద్వారా ఐసీసీకి తెలియజేస్తామని బోర్డు కార్యదర్శి దేవ్జిత్ సైకియా తెలిపారు. ఈ విషయంలో దశలవారీగా ముందుకు సాగుతున్నామని, ట్రోఫీని భారత్కు తీసుకువచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన చెప్పారు.భారత్-పాకిస్థాన్ మధ్య ఇటీవల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, ఏసీసీ చీఫ్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్గా ఉన్న మొహిసిన్ నఖ్వీ చేతుల మీదుగా వాటిని స్వీకరించేందుకు భారత క్రికెటర్లు నిరాకరించారు. దీంతో నఖ్వీ ట్రోఫీ, మెడల్స్ను తనతో పాటు తీసుకుపోయారు. నఖ్వీ వ్యవహరిస్తున్న తీరుపై సీరియస్గా ఉన్న బీసీసీఐ, ఆసియా కప్ ఫైనల్ ముగిసిన రెండు రోజుల తర్వాత జరిగిన ఏసీసీ ఏజీఎం సమావేశంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఏసీసీ కార్యాలయంలో భారత జట్టుకు ట్రోఫీని అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని నఖ్వీ ఇదివరకు ప్రకటించారు. అయితే, పాకిస్థాన్ మంత్రిగా ఉన్న నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించేది లేదని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆ ట్రోఫీ దుబాయ్లోని ఏసీసీ కార్యాలయంలో ఉన్నట్లు సమాచారం. తన అనుమతి లేకుండా అక్కడి నుంచి ట్రోఫీని తరలించవద్దని లేదా ఇతరులకు అప్పగించవద్దని నఖ్వీ అధికారులకు హెచ్చరికలు జారీ చేశారని తెలుస్తోంది.

# యూపీ యోధాస్ కోచ్ రాజీనామా



ప్రోకబడ్డీ లీగ్-2025 సీజన్లో యూపీ యోధాస్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. గత సీజన్లో గ్రూపు స్టేజికే పరిమితమైన యూపీ జట్టు.. ఇప్పుడు కూడా అదే తీరును కనబరుస్తోంది. ఇప్పటివరకు 17 మ్యాచ్లు ఆడిన యోధాస్ కేవలం ఆరింట మాత్రం విజయం సాధించి.. మిగితా 11 మ్యాచ్లలో ఓటములను చవిచూసింది. పర్దీప్ నర్వాల్, సురేందర్ గిల్ వంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నప్పటికి యూపీ యోధాస్ గెలుపు బాట పట్టడం లేదు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో యూపీ జట్టు 11వ స్థానంలో కొనసాగుతోంది.2017 నుండి 2023 వరకు ప్రతి సీజన్లో ప్లేఆఫ్లకు చేరిన తమ ఆరాధ్య జట్టు.. ఇప్పుడు ఈ తరహా ప్రదర్శన చేయడం అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలో ఆ జట్టు హెడ్ కోచ్ జస్వీర్ సింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. యూపీ యోధాస్ ఓటములకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన కోచ్ పదవి నుంచి జస్వీర్ సింగ్ తప్పుకొన్నాడు. జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో యూపీ ఘోర పరాజయం పాలైన తర్వాత జస్వీర్ తన మనసులో మాటను వెల్లడించాడు. సీజన్ 5 నుండి యోధాస్ కోచింగ్ సెటప్లో అంతర్భాగంగా ఉన్న జస్వీర్ సింగ్.. తన షాకింగ్ నిర్ణయంతో అందరిని ఆశ్చర్యపరిచాడు.

రైడర్స్ అట్టర్ ప్లాప్..ఈ సీజన్లో యూపీ యోధాస్ రైడర్స్ అట్టర్ ప్లాప్ అయ్యారు. పర్దీప్ నర్వాల్ వంటి స్టార్ రైడర్ సైతం పాయింట్లు తీసుకురావడంలో విఫలమయ్యాడు. మొత్తం యూపీ యోధాస్ ఇప్పటివరకు 718 రైడ్స్కు వెళ్లగా.. కేవలం 347 రైడ్ పాయింట్లు మాత్రమే సాధించింది. అందులో టచ్ పాయింట్స్ 229 కాగా.. బోనస్ పాయింట్స్ 118గా ఉన్నాయి. రైడ్ విజయ శాతం 38 % గా ఉంది. అటు డిఫెండర్స్ టాకిల్ విజయ శాతం 36%గా ఉంది.

# పంత్ రీఎంట్రీ ఇండియా 'ఏ'కు కెప్టెన్!



గాయం కారణంగా మూడు నెలలుగా ఆటకు దూరంగా ఉన్న టీమిండియా స్టార్ వికెట్ కీపర్-బ్యాటర్ రిషభ్ పంత్ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యాడు. దక్షిణాఫ్రికాతో జరగనున్న రెండు నాలుగు రోజుల మ్యాచ్ల సిరీస్కు ఇండియా-ఏ జట్టు కెప్టెన్గా బీసీసీఐ సెలక్షన్ కమిటీ అతడిని నియమించింది. ఈ నిర్ణయంతో పంత్ రీఎంట్రీపై ఉన్న ఊహాగానాలకు తెరపడింది.ఈ ఏడాది జూలైలో ఇంగ్లండ్తో మాంచెస్టర్లో జరిగిన నాలుగో టెస్టు సందర్భంగా పంత్ కుడి పాదానికి ఫ్రాక్చర్ అయిన విషయం తెలిసిందే. ఈ గాయం కారణంగా అతను ఆసియా కప్, వెస్టిండీస్తో జరిగిన టెస్ట్ సిరీస్, ప్రస్తుతం జరుగుతున్న ఆస్ట్రేలియా పర్యటనకు దూరమయ్యాడు. గత కొంతకాలంగా బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో (సీఓఈ) కోలుకుంటున్న పంత్, ఇటీవలే నెట్స్లో బ్యాటింగ్ ప్రాక్టీస్ కూడా ప్రారంభించాడు.అతని పునరాగమనాన్ని దృష్టిలో ఉంచుకుని, బీసీసీఐ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. దక్షిణాఫ్రికాతో జరగనున్న ఈ రెండు మ్యాచ్లు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లోనే ఈ నెల 30 నుంచి నవంబర్ 9 వరకు జరగనున్నాయి. ఈ సిరీస్లో రాణించడం ద్వారా పంత్ తిరిగి జాతీయ జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉంది.మొదటి మ్యాచ్కు ఇండియా-ఏ జట్టు:రిషభ్ పంత్ (కెప్టెన్, వికెట్ కీపర్), ఆయుష్ మాత్రే, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్ (వైస్ కెప్టెన్), దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్, హర్ష్ దూబే, తనుశ్ కోటియన్, మానవ్ సుతార్, అన్షుల్ కంబోజ్, యశ్ ఠాకూర్, ఆయుష్ బదోని, సారాంశ్ జైన్.రెండో మ్యాచ్కు ఇండియా-ఏ జట్టు:రిషభ్ పంత్ (కెప్టెన్, వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్ (వైస్ కెప్టెన్), దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్, హర్ష్ దూబే, తనుశ్ కోటియన్, మానవ్ సుతార్, ఖలీల్ అహ్మద్, గుర్నూర్ బ్రార్, అభిమన్యు ఈశ్వరన్, ప్రసిద్ధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.

# 'బైసన్' కోసం మూడేళ్లు కష్టపడ్డాను -ధృవ్ విక్రమ్

ధృవ్ విక్రమ్, అనుపమ పరమేశ్వరణ్ జంటగా అప్లాజ్ ఎంటర్టైన్మెంట్స్, నీలం స్టూడియోస్ బ్యానర్ మీద పా. రంజిత్ సమర్పణలో సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా. రంజిత్, అదితి ఆనంద్ నిర్మాతలుగా మారి సెల్వరాజ్ తెరకెక్కించిన చిత్రం 'బైసన్'. ఈ సినిమాకి నివాస్ కె. ప్రసన్న సంగీతాన్ని అందించారు. ఇక ఈ మూవీని తెలుగులో జగదంబే ఫిల్మ్స్ బ్యానర్ మీద తెలుగులో అక్టోబర్ 24న రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం (అక్టోబర్ 21) నాడు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. హీరో ధృవ్ విక్రమ్ మాట్లాడుతూ .. "బైసన్'ను తెలుగులో ప్రమోట్ చేసేందుకు మొదటి సారిగా హైదరాబాద్ వచ్చాను. అలా నాకు ఈ చిత్రం ఎంతో ప్రత్యేకంగా మారింది. నేను కొన్ని రోజుల క్రితం ఇక్కడికి షాపింగ్ చేసేందుకు వచ్చాను. అక్కడ ఆ షాప్ ఓనర్ నన్ను చూసి 'మీరు విక్రమ్‌లా ఉన్నారు' అని అన్నారు. అవును.. నేను ఆయన కొడుకుని అని చెప్పాను. మా నాన్న గారి కష్టం, సినిమా కోసం చేసే ప్రయోగాల



గురించి చాలా చెప్పారు. ఆయన ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చి ఈ స్థాయికి ఎదిగారు. కానీ నేను ఆయన కొడుకుగా నాకు అన్నీ సులభంగానే అందాయి. కానీ ఆయనలా అందరి ప్రేమను సంపాదించేందుకు చాలా కష్టపడతాను. నాకు తెలుగులో నటించాలని ఉంది. 'బైసన్' కోసం మూడేళ్లు కష్టపడ్డాను. ఈ మూవీని చూడండి. నచ్చితే సపోర్ట్ చేయండి. నాన్న గారిలానే నేను కూడా చాలా కష్టపడి వంద శాతం ఎఫర్ట్ పెడతాను. నా కొడుకు కూడా ఇలా వస్తే.. 'మీ నాన్న ధృవ్ అంటే చాలా ఇష్టం' అని చెప్పే స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. తమిళంలో మా సినిమాకు మంచి ఆదరణ దక్కింది. మారి సెల్వరాజ్ తన జీవితంలో ఎదురైన అనుభవాలు, చూసిన సంఘటనల నుంచే కథల్ని రాసుకుంటారు. పీపుల్స్‌ని ఎడ్యుకేట్ చేయాలని ఆయన పరితపిస్తుంటారు. అర్జున అవార్డు గ్రహీత మణతి గణేషన్ కథ ఆధారంగా ఈ మూవీని మారి సెల్వరాజ్ గారు తెరకెక్కించారు. ఈ మూవీ కోసం నేను కబడ్డీ నేర్చుకున్నాను. నంబర్స్ గురించి కాకుండా తెలుగులో మా సినిమాను అందరూ చూడాలని కోరుకుంటున్నాను. తెలుగు ప్రేక్షకులందరికీ మా చిత్రం నచ్చుతుంది. అక్టోబర్ 24న అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత వీపీ సెల్వన్ బాలాజీ మాట్లాడుతూ .. "బైసన్' మూవీని తెలుగులో రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది. లింగుస్వామి, నా సోదరుడు చంద్రబోస్ గారి వల్లే తెలుగులోకి ఈ మూవీని తీసుకు వస్తున్నాను. ఇది గొప్ప విజయం సాధిస్తుంది, చాలా మంచి చిత్రం అని లింగుస్వామి గారు మాకు సలహా ఇచ్చారు. ఈ మూవీని నేను చూశాను. తెలుగు ఆడియెన్స్‌కి తప్పకుండా కనెక్ట్ అవుతుందన్న నమ్మకం నాకు ఏర్పడింది. మాకు ఈ మూవీని ఇచ్చిన నీలం స్టూడియోస్, దీపక్, పా రంజిత్ గార్లకు థాంక్స్. ధృవ్ ఎంత కష్టపడ్డాడు అన్నది సినిమా చూస్తే అర్థం అవుతుంది. అనుపమ గారి పాత్ర అందరినీ ఆకట్టుకుంటుంది. తమిళంలో ఆల్రెడీ బ్లాక్ బస్టర్ టాక్‌తో దూసుకుపోతోంది. ఇక ఇప్పుడు తెలుగులో అక్టోబర్ 24న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

## రైట్ కంటెంట్‌తో సినిమా చేస్తే విజయం దక్కుతుంది

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన "కె-ర్యాంప్" మూవీ హౌస్ ఫుల్ షోస్ తో పెరుగుతున్న కలెక్షన్స్ తో బ్లాక్ బస్టర్ విజయం దిశగా పరుగులు తీస్తోంది. ఈ సినిమా రిలీజైన 3 రోజుల్లోనే 17.5 కోట్ల రూపాయల వసూళ్లను అందుకుని బ్రేక్ ఈవెన్ సాధించింది. "కె-ర్యాంప్" సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మించారు. జైన్స్ నాని దర్శకత్వం వహించారు. యుక్తి తరేజా



హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమా గ్రాండ్ సక్సెస్ నేపథ్యంలో "కె-ర్యాంప్" ర్యాంపేజ్ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు దిల్ రాజు, ఎస్ కేఎన్, డైరెక్టర్స్ శ్రీను వైట్ల, సాయి రాజేశ్, వశిష్ఠ అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ - గతేడాది క సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొన్నాను. ఇప్పుడు "కె-ర్యాంప్" విజయోత్స వానికి వచ్చాను. ఒక సినిమాకు యంగ్ టీమ్ పనిచేస్తే ఆ ఎనర్జీ డబుల్ అవుతుంది. ఈ సినిమాకు అనుభవజ్ఞులు, యంగ్ టీమ్ కలిసి పనిచేశారు. డైరెక్టర్ నాని చేసిన కథకు మంచి ప్రొడ్యూసర్స్ దొరకడం, కిరణ్ లాంటి హీరో ఉండటం..అన్నీ కలిసి థియేటర్స్‌లో ప్రేక్షకులు సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. డైరెక్టర్ నాని ఫాదర్ ఎమోషన్‌ను కొత్తగా చూపించారు. ఒక రిచ్ కుర్రాడిని తీసుకెళ్లి మాస్‌గా చూపించడం వర్కవుట్ అయ్యింది. నా సినిమాలు చూసి ఇన్స్ పైర్ అయి రాజేశ్ దండ ప్రొడ్యూసర్ అయ్యారు. నేనూ అలాగే రామానాయుడుని, శ్యామ్ ప్రసాద్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకున్నాను. నా ఆర్య 2 మూవీకి పీఆర్ చేసిన ఎస్ కేఎన్ ప్రొడ్యూసర్ అయి సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తున్నాడు. రైట్ కంటెంట్‌ను తీసుకుని ఇన్వాల్వ్ అయి సినిమా నిర్మిస్తే ప్రేక్షకులు తప్పకుండా విజయాన్ని ఇస్తారు. సక్సెస్ ఫెయిల్యూర్స్ కామన్.

## పద్మవ్యూహాన్ని జయించిన పార్థుడు




వరుస బ్లాక్‌బస్టర్లతో ఫుల్ స్వింగ్‌లో ఉన్న రెబెల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో బిగ్గెస్ట్ పాన్ ఇండియా వెంచర్‌లో నటిస్తున్నారు. ప్రఖ్యాత పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. టి సిరీస్ గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్ సమర్పిస్తున్నారు. దీపావళి శుభ సందర్భంగా ఈ చిత్రం కాన్సెప్ట్ పోస్టర్ విడుదలైంది. మ్యాసీవ్ రైఫిల్స్ ఒక క్లస్టర్‌లో అమర్చబడి, కొన్ని యాంగిల్స్ నిటారుగా, కాల్పులు జరుపుతూ, యుద్ధ వాతావరణాన్ని చూపించాయి. ఒంటరి బెటాలియన్ లాగా నిలబడి ఉన్న ప్రభాస్ సిల్హౌట్ అదిరిపోయింది. "అతను పద్మవ్యూహాన్ని జయించిన పార్థుడు"అని పోస్టర్‌పై రాసి వుండటం మహాభారతంలోని అర్జునుడిని పొయెటిక్ గా ప్రజెంట్ చేస్తోంది. ఈ హై-స్టేక్స్ వార్ డ్రామాలో ప్రభాస్‌తో పాటు అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ లాంటి వెటరన్ యాక్టర్స్ పవర్ ఫుల్ పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ సరసన ఇమాన్వి మహిళా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ప్రభాస్, హను రాఘవపూడి, మైత్రి మూవీ మేకర్స్ ఫస్ట్ కొలాబరేషన్. ఈ త్రయం పరిశ్రమ అంతటా మ్యసీవ్ బజ్‌ను సృష్టిస్తుంది. ఆసక్తిని మరింత పెంచుతూ చిత్రబృందం "Decryption Begins on October 22nd" అనే లైన్‌తో ఓ పెద్ద అప్‌డేట్ రాబోతోందని ఎక్సయిట్ చేసింది.

## భారీ బడ్జెట్ రష్మిక 'మైసా'



నేషనల్ క్రష్ రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్న 'మైసా' అనే పవర్ ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు. ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దీపావళి సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. రష్మిక ఇంటెన్స్ లుక్‌లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. త్వరలో గ్లింప్స్ రిలీజ్ చేస్తు న్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్‌లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవాతర్ లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్‌ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు.

## పండుగ వైబ్స్‌తో 'మన శంకరవర ప్రసాద్ గారు'



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వరప్రసాద్‌గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతికి బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌లో ఒకటి. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. దీపావళి సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. చిరంజీవి అద్భుతమైన యంగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. లైట్ గ్రీన్ హూడ్ జాకెట్, వైట్ టీషర్ట్, మ్యాచింగ్ ట్రౌజర్స్‌లో స్టైలిష్‌గా అదరగొట్టారు. మెగాస్టార్ చిరంజీవి తన సిగ్నేచర్ స్టైల్‌తో బ్లాక్ మౌంటెన్ బైసికిల్‌పై సవారీ చేస్తూ కనిపించడం ఆకట్టుకుంది. స్టైలిష్ గ్లాసెస్, ట్రిమ్ చేసిన గడ్డం ఆయన లుక్‌కు మరింత యూత్‌ఫుల్ ఫీల్ ఇచ్చాయి. పోస్టర్ మొత్తం ఎనర్జీ, ఫెస్టివ్ వైబ్స్‌తో నిండిపోయింది. చిరంజీవి పక్కనే ఇద్దరు స్కూల్ పిల్లలు కూడా తమ సైకిళ్లపై సవారీ చేస్తూ కనిపించటం పోస్టర్‌కి మరింత ఫ్యామిలీ ఫ్రెండ్లీ టచ్‌ను జోడించింది. ఫస్ట్ సింగిల్ "మీసాల పిల్ల" ఇప్పటికే సూపర్ హిట్‌గా దూసుకెళ్తోంది. రికార్డ్ వ్యూస్ సాధించిన ఈ మెలోడియస్ సాంగ్ ప్రస్తుతం అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫార్మ్‌లలో ట్రెండింగ్‌లోనే ఉంది. చిరంజీవి గ్రేస్, స్వాగ్‌ను అద్భుతంగా చూపించిన ఈ పాట విడుదలతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి.

## నవ్వుల టపాసులను తలపిస్తున్న 'అనగనగా ఒక రాజు'

తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి, మరో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడా నికి సిద్ధమ వుతున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉంది. నవీన్ యొక్క అద్భుతమైన హాస్య చతురత, అప్రయత్నమైన ఆకర్షణ ప్రతి ఫ్రేమ్‌లో ప్రకాశించింది. తెరపై నవీన్ ఉత్సాహంగా కనిపించిన తీరు కట్టిపడేసింది. ఈ దీపావళి ప్రోమో వినోదాల విందులా ఉంది. నవీన్ పొలిశెట్టి శైలి హాస్యాన్ని ప్రేక్షకులు ఎందుకు అంతలా ఇష్టపడతారో ఈ ప్రోమో మరోసారి గుర్తుచేసింది. రెండు నిమిషాల ఇరవై ఎని మిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో, సిని మాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని "ఒక నవ్వుల అల్లరి", "వినోదాల విందు", "అసలైన పండుగ సినిమా" అని పిలుస్తున్నారు.




## యాక్షన్-ప్యాక్డ్ 'ది బ్లాక్ గోల్డ్'

ఛార్మీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ఫస్ట్ ఫీమేల్ సెంట్రిక్ ఫిల్మ్ యోగేష్ కెఎంసి దర్శకత్వంలో చేస్తున్నారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి విజయవం తమైన చిత్రాలు అందించిన నిర్మాత రాజేష్ దండా నిర్మిస్తున్నారు. హాస్య మూవీస్, మాగంటి పిక్చర్స్‌తో కలిసి చేస్తున్న ఆరవ సినిమా ఇది. సంయుక్త స్వయంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సింధు మాగంటి సహ నిర్మాత. నిన్న ఈ మూవీ టైటిల్ 'ది బ్లాక్ గోల్డ్' అని అనౌన్స్ చేశారు. దీపావళి సందర్భంగా చిత్రానికి సంబంధించిన ఇం టెన్స్, గ్రిప్పింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చేతిలో పిస్టల్, టీషర్ట్, చేతులపై రక్తపు మరకలతో రైల్వే ఫ్లాట్ పై సంయుక్త కనిపించడం అదిరిపోయింది. రైల్వే స్టేషన్ అంతా శవాలతో నిండిపోయి, ఇంటెన్స్ ఫైట్ జరిగిందని సూచిస్తుంది. Welcome అని రాసిన బోర్డు కింద సీలింగ్‌కి వేలాడుతున్న వ్యక్తి కనిపించడం పోస్టర్‌కి మరింత క్యురియాసిటీ పెంచింది. సంయుక్త ఇప్పటివరకు చూడని యాక్షన్ అవతార్‌లో చూపించబోతోందని ప్రామిస్ చేస్తోంది.



## ఎగరబోతున్న 'పతంగ్'



ఇప్పటి వరకు ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని అందరిలో ఎంతో మమేకమైన పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాను ఆడియన్స్‌కు ఓ మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇవ్వడానికి హెవీ సీజీ వర్క్‌ను గత కొంత కాలం నుంచి ఎంతో క్వాలిటీతో ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో చేయిస్తున్నారు నిర్మా తలు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాటలకు చిత్ర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం విడుదల తేదిని ప్రకటించారు మేకర్స్. డిసెంబరు 25న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా వుంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా వుండటంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో వుంటుంది అన్నారు. ఎంతో కలర్‌ఫుల్‌గా ఉండే ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి.

## అట్లీ, రాణ్వీర్ సింగ్ తొలి కలయిక

రికార్డు బ్రేకర్ సినిమాలైన జవాన్, బిగిల్, మెర్సల్‌తో ప్రసిద్ధి చెందిన బ్లాక్‌బస్టర్ దర్శకుడు అట్లీ, చింగ్స్ దేశి చైనీస్ యొక్క ధమాకేదార్ చిత్రం 'ఏజెంట్ చింగ్ దాడి'తో పేలుడు ప్రకటనలలో తన మొదటి డెబ్యూని చేస్తున్నాడు. ఇది ఒక అతిపెద్ద ప్రకటన క్యాంపెయిన్. చింగ్స్ మాస్కాట్, సెన్సేషనల్



రాణ్వీర్ సింగ్‌తో ఇప్పుడు సూపర్‌స్టార్లు శ్రీలీల, బాబీ డియోలు చేరారు. ఈ భారీ చిత్రం అట్లీ శైలిలో, ఎన్నడూ చూడని విజువల్ ఎఫెక్ట్స్, థ్రిల్లింగ్ యాక్షన్‌తో వస్తోంది. అద్భుతమైన క్రూ ఏకం అయి స్పెక్టాకిల్‌ను సృష్టించారు. దర్శకుడు అట్లీ మాట్లాడుతూ... "నాకు ప్రేమే రహస్య పదార్థం. చింగ్స్ భారతదేశం ఇంత వరకు చూడనిది చూడాలని కోరుకుంది. అందుకే నేను నా మొదటి ప్రకటనకు అవును అని చెప్పాను. రాణ్వీర్ ఉన్మాదం, బాబీ సర్ మ్యాజిక్, శ్రీలీల తాజాతనం - మేము ఇదంతా చాలా హృదయపూర్వకంగా చేసాము. ఇప్పుడు ప్రేక్షకులు దానిని చూడాలి."

## ఎమోషనల్ డ్రామా 'రోలుగుంట సూరి'

విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామా 'రోలుగుంట సూరి' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు 'నటకిరీటి' రాజేంద్రప్రసాద్ ఘనంగా ఆవిష్కరించారు. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలిపి హీరోహీరోయిన్లుగా తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంత



రం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ఇలాంటి సినిమాలు సైలెంట్‌గా వచ్చి పెద్ద సంచలనం సృష్టిస్తాయి. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా హృదయాన్ని తాకే సబ్జెక్ట్‌ని చాలా అద్భుతంగా తెరపైకి తీసుకొస్తున్నారు. ఫస్ట్ లుక్ చాలా ఇంప్రెస్ చేసింది. సినిమా కూడా అలాగే అద్భుతంగా ఉండబోతోందనే నమ్మకం ఉంది, చిత్రయూనిట్‌కు అభినందనలు" అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044